APTEL/2008/28200

ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక మలుపు

హైదరాబాద్: తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఏ1 ప్రభాకర్ రావు, ఏ6 శ్రవణ్ రావును కోర్టులో హాజరుపర్చాలని నాంపల్లి కోర్టు ఇదివరకు ఆదేశాలు జారీచేసిన విషయం తెలిసిందే. ఇప్పటికే ప్రభాకర్ రావుపైన కోర్టు నాన్‌బెయిలబుల్ వారెంట్లు జారీ చేసింది. ప్రభాకర్‌రావు వర్చువల్‌గా విచారణకు హాజరవుతారని కోర్టు దృష్టికి దర్యాప్తు బృందం తీసుకెళ్లింది. తాజాగా ప్రభాకర్‌రావు, శ్రవణ్ కుమార్‌కు సీఐడీ ఈరోజు(శనివారం) రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేసింది. ఫోన్ ట్యాపింగ్ కేసు నమోదైన తర్వాత అమెరికాకు ప్రభాకర్ రావు వెళ్లిపోయిన విషయం తెలిసిందే. అమెరికాలో ఉన్న ఆయనను ఇండియాకు రప్పించేందుకు సీఐడీ ముమ్మరంగా ప్రయత్నిస్తుంది. ముందుగా ప్రభాకర్ రావుకు రెడ్ కార్నర్ నోటీస్ జారీ చేసింది. రెడ్ కార్నర్ నోటీసు జారీ చేసిన విషయాన్ని సీబీఐకి సీఐడీ అధికారులు తెలిపారు.

తెలంగాణ ఫోకస్

తెలుగు దినపత్రిక

ప్రజల తెలంగాణ ప్రతిబింబం

కాంగ్రెస్ ప్రభుత్వంలో యువతకు మరింత అన్యాయం

హైదరాబాద్ జూలై 20 : బీఆర్ఎస్ ప్రభుత్వంలో యువతను పూర్తిగా విస్మరించి, తీవ్ర అన్యాయం చేసిందాంటే కాంగ్రెస్ ప్రభుత్వంలో యువతకు మరింత అన్యాయం చేస్తునారని బీజేఎల్పీ నాయకులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం ఇందిరాపార్క్ ధర్నా చౌక్ లో నిరుద్యోగుల ఆందోళనకు మద్దతుగా బీజేవైఎం దీక్షలో ఆయన పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో నిరుద్యోగుల పక్షాన బీజేవైఎం చేస్తున్న పోరాటం అభినందనీయమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అరాచక, అవినీతి పాలనకు వ్యతిరేకంగా బీజేవైఎం ఆధ్వర్యంలో పోరాటం చేస్తోందన్నారు. మన నీళ్లు, నిధులు, ఉద్యోగాలు మనకు వస్తాయని యువత తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ముందుండి పోరాడారన్నారు. యువత డిక్లరేషన్ పేరుతో 2 లక్షల ఉద్యోగాల కల్పన, రూ. 4 వేల చొప్పున నిరుద్యోగ భృతి, స్వయం ఉపాధి కోసం రూ. 10 లక్షల ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక మాటమార్చి అన్యాయం చేసిందని విమర్శించారు.

సంపుటి: 16 సంచిక : 74 కరీంనగర్ ఆదివారం, జులై 21, 2024 ఎడిటర్ : బోనగిరి నర్సింగ్ పేజీలు : 8 రూ. 2 రూపాయిలు

కాళేశ్వరం ప్రాజెక్టు పనులను వారికే అప్పగించాం.. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్ ,జూలై 20 : తెలంగాణలో కాళేశ్వరం ప్రాజెక్టుపై స్పందించారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ అధికారులను కలిసేందుకు ఢిల్లీ వెళ్లిన ఉత్తంకుమార్ రెడ్డి.. గత ప్రభుత్వం ఆర్భాటంగా కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించిందన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రతిపాదించిన ప్రాజెక్టులను గుర్తు చేశారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును కాంగ్రెస్ పార్టీ ప్రతిపాదించినట్లు తెలిపారు. అయితే ప్రాజెక్టులను రీడిజైన్ చేసి కాళేశ్వరంను నిర్మించారన్నారు. మేడిగడ్డ బ్యారేజ్‌లోని అన్ని గేట్లను ఎత్తి ఉంచాలని %చీణూూ% సూచించిందన్నారు. వచ్చిన నీళ్లు మొత్తం కిందకు వదలమన్నారని.. మూడు బ్యారేజ్‌లలోని నీటిని కిందకు వదులుతున్నామని తెలిపారు. మేడిగడ్డ బ్యారేజ్‌లో ఒక గేటు ఎత్తడం వీలుకాలేదని.. దీంతో ఆ గేటును పూర్తిగా కట్ చేశామని చెప్పారు. %చీణూూ% సూచనలను త్వరలోనే కేబినెట్‌లో చర్చిస్తామన్నారు. ప్రస్తుతం అధికారులతో కాళేశ్వరంపై సమీక్ష చేశామన్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సోమవారం ఈ ప్రాజెక్టు విషయంలో ఇంజనీర్ల స్థాయిలో చర్చలు కొనసాగుతాయన్నారు. తాము చెప్పిన దానిప్రకారం ప్రాజెక్టు కట్టి ఉంటే సంవత్సరానికి వెయ్యి కోట్లు విద్యుత్ కు ఖర్చు అయ్యేదన్నారు. కానీ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తై అన్ని పంపులు నడిపితే ప్రతి ఏటా కరెంట్ ఖర్చులే 10వేల కోట్లు అవుతాయని వివరించారు. గతంలో కాగ్ చెప్పిన లెక్కలకంటే కూడా ఎక్కువ ఖర్చు దీని నిర్మాణానికి అవుతుందని చెబుతున్నారు. ప్రస్తుతం డ్యామ్ సేఫ్టీ అధికారులకు ఈ ప్రాజెక్టును అప్పగించామన్నారు. వారి ఆదేశాల మేరకే తమ ప్రభుత్వం ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు. ఇప్పటి వరకూ పనులను ఎంతమేర పరిశీలించారు, భవిష్యత్తులో చేపట్టే ప్రణాళికలపై కూడా దృష్టిపెట్టినట్లు వివరించారు. ఈ ప్రాజెక్టు మరమ్మత్తులకు సంబంధించి కొన్ని రిపోర్టులను ఇచ్చినట్లు తెలిపారు. వాటిని నేషనల్ ఏజెన్సీలకు అప్పగించి.. రానున్న రోజుల్లో ఎంత ఖర్చు అవుతుందని %చీణూూ% అధికారులను అడిగి ఒక నివేదిక తీసుకుంటామన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.

గులాబీ పార్టీని ఖాళీ చేసే లక్ష్యంతో కాంగ్రెస్ పావులు?

హైదరాబాద్ ,జూలై 20 : మాజీ సీఎం కేసీఆర్ సొంత జిల్లాల్లో గులాబీ పార్టీని ఖాళీ చేసే లక్ష్యంతో కాంగ్రెస్ పావులు కదుపుతుందా? కేసీఆర్, హరీశ్‌రావు తప్ప మిగిలిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను హస్తం గూటికి లాగేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్లాన్ చేస్తున్నారా? మెదక్ రాజకీయాల నేపథ్యంలో సీఎం రేవంత్ మాజీ మంత్రి హరీశ్‌రావు మధ్య యుద్ధం పతాకస్థాయికి చేరడం ఖాయంగా కనిపిస్తోంది ఇంతకీ ఉమ్మడి మెదక్ జిల్లా రాజకీయాల్లో ఏం జరుగుతోంది బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సొంత జిల్లా మెదక్‌లో రాజకీయం ఆసక్తిరేపుతోంది. వచ్చేస్థానిక ఎన్నికల నాటికి ఉమ్మడి జిల్లాలో బలమైన శక్తిగా ఎదగాలని భావిస్తోన్న కాంగ్రెస్ కారు పార్టీని ఖాళీ చేసేవిధంగా పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డిని హస్తం గూటికి చేర్చుకోగా, ఇప్పుడు మిగిలిన ఎమ్మెల్యేలపై వల విసురుతున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ఉమ్మడి మెదక్ జిల్లాలో మాజీ మంత్రి హరీశ్‌రావు ఆధిపత్యానికి గండి కొట్టి ఆయనను ఒంటరిని చేసేలా పక్కా వ్యూహంతో అడుగులు వేస్తోంది టీపీసీసీ ఇప్పటికే రుణమాఫీ విషయంలో మాజీ మంత్రి హరీశ్‌రావుతో మాటల యుద్ధానికి దిగిన కాంగ్రెస్ మున్ముందు బిఆర్ఎస్ ట్రబుల్ షూటర్‌గా పేరున్న హరీశ్‌నే ట్రబుల్స్‌లోకి నెట్టేందుకు పక్కావ్యూహం రచిస్తోంది. గులాబీ బాస్ సొంత జిల్లా అయినప్పటికీ ఉమ్మడి మెదక్‌లో రాజకీయం అంతా హరీశ్‌రావు చుట్టూనే తిరుగుతుంది. గజ్వేల్‌లో కేసీఆర్‌ను గెలిపించే బాధ్యత కూడా హరీశే తీసుకుంటుంటారు. అదేవిధంగా ఉమ్మడి జిల్లాలో తనకున్న వ్యక్తిగత పలుకుబడితో బీఆర్ఎస్‌ను బలమైన రాజకీయ శక్తిగా తీర్చిదిద్దారు హరీశ్‌రావు. అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ హవా చూపినా.. మిగతా ఏ జిల్లాల్లో లేని విధంగా ఒక్క ఉమ్మడి మెదక్‌లోనే ఏడు చోట్ల గెలిచి స్పష్టమైన ఆధిపత్యాన్ని చూపింది బీఆర్ఎస్. దీంతో హరీశ్‌రావు కంచుకోట మెదక్ జిల్లాపై స్పెషల్ ఫోకస్ చేసింది కాంగ్రెస్. పార్లమెంట్ ఎన్నికల నాటికి కొంత మేర పుంజుకున్నా జిల్లాపై సంపూర్ణ ఆధిపత్యం చలాయించలేకపోయామనే ఉద్దేశంతో ఇప్పుడు ఆపరేషన్ ఆకర్ష్‌లో తొలి ప్రాధాన్యంగా మెదక్‌ను తీసుకున్నట్లు చెబుతున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాల్లో మొత్తం ఏడుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉండగా, పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ఇప్పటికే కాంగ్రెస్ చేతిని అందుకున్నారు. ఇక మిగిలిన ఆరుగురిలో కేసీఆర్, హరీశ్‌రావు మినహా నలుగురితో హస్తం నేతలు సంప్రదింపులు జరుపుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మినహా మిగిలిన ఎమ్మెల్యేలు సునీత లక్ష్మారెడ్డి, మాణిక్‌రావు, కొత్త ప్రభాకర్‌రెడ్డి ఇప్పటికే ఓ సారి సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు విడుదలైన తొలి నెలరోజుల్లోనే ఉమ్మడి మెదక్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సీఎంను కలవడం అప్పట్లో సంచలనమైంది. అప్పుడే వీరు పార్టీ మారనున్నారనే ప్రచారం ప్రారంభమైంది. కానీ, అప్పట్లో ఈ ప్రచారాన్ని ఖండించిన నేతలు ఇప్పుడు ఒక్కొక్కరుగా కాంగ్రెస్‌లో చేరేందుకు అడుగులు వేస్తున్నారని టాక్ వినిపిస్తోంది. సీఎం రేవంత్‌ను కలిసిన వారిలో ఇప్పటికే మహిపాల్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరగా, నెక్స్ట్ ఎవరనేది ఆసక్తి రేపుతోంది. సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో స్థానిక ఎన్నికల సమయానికి ఉమ్మడి జిల్లావ్యాప్తంగా బలపడాలనే వ్యూహంతో కాంగ్రెస్ అడుగులు వేస్తోంది.

దేశ ఆర్థిక అభివృద్ధిలో గనుల పాత్ర ముఖ్యమైనది

హైదరాబాద్ ,జూలై 20 : బేగంపేటలోని వివంతా హోటల్ లో జరిగిన మినరల్ ఎక్స్ప్లోరేషన్ హ్యాకథాన్, క్రిటికల్ మినరల్ రోడ్ షో లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ గనుల కు సంబంధించి ఇది చాలా ముఖ్యమైన సమయం సందర్భం. ప్రభుత్వ-ప్రైవేటు రంగ భాగస్వామ్యంలో గనుల తవ్వకం లో నూతన ఆవిష్కరణలతో పాటు మైనింగ్ సంబంధిత వర్గాల సంక్షేమం విషయంలో మా ప్రభుత్వం నూతన ఆవిష్కరణలతో వైవిధ్యంగా ముందుకు వెళ్తున్నామని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో వారి చొరవ తో భారత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు. స్వయం సమృద్ధిని పెంచడమే మా ప్రభుత్వం లక్ష్యం. పారదర్శకతతో మైనింగ్ ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజల సంక్షేమం, క్లీన్ ఎనర్జీని పెంపొందించడం మా ఉద్దేశం. భారత దేశాన్ని ప్రపంచంలో మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ ను రూపొందించడం, 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడం మా లక్ష్యం. ఈ సాధనలో మైనింగ్ సెక్టార్ ముఖ్యమైన పాత్ర పోషించునుంది మైనింగ్ సెక్టార్ భాగస్వామ్యం తప్పనిసరని అన్నారు. బలమైన మైనింగ్, మినరల్స్ సెక్టార్ లేకుండా స్వయం సమృద్ధి సాధ్యం కాదని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. ఈ రెండూ మన ఆర్థిక వ్యవస్థకు మూల స్తంభాలు. మన దేశం వేగంగా అభివృద్ధి చెందుతోంది. దాంతో పాటే మినరల్స్ కు డిమాండ్ పెరుగుతున్నది. అందుకే ఆధునిక టెక్నాలజీతో ఖనిజ సంపదను అన్వేషించాల్సిన సమయం ఇది. దీని కోసం ఊఎ ద్వారా ఎక్స్ టెన్సివ్ జియోలాజికల్ డేటా ను రూపొందించాం. ఎక్స్ ప్లోరేషన్ ను పెంచడానికి నేషనల్ మినరల్ ఎక్స్ ప్లోరేషన్ ట్రస్ట్ ను కూడా ఏర్పాటు చేశాం. మినరల్ ఎక్స్ ప్లోరేషన్ కోసం ప్రైవేట్ కంపెనీలను కూడా నోటిఫై చేశాము. ఉ ూఎ ద్వారా నేషనల్ జియో సైన్స్ డేటా డిపాజిటరీపై బేస్ లైన్ జియో సైన్ డేటాను అందుబాటులోకి తెచ్చాం. భవిష్యత్తులో సీస్మిక్ రిఫ్లెక్షన్స్, ఎలెక్ట్రో మాగ్నెటిక్ ఫీల్డ్ ప్రయోగం ద్వారా ఇంకా అడ్వాన్స్ డేటా అందుబాటులోకి తెస్తాం. మినరల్ ఎక్స్ ప్లోరేషన్ లో ఊఎ కొత్త పుంతలు తొక్కుతోంది. ఈ రోజు హ్యాకథాన్ పై ఇన్నోవేటివ్ మినరల్ హంట్ టెక్నిక్ ను ప్రారంభించుకోవడం కోసం మనం ఇక్కడ సమావేశమయ్యామని అన్నారు. 2015కు ముందు మైనింగ్ సెక్టార్లో అనేక సవాళ్లు ఉండేవి. బ్లాక్స్ కేటాయింపు పై అనేక కోర్టు కేసులు నడిచేవి. రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన భాగస్వామ్యం లభించేది కాదు. తగిన నిర్ణయం తీసుకోకపోవడం వల్ల గ్రాంట్, రెన్యువల్స్ ఆగిపోయేవని అన్నారు. గౌరవ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి నేతృత్వంలో 2015లో ఓఓఆఖీ చట్టంలో పలు సవరణలు తెచ్చిన తర్వాతే మైనింగ్ సెక్టార్లో సంస్కరణలు మొదలయ్యాయి. ఆ సంస్కరణల లాభం ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తున్నది. ఇప్పటి వరకు

ఫిరాయింపులపై గవర్నర్‌కు కేటీఆర్ ఫిర్యాదు

హైదరాబాద్ ,జూలై 20 : ఫిరాయింపులు ఔర్ ఫిర్యాదులతో తెలంగాణ రాజకీయం కాక రేపుతోంది. మాంచి వర్షాకాలంలో కూడా వేడి పుట్టిస్తోంది. ఇది పార్టీని కాపాడుకునే టైమ్.. కంప్లయింట్ టైమ్ అంటోంది బీఆర్ఎస్. పార్టీ ఫిరాయింపులపై ఫిర్యాదులకు గులాబీ పార్టీ దండు కట్టింది. చలో రాజ్‌భవన్ అంటూ కేటీఆర్ నేతృత్వంలో గవర్నర్‌ని కలిశారు నేతలు. గులాబీ గూటి నుంచి కాంగ్రెస్‌లోకి జారిపోతున్న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపై వేటు వేయాలంటూ విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇతర నేతలు రాజ్‌భవన్‌కు దండు కట్టారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో గవర్నర్ రాధాకృష్ణన్‌తో బీఆర్ఎస్ నేతలు భేటీ అయ్యారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై వేటు వేయాలంటూ గవర్నర్‌కు గులాబీ పార్టీ నేతలు ఫిర్యాదు చేశారు. ప్రోటోకాల్ ఉల్లంఘనలపై కూడా కంప్లయింట్ చేశారు. పార్టీ ఫిరాయింపులపై గతంలోనే స్పీకర్‌కు బీఆర్ఎస్ ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు పర్వం ముగిశాక కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో రాజ్యాంగంపై దాడి జరుగుతోందని ఆరోపించారు. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని కాంగ్రెస్ సర్కార్ తుంగలో తొక్కుతోందని విమర్శించారు.

మానేపల్లి జెవెల్లర్స్ వారి శ్రీ ఉజ్జయిని మహాకాళి బోనాల జాతర శుభాకాంక్షలు
అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లే
శ్రీ మాణిక్యాలమ్మ అమ్మవారు
శ్రీ మహాకాళి అమ్మవారు
సదా అమ్మ వారి సేవలో మానేపల్లి జెవెల్లర్స్
manepally®
Jewellers Pvt. Ltd.
trusted legacy since 1890
GIA DIAMOND IGI *THE GOLDEN BONDINGS FOR AGES* BIS HALLMARK JEWELLER
General Bazar 9912010888
Punjagutta 7893800555
Kukatpally 8897387888
Dilsukhnagar 6309111699
Chandanagar 8712690020
Suchitra Circle 8712690030
www.manepally.com * online@manepally.com follow us on / manepallyjewellers

తెలంగాణ నుండి ఫోకస్
తెలుగు దినపత్రిక
ఆదివారం, జులై 21, 2024

మూడోతరం నేతలు

తమిళనాడులో దివంగత నేత ఎం కరుణానిధి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తన అనంతరం వారసుడు ఎవరు అన్నదీ పెద్ద ఎత్తున చర్చ నడిచింది. చర్చ అనడం కన్నా అదో పెద్ద వివాదం అని చెప్పొచ్చు..! అప్పటికే డీఎంకే యువజన విభాగం అధ్యక్షుడిగా ఉన్న స్టాలిన్, తన వారసుడు అంటూ కరుణానిధి స్వయంగా ప్రకటించారు. పెద్ద కుమారుడైన అలగిరి కరుణానిధి వారసత్వం కోసం తీవ్రంగా ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. కరుణానిధి సీఎంగా ఉన్నప్పుడే వారసుడిగా తన అనంతరం ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు వ్యూహాత్మకంగా 2009 లోక్‌సభ ఎన్నికల అనంతరం డిప్యూటీ సీఎంగా స్టాలిన్‌ను ఎంపిక చేశారు. కరుణానిధి ఆరోగ్యం కూడా పూర్తిగా సహకరించకపోవడం అటు పార్టీ ఇటు ప్రభుత్వం రెండు విధాలుగా చేదోడు వాదోడుగా ఉంటాడన్న వ్యూహంతో ఆ రోజు కరుణానిధి ఆ నిర్ణయం తీసుకున్నారు. కరుణానిధి మరణానంతరం స్టాలిన్‌కు పార్టీ పగ్గాలు చేజిక్కించుకునేందుకు సీఎం అయ్యేందుకు ఆ రోజు కరుణానిధి నిర్ణయం ఎంతగానో దోహదపడింది. ప్రస్తుతం స్టాలిన్ కూడా అదే ఆలోచనతో తన కుమారుడు ఉదయినిధి స్టాలిన్‌కు వారసత్వం అందాలన్న వ్యూహంతో ముందుకు వెళుతున్నట్టు తెలుస్తోంది.ఇప్పటికే ఉదయనిధికి మంత్రివర్గంలో చోటు కల్పించిన స్టాలిన్, ఏకంగా డిప్యూటీ సీఎం చేయాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం ఉదయనిధి స్టాలిన్ రాష్ట్ర యువజన సంక్షేమం, క్రీడాభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్నారు. ప్రస్తుతం సీఎంగా ఉన్న స్టాలిన్ ఆరోగ్యపరంగా కూడా చిన్న చిన్న సమస్యలు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించాలంటే మంత్రిగా కంటే ఉపముఖ్యమంత్రిగా ఉండడం మంచిదన్న ఆలోచనతో స్టాలిన్ ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోందిఅలాగే 2026 లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలు కూడా డీఎంకేకు ప్రతిష్టాత్మకం రానున్నాయి. తమిళనాడులో డీఎంకే ఏఐడీఎంకే ప్రధాన పార్టీలుగా ఉండగా వచ్చే ఎన్నికల్లో ప్రముఖ నటుడు విజయ్ స్థాపించిన పార్టీ కూడా బరిలో ఉండబోతోంది. దాంతో పార్టీ మళ్లీ అధికారంలోకి రావాలంటే స్టాలిన్ తోపాటు తన అనుకున్న ముఖ్యమైన వారు పార్టీ బాధ్యతలను షేర్ చేసుకోవాల్సిన అవసరం ఉంది. 2009లో లోక్‌సభ ఎన్నికలు పూర్తైన వెంటనే అప్పట్లో ఎమ్‌కే స్టాలిన్ డిప్యూటీ సీఎం అయ్యారు. ఆ తరవాత సీఎం అయ్యారు. ఇదే సెంటిమెంట్‌ని ఫాలో అవుతూ ఇప్పుడు ఉదయనిధి స్టాలిన్‌ని డిప్యూటీ సీఎం కుర్చీలో కూర్చోబెట్టనున్నారు. చెపాక్ తిరువళ్లికెని నియోజకవర్గం నుంచి ఓంగా గెలుపొందిన ఉదయనిధి స్టాలిన్ 2022 డిసెంబర్‌లో కేబినెట్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. నిజానికి ఇప్పటికే ఆయనకు ఈ పదవి దక్కాల్సింది. కానీ కొన్ని వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం వల్ల పొలిటికల్‌గా కాస్త ఇబ్బందులు ఎదురయ్యాయి. అలాంటి సమయంలో పదవి ఇస్తే తప్పుడు సంకేతాలు వెళ్తాయన్న ఉద్దేశంతో హైకమాండ్ ఆ నిర్ణయాన్ని వాయిదా వేసింది. ఇప్పుడు అంతా క్లియర్ కావడం వల్ల ఉప ముఖ్యమంత్రిని చేయాలని పట్టుదలతో ఉన్నారు ఎమ్‌కే స్టాలిన్. ఈ ఏడాది జనవరిలో ఉదయు నిధి స్టాలిన్ పెద్ద వివాదంలో ఇరుక్కున్నారు. సనాతన ధర్మంపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. సనాతన ధర్మం డెంగీ, మలేరియా లాంటిదని అలాంటి వ్యాధుల్ని అంతం చేయాలని నోరు జారారు. కులం పేరుతో వివక్ష ఎందుకని ప్రశ్నిస్తూ ఇలాంటి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఈ కామెంట్స్ సంచలనం సృష్టించాయి. ఈ వివాదం కోర్టుల వరకూ వెళ్లింది. ఉదయనిధి స్టాలిన్‌ని కోర్టులు మందలించాయి కూడా. సుప్రీంకోర్టు కూడా కలగజేసుకోవాల్సి వచ్చింది. ఇదంతా సద్దుమణిగింది అనుకునేలోగా ప్రభుత్వానికి మరో షాక్ తగిలింది. కల్లకురిచ్చి జిల్లాలో కల్తీ మద్యం కలకలం రేపింది. కల్తీ మద్యం సేవించి దాదాపు 65 మంది ప్రాణాలు కోల్పోయారు.లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వచ్చిన వెంటనే ఈ ఘటన జరగడం ప్రభుత్వానికి సవాల్ విసిరింది. అప్పటికప్పుడు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకున్నప్పటికీ రావాల్సిన చెడ్డ పేరు వచ్చింది. అయితే...ఉదయనిధి స్టాలిన్‌ని డిప్యూటీ సీఎం చేసే విషయంలో ఎమ్‌కే స్టాలిన్‌దే తుది నిర్ణయమని పార్టీలోని కీలక నేతలు స్పష్టం చేశారు. మోదీ ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తూ నిత్యం విమర్శలు గుప్పిస్తుంటారు ఉదయనిధి స్టాలిన్. లోక్‌సభ ఎన్నికల్లో గట్టిగా ప్రచారం చేశారు. పార్టీ మెజార్టీ సీట్లు గెలుచుకోవడంలో కీలక పాత్ర పోషించారు. మదురైలో ంఎఎఓ ప్రాజెక్ట్ ఇస్తామని చెప్పి కేంద్రం మోసం చేసిందంటూ చేసిన ప్రచారం బాగానే కలిసొచ్చింది. ప్రస్తుతానికి పార్టీని ముందుండి నడిపించే సత్తా ఉదయనిధికి ఉందని సీఎం భావిస్తున్నారుఅందుకోసమే వీలైనంత త్వరగా డిప్యూటీ సీఎం చేయడం, ఇటు పార్టీకి ప్రభుత్వంలో అభివృద్ధి కార్యక్రమాలకు సులువుగా ఉంటుందని స్టాలిన్ యోచిస్తున్నట్టు తెలుస్తోంది.

నోటీసు ఇచ్చుకో.. నోట్లు పుచ్చుకో

నిబంధనలు పాటించని ఆర్ఎంపీలకు నోటీసులు

సీజ్ చేసిన క్లినిక్‌లకు అనుమతులు

మహబూబ్‌నగర్ (వైద్యవిభాగం), జులై 20 : నోటీసులు ఇచ్చుకో... నోట్లు తీసుకో.. అని ఇదేదో ప్రాసకోసం పెట్టిన వాక్యం అనుకుంటే పొరపాటే. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం అధికారులకు కరెక్ట్‌గా సరిపోతోందని చెప్పొచ్చు. ఎందుకంటే ముందుగా ఆర్ఎంపీ క్లినిక్‌లపై దాడులు చేయడం... నిబం ధనలు పాటించడం లేదని నోటీసులు ఇవ్వడం, మితిమీరితే వాటిని సీజ్ చేయడం ఆ అధికారుల వంతు. కానీ ఇందులోనే మరో తంతు దాగుంది. నోటీసులు జారీ చేసిన క్లినిక్‌ల యాజమానులతో సమాధానానికి బదులు మామూళ్లు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా సీజ్ చేసిన క్లినిక్‌లకు నెల గడవక ముందే అనుమతులు ఇస్తున్నారు. దీనికి కూడా ఒక రేటు ఫిక్స్ చేశారు. కార్యాలయంలోని మాస్ మీడియా విభాగం ఈ వ్యవహారాలన్నింటిలో కీలకంగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కాలంలో నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరి స్తున్న ఆర్ఎంపీలపై ఉక్కుపాదం మోపాలని నిర్ణయించింది. ఈ మేరకు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో ఇటీవల జిల్లాలోని పలు ప్రాంతాల్లో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయంలోని మాస్ మీడియా విభాగం అధికారులు దాడులు చేశారు. ఆ దాడులు కూడా జిల్లా కేంద్రానికి దగ్గరలో ఉన్న దేవరకద్ర, భూత్పూర్, జడ్చర్ల, మిడ్జిల్, రాజాపూర్ ప్రాంతాల్లోని క్లినిక్‌లపై దాడులు చేశారు. జడ్చర్ల, భూత్పూర్, దేవరకద్ర మండల కేంద్రాలలోని 10 ఆర్ఎంపీ క్లినిక్‌లకు నోటీసులు జారీ చేశారు. కొంతమంది హైడోస్ యాంటీ బయోటిక్స్ ఇస్తున్నారని, బెడ్స్ పెట్టుకొని సెలైన్లు పెడుతున్నారనే కారణాలతో గత నెల 25న నోటీసులు జారీ చేశారు. నోటీసులు జారీ చేసిన 7నుంచి 15 రోజుల్లోగా సమాధానం పంపాల్సి ఉంటుంది. కానీ సమాధానానికి బదులు నోట్ల కట్టలు పంపిస్తున్నట్లు తెలుస్తోంది. ఒక్కో క్లినిక్ వద్ద రూ. 20 నుంచి రూ. 30 వేల వరకు వసూలు చేసినట్లు సమాచారం. జడ్చర్లలోని ఓ క్లినిక్‌లో నాలుగు మంచాలు పెట్టుకొని సెలైన్లు పెడుతు న్నట్లు నోటీసులు జారీ చేసిన విషయంలో ఆ క్లినిక్ నుంచి రూ. 30వేలు తీసుకున్నారని తెలిసింది. డీఎం అండ్‌హెచ్‌వో కార్యాలయం నుంచి ఇచ్చిన నోటీసులలో పేర్కొన్న ఏ అంశంపై సమాధానం ఇవ్వకపోగా, యా?థావిధిగా కొనసాగుతుండడం విశేషం. గత నెలలో క్లినిక్‌లపై మాస్ మీడియా అధికారులు దాడులు చేశారు. భూత్పూర్‌లోని అమ్మక్లినిక్, మిడ్జిల్‌లోని ప్రజా వైద్యశాల, వెంకటేష్ క్లినిక్, జడ్చర్లలోని శివ క్లినిక్‌లను హైయాంటీ బయోటిక్స్ ఇస్తున్నారనే కారణంతో సీజ్ చేశారు. జడ్చర్లలోని శివక్లినిక్, భూత్పూర్‌లోని అమ్మక్లినిక్‌లు సీజ్ చేసి న 15రోజుల్లోనే తెరుచుకోవడం చూస్తే పెద్ద మొత్తంలోనే మామూళ్లు ముట్టి నట్లు తెలుస్తోంది. భూత్పూర్‌లోని క్లినిక్‌లో అర్హతలేని యువకుడు రోగులకు చికిత్స చేయడం కొసమెరుపు. అయితే రాజకీయ నాయకుల ఒత్తిళ్లు ఎక్కువ అయ్యాయని, తాము ఏం చేయలేమని చెప్పుకుంటున్నారు. ఓ మంత్రి, ఎమ్మెల్యే చెప్తేనే సీజ్ చేసిన వాటికి అనుమతులు ఇచ్చామంటున్నారు.

ర్యాపిడో ద్వారా డ్రగ్స్ సరఫరా..

హైదరాబాద్: నగరంలో డ్రగ్స్ సరఫరా రోజురోజుకు కొంతపుంతలు తొక్కుతోంది. డ్రగ్స్ నివారణకు తెలంగాణ నార్కొటిక్ బ్యూరో పోలీసులు ఎన్ని చర్యలు చేపట్టినా పరిస్థితి మాత్రం అదుపులోకి వచ్చినట్లు కనపడడం లేదు. డ్రగ్స్ వినియోగం ఎక్కువగా ఉందంటూ నగరంలోని జూబ్లీహిల్స్ సహా పలు ప్రాంతాల్లోని పబ్బుల్లో నిరంతరం పోలీసులు తనిఖీలు చేపడుతున్నారు. ఆ దాడుల్లో విద్యార్థులు, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు, ప్రముఖ పారిశ్రామికవేత్తలు మత్తుపదార్థాలు వినియోగిస్తూ పట్టుపడిన సంఘటనలు ఎన్నో గతంలో వెలుగులోకి వచ్చాయి. డ్రగ్స్, గంజాయి, ఈ-సిగరెట్ల వినియోగం, సరఫరాపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం పోలీసులకు ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అందుకు అనుగుణంగా అధికారులు చర్యలు చేపట్టారు. 100కిలోలకు పైగా గంజాయి పట్టించిన వారికి రూ.2లక్షల రివార్డును సైతం పోలీసులు ప్రకటించారు. అయితే పోలీసులు ఎన్ని చర్యలు చేపట్టినప్పటికీ డ్రగ్స్ సరఫరాదారులు మాత్రం నిరంతరం కొత్త దారులు వెతుకుతూనే ఉన్నారు. తాజాగా అలాంటి ఘటనే వెలుగులోకి వచ్చింది. బొడుప్పల్‌లో డ్రగ్స్ సరఫరా చేస్తున్న ర్యాపిడో డ్రైవర్లను పోలీసులు అరెస్టు చేశారు. ఎన్వలప్‌లో డ్రగ్స్ ప్యాక్ చేసి ర్యాపిడో ద్వారా వాటిని వినియోగదారులకు సప్లై చేస్తున్నారు. పక్కా సమాచారం అందుకున్న ఎల్బీనగర్ ఎస్వోటీ, మేడిపల్లి పోలీసులు నిందితుడు దినేష్ కల్యాణ్‌ని రెండ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

సగటుజీవికి భరోసానిచ్చేనా?



దేశ ఆర్థిక వ్యవస్థ సదా అభివృద్ధిదాయకంగా ఉండాలని కోరుకోనివారు ఎవరు ఉంటారు? సామాన్యుల శ్రేయస్సును హృదయపూర్వకంగా కోరుకుంటున్న వ్యక్తిగా కేంద్ర వార్షిక బడ్జెట్‌ను లోక్‌సభలో ప్రవేశపెట్టే తరుణంలో సంబంధిత విషయాలను నేను శ్రద్ధగా చదువుతాను, నిశితంగా ఆలోచిస్తాను, సవివరంగా రాస్తాను... అయినా బడ్జెట్ రోజున తరచు అసంతృప్తితోనే పార్లమెంటు నుంచి ఇంటికి వెళ్లడం పరిపాటి అయిపోయింది. ఆ తరువాత ప్రజల వద్దకు వెళతాను, శాసనసభ్యులు, ఆర్థికవేత్తలు, వ్యాపారస్తులు, రైతులు, మహిళలు, యువజనులు, మరీ ముఖ్యంగా పార్టీ కార్యకర్తలతో సహా వివిధ జీవన రంగాలలోని వారితో మాటా మంతీ జరుపుతాను. కొత్త బడ్జెట్ గురించి ప్రజల, ముఖ్యంగా స్థానిక మార్కెట్లలో సామాన్యుల ప్రతిస్పందనలు ఎలా ఉన్నాయో పార్టీ కార్యకర్తల ద్వారా తెలుసుకుంటాను గత పదేళ్లుగా ఏటా, బడ్జెట్ ‘ప్రకటనలు’ కేవలం 48 గంటలలోనే జాడలేకుండా పోవడాన్ని, ప్రజల ఆసక్తి బడ్జెటేతర అంశాలపైకి మళ్లడాన్ని నేను గమనిస్తూ వస్తున్నాను. కేంద్ర వార్షిక బడ్జెట్‌లు ఎందుకు ఆశాభంగం కలిగిస్తున్నాయి? ప్రజల జీవన వ్యయాల వాస్తవాలపై బడ్జెట్ రూపకర్తలకు అవగాహన కొరవడడంతో ఆర్థిక వ్యవస్థ స్థితిగతులపై నిష్పాక్షిక అంచనాకు రావడంలో విఫలమవుతున్నారు. కేంద్ర బడ్జెట్‌లు కలిగిస్తున్న ఆశాభంగానికి అదే ప్రధాన కారణమని నేను విశ్వసిస్తున్నాను. ఈ నెల 23న లోక్‌సభలో ప్రవేశపెట్టనున్న 2024%-%25 వార్షిక బడ్జెట్‌నే తీసుకోండి. ఆర్థిక వ్యవస్థ స్థితిగతులపై వాస్తవిక అంచనా వెల్లడించే సత్యాలు ఏమిటి? యువజనుల, కుటుంబాల శ్రేయస్సుకు, సామాజిక శాంతికి నిరుద్యోగిత అతి పెద్ద సవాల్‌గా ఉన్నది. కొన్ని డజన్ల ఉద్యోగ ఖాళీలకు వేలాది యువజనులు దరఖాస్తు చేస్తున్నారు. కేవలం ఒకటి రెండు వేల ఉద్యోగ ఖాళీలకు లక్షలాది నిరుద్యోగులు దరఖాస్తు చేస్తున్నారు. పరీక్షలు రాస్తున్నారు. ఇంటర్వ్యూలకు హాజరవుతున్నారు. ప్రశ్న పత్రాలు లీక్ అవుతున్నాయి. ఉద్యోగాలకు ముడుపులు చెల్లిస్తున్నారు. కొన్ని పరీక్షలు లేదా ఇంటర్వ్యూలు ఆఖరి నిమిషంలో రద్దవుతున్నాయి. దీనివల్ల మాటల్లో చెప్పలేని అవస్థలకు లోనవుతున్నవారు ఎందరో! ఇవన్నీ, ముమ్మరమవుతోన్న నిరుద్యోగిత పర్యవసానాలే అనడంలో సందేహం లేదు. సీఎమ్ఐఈ (సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ) తాజా నివేదిక ప్రకారం అఖిల భారత నిరుద్యోగిత రేటు 9.2 శాతం. వ్యవసాయంలో ఉపాధి అవకాశాలు పెరిగాయని అంటున్నారు (నిజానికి ఆ పెరుగుదల ప్రచ్ఛన్న నిరుద్యోగితే). అలాగే నిర్మాణ రంగంలోనూ ఉద్యోగాలు పెరిగాయని అంటున్నారు (వాస్తవానికి ఇవి అవ్యవస్థిత ఉద్యోగాలు). ఇక గిగ్ ఎకానమీ (ప్రజల శ్రామిక శక్తి తాత్కాలిక లేదా పార్ట్ %-%టైమ్ ఉద్యోగంలో పాల్గొనే ఆర్థిక వ్యవస్థ)లో ఉద్యోగాలు ఏ మాత్రం భద్రత లేనివి. భద్రత, మంచి వేతన భత్యాలు లభించే ఉద్యోగాలనే యువజనులు సహజంగా ఆశిస్తున్నారు. అటువంటి ఉద్యోగాలు ప్రభుత్వంలోను, ప్రభుత్వ రంగ లేదా ప్రభుత్వ నియంత్రిత సంస్థలలో మాత్రమే లభిస్తాయి. 2024 సంవత్సరం ఆరంభంలో కేంద్ర ప్రభుత్వంలో 10 లక్షల ఉద్యోగ ఖాళీలు ఉన్నాయి. అయితే వాటిని భర్తీ చేసేందుకు మోదీ ప్రభుత్వం చర్యలు చేపట్టడం కాదు కదా కనీసం శ్రద్ధ చూపుతున్న దాఖలాలు కూడా కనిపించడం లేదు. భద్రత, మంచి వేతన భత్యాలు లభించే ఉద్యోగాలను తయారీ రంగంలోను, సేవల రంగంలోను సృష్టించవచ్చు. ముఖ్యంగా ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, షిప్పింగ్, పౌర విమానయానం, ఆతిథ్యం, ఆరోగ్య భద్రత, విద్య, పరిశోధన... అభివృద్ధి రంగాలలో కొత్త ఉద్యోగాలను సృష్టించేందుకు అవకాశాలు మెండుగా ఉన్నాయి. తయారీ రంగంలో ఉత్పత్తి విలువ జీడీపీలో 15 శాతంగా మాత్రమే ఉన్నది. అది అంతకు మించడం లేదు. కారణమేమిటి? దేశీయ పారిశ్రామికవేత్తలు వస్తూత్పత్తి రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు వెనుకాడడమేనని చెప్పక తప్పదు. దేశ ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న మరో ప్రధాన సవాల్ ధరల పెరుగుదల లేదా ద్రవ్యోల్బణం. ప్రభుత్వ అంచనాల ప్రకారమే టోకు ధరల ద్రవ్యోల్బణం 3.4 శాతంగా ఉన్నది. వినియోగదారుల ధరల ద్రవ్యోల్బణం 5.1 శాతంగా ఉండగా ఆహార ద్రవ్యోల్బణం 9.4శాతంగా ఉన్నది. మన సువిశాల భారతదేశం ఒక అఖండ మార్కెట్ కాదు. సరుకులు, సేవలు దేశంలోని ప్రతి ప్రాంతానికి స్వేచ్ఛగా ప్రవహించే పరిస్థితి లేదు. వస్తు సేవల ధరలు ఒక రాష్ట్రానికి మరో రాష్ట్రానికి భిన్నంగా ఉంటాయి. అలాగే ఒక రాష్ట్రం పరిధిలోని బాగా అభివృద్ధి చెందిన జిల్లాలలోను, మారుమూల జిల్లాలలోను ఆ రేట్లు ఒకే విధంగా ఉండవు. పై స్థాయిలో ఉన్న 20 నుంచి 30శాతం కుటుంబాలను మినహాయిస్తే మిగతా జనాభాలో ప్రతి కుటుంబమూ ద్రవ్యోల్బణంతో సతమతమవుతోంది. ఈ దురవస్థపై కొంత మంది చిరచిరలాడుతుండగా అత్యధికులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. సరే, మరో నాలుగు రోజుల్లో కొత్త బడ్జెట్ రానున్నది. గౌరవనీయ ఆర్థిక మంత్రి బడ్జెట్ ఉపన్యాసాన్ని మీరు వింటారు లేదా చదువుతారు. నిరుద్యోగిత సమస్య తీవ్రతను తగ్గించేందుకు, నింగినంటిన ధరలను భూమి మీదకు తీసుకువచ్చేందుకు బడ్జెట్‌లో ఆమె చేపట్టే చర్యలపై మీ సంతృప్తి స్థాయిని బట్టి ఆ బడ్జెట్‌కు 50 మార్కుల మేరకు ఇవ్వవచ్చు. మిగతా 50 మార్కులను విద్యా వైద్య రంగాలకు, ప్రజలు ప్రాధాన్యమిచ్చే ఇతర రంగాలకు చేసిన కేటాయింపులను బట్టి ఇవ్వవచ్చు. ఉత్కృష్ట ప్రమాణాలు లోపించిన విద్యారంగం, నాసిరకం ఆరోగ్య భద్రతా సేవలు కొనసాగుతున్నంతవరకు భారత్‌ను అభివృద్ధి చెందిన దేశం కాదు, కాబోదు. విద్యారంగం, ముఖ్యంగా ప్రాథమిక విద్యారంగంలో ప్రమాణాలు చాలా చాలా అధ్వాన్నంగా ఉన్నాయి. బాలలు 7 నుంచి 8 సంవత్సరాల పాటు పాఠశాల విద్యాభ్యాసం చేస్తారు. దాదాపు సగం మంది బాలలు మాతృభాషలో సైతం సరిగా చదవలేని, రాయలేని పరిస్థితి ఉన్నది. అలాగే చాలా తేలిక కూడికలు, తీసివేతలు, భాగహారాలు కూడా వారు చేయలేకపోతున్నారని వివిధ అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. మరి ఇటువంటి బాలలు ఎటువంటి నైపుణ్యాలతో పెరిగి పెద్దవారవుతారు? ఎటువంటి ఉద్యోగాలకు వారు అర్హులవుతారు? ఏకోపాధ్యాయ పాఠశాలలు వేల సంఖ్యలో ఉన్నాయి. కనీస సదుపాయాలు లేని పాఠశాలలు ఎన్నో ఉన్నాయి. లైబ్రరీలు, లేబొరేటరీలు అలా ఉంచి కనీస బోధనా సహాయ పరికరాలు లేని పాఠశాలలు అసంఖ్యాకంగా ఉన్నాయి. ఈ మౌలిక సమస్యలను సత్వరమే పరిష్కరించేలా రాష్ట్ర ప్రభుత్వాలను కేంద్రం ప్రోద్బలించాలి. అంతేగాని విలువైన వనరులు, సమయాన్ని వివాదాస్పద నూతన విద్యా విధానం, కుంభకోణాల మయమైన ఎన్‌టీఏ/ నీట్‌పై వృథా చేయకూడదు. విద్యారంగం కంటే ఆరోగ్య భద్రతా రంగం మెరుగ్గా ఉందేమో గానీ, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు అదే సరిపోదు. ప్రజారోగ్య వ్యవస్థ పరిమాణాత్మకంగా పెరుగుతుందే గానీ నాణ్యతాపరంగా పెరగడం లేదు. ఆరోగ్య భద్రతకు దేశ ప్రజలు చేస్తున్న మొత్తం వ్యయంలో 47 శాతాన్ని స్వయంగా తమ ఆదాయం నుంచి భరిస్తున్నారని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ప్రైవేట్ వైద్యరంగం పరిమాణాత్మకంగానే కాకుండా నాణ్యతతో కూడిన సేవలపరంగా కూడా విస్తృతంగా పెరుగుతోంది. అయితే ప్రైవేట్ ఆసుపత్రులలో వైద్యానికి అయ్యే ఖర్చులను భరించగల శక్తి దేశ జనాభాలో ఎంత మందికి ఉంది? అత్యధికులకు లేదనేది స్పష్టం. మొత్తం మీద డాక్టర్ల, నర్సుల, మెడికల్ టెక్నీషియన్ల లోటు, డయాగ్నోస్టిక్ పరికరాల కొరత చాలా తీవ్రంగా ఉన్నది. ఇదొక కఠోర వాస్తవం. ఆరోగ్య భద్రతపై కేంద్ర ప్రభుత్వం చేస్తున్న వ్యయం జీడీపీలో 0.28 శాతానికి తగ్గి పోయింది. ఆరోగ్య భద్రతకు చేస్తున్న మొత్తం వ్యయంలో కేంద్ర ప్రభుత్వ వ్యయం 1.9 శాతంగా మాత్రమే ఉంది. ప్రజారోగ్య వ్యవస్థ తీరుతెన్నుల పట్ల ప్రజల సంతృప్తి చాలా చాలా స్వల్పంగా మాత్రమే ఉన్నది. సరే, ఎదుగు బొదుగు లేని వేతనాలు, కుటుంబ రుణ భారం పెరుగుదల, కనీస మద్దతు ధరలకు చట్టబద్ధత, విద్యారుణాల భారం, అగ్నిపథ్ పథకం మొదలైన సమస్యలకు ప్రాధాన్యమిస్తున్నవారు ఎందరో ఉన్నారు. ఈ సవాళ్లను సమర్థంగా ఎదుర్కొనే మార్గాలు ఉన్నాయి: కనీస వేతనాన్ని రూ.400గా నిర్ణయించడం, కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడంబీ విద్యా రుణాల మాఫీ, అగ్నిపథ్ రద్దు. మరి ప్రస్తుత పాలకులు ఈ పరిష్కార మార్గాలను నిర్లక్ష్యం చేస్తున్నారు. అంతే కాదు, వాటిని అవహేళన చేస్తున్నారు! తత్కారణంగానే 2024 లోక్‌సభ ఎన్నికలలో బీజేపీ గెలుచుకున్న సీట్ల సంఖ్య ఘోరంగా తగ్గిపోయింది. అయినా బీజేపీ పశ్చాత్తాపపడటం లేదు! ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న అభివృద్ధి నమూనాపై పునరాలోచించే యోచన ఏ మాత్రం లేదని ఆ పార్టీ నాయకుల ప్రకటనలు స్పష్టం చేస్తున్నాయి. సార్వత్రక ఎన్నికలలో బీజేపీకి బుద్ధిచెప్పిన ఓటర్లు ఆ తరువాత 13 అసెంబ్లీ ఉపఎన్నికలలో మరోసారి ఆ పార్టీకి చెంపపెట్టు లాంటి తీర్పునిచ్చారు. ఆ ఉపఎన్నికలలో ఇండియా కూటమి 10 స్థానాలను గెలుచుకున్నది. ప్రతిపక్ష కూటమి ఓట్ల వాటా సైతం గణనీయంగా పెరగడం గమనార్హం. యథార్థమేమిటంటే మోదీ సర్కార్ పాలన పట్ల దేశ ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. కనుకనే ఎన్నికలలో ప్రతిపక్ష కూటమికి ఓటు వేయడం ద్వారా పాలనా పద్ధతులను మార్చుకోవాలని దేశ పాలకులకు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. మరి వచ్చేవారం లోక్‌సభలో ప్రవేశపెట్టనున్న 2024%-%25 సంవత్సర వార్షిక బడ్జెట్ ఆ హెచ్చరికలకు సరైన రీతిలో ప్రతిస్పందిస్తుందా?

టూరిజం స్పాట్ గా హేవలాక్ వంతెన

రాజమండ్రి, జూలై : రాజమండ్రిలో వందేళ్లకుపైగా సేవలు అందించిన హేవలాక్ రైల్వే వంతెనను టూరిజం స్పాట్ గా మార్చే ప్రయత్నాలు మళ్లీ పట్టాలెక్కాయి. కొత్త బ్రిడ్జిల నిర్మాణం అనంతరం హేవలాక్ వంతెనను ఉపయోగించడం రైల్వే శాఖ ఆపేసింది. దీంతో ఈ వంతెనను రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగిస్తే టూరిజం స్పాట్ గా మారుస్తామని ఫుడ్ కోర్టులతో పాటు ఇతర వినోద కేంద్రాలు ఏర్పాటు చేసి గోదావరిని ఆస్వాదించాలనుకునేవారి కోసం కొత్త ఏర్పాట్లు చేయాలని అనుకున్నారు. 2014-19 మధ్య ఇందు కోసం ప్లాన్ రెడీ అయింది. అయితే తర్వాత వైసీపీ ప్రభుత్వం రావడంతో ఆ ప్రణాళికలన్నీ పక్కకు పోయాయి. ఇప్పుడు మళ్లీ కూటమి ప్రభుత్వం రావడంతో మరోసారి హేవలాక్ వంతెనను టూరిజం స్పాట్ గా మార్చే ప్రతిపాదనలు తెరపైకి వచ్చాయి. టూరిజం మంత్రిగా నిడదవోలు నుంచి గెలిచిన కందుల దుర్గేష్ వ్యవహరిస్తూండటంతో మరింత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నా?. ఈ వంతెనను టూరిజం కేంద్రంగా మార్చడానికి రూ. 120 కోట్లతో అంచనాలను సిద్ధం చేసినట్లుగా తెలుస్తోంది. నడకు అనుకూలంగా మార్చి. వరదలు లేనప్పుడు గోదావరి తిన్నెలకు చేరుకునేలా ఏర్పాట్లతో పాటు మరికొన్ని అదనపు హంగులు కల్పించే అవకాశం ఉంది. వచ్చే రెండు, మూడేళ్లలో పర్యాటకులకు అందుబాటులోకి తెచ్చే ఆలోచనలో ఉన్నారు. హేవలాక్ వంతెన. నిర్మించి ఇప్పటికి 120 సంవత్సరాలు అయింది. 1900వ సంత్సరంలో దీనిని అప్పటి మద్రాసు గవర్నర్ అర్ధర్ ఎలిబంక్ హేవలాక్ పేరుమీద దీని నిర్మించారు. చరిత్ర ప్రవాహంలో శతాబ్ధపు సేవలకు జ్ఞాపకంగా నిలిచింది.. దేశంలో దక్షిణాది ప్రాంతాన్ని తూర్పుతో అనుసంధానం చేస్తూ..అనుబంధాన్ని కలిపిన బంధం. శతాబ్ద కాల అనుబంధం ఉన్న ఈ వారధి కేవలం ఇటుక, కాంక్రీటు కలబోత గా నిర్మించారు. ఇంజనీరింగ్ అద్భుతాలకు నిదర్శనంగా ఈ వంతెన నిలిచింది. ప్పటి మద్రాస్ గవర్నర్ అయిన సర్ అర్ధర్ ఎలిబనీక్ హేవలాక్ పేరు మీద ఈ వంతెన హవేలాక్ వంతెన గా పిలుస్తున్నారు56 స్తంభాలతో 2.95 కిలోమీటర్ల పొడవున్న ఈ వంతెన వందేళ్లు పూర్తిచేసుకోవడంతో 1997లో ఈ వంతెనపై రాకపోకలను నిలిపివేశారు. 1997లో ఈ బ్రిడ్జిని మూసేసిన తర్వాత రైల్వే శాఖ మొత్తం ఊడపీక్కునిపోవడానికి ప్రయత్నించింది. స్థానిక ప్రజలు ఈ బ్రిడ్జిని కాపాడుకోవడానికి ఉద్యమించారు. చారిత్రాత్మక హేవలాక్ బ్రిడ్జిని స్మారక కట్టడంగా మార్చాలని ప్రతిపాదించారు. ఇప్పుడు టూరిజం కేంద్రంగా మార్చనున్నారు.

ఏపీ సెక్రటేరియెట్ లో కోవర్టుల కలకలం

విజయవాడ, జూలై : ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో కొంత మంది ఉద్యోగులు ఉద్దేశపూర్వకంగా బిజినెస్ రూల్స్ ఉల్లంఘిస్తూ ప్రభుత్వ అనుమతి లేకుండా పాత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల జీవోలు, గెజిట్స్ విడుదల చేయడం వెనుక భారీ కుట్ర ఉందని అనుమానిస్తున్నారు. ఇప్పటికీ గత ప్రభుత్వంలో తీసుకున్న కొన్ని వివాదాస్పద నిర్ణయాలు అమలవుతున్నాయి. వాటిని నిలిపి వేయాల్సి ఉన్నా పట్టించుకోవడ లేదు. వీటన్నింటిపై సమగ్ర పరిశీలన జరిపి.. బాధ్యులెవరో గుర్తించాలని ఏపీ సీఎంవో అధికారులు నిర్ణయించారు. ఇందు కోసం అంతర్గత విచారణ ప్రారంభించినట్లుగా తెలుస్తోంది. వైసీపీ ప్రభుత్వం ఉన్నప్పుడు సీపీఎస్ ఉద్యోగులకు ప్రత్యామ్నాయంగా జీపీఎస్ అనే విధానాన్ని తీసుకు వస్తామని ప్రకటించింది. దానికి ఉద్యోగ సంఘాల నేతలు ఆమోదం తెలిపారు. కానీ మెజారిటీ ఉద్యోగులు వ్యతిరేకంగా ఉన్నారు. గత ప్రభుత్వంలో నిర్ణయం తీసుకున్నారు కానీ జీవో, గెజిట్ జారీ కాలేదు. కానీ ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణం స్వీకారం చేస్తున్న రోజే జీవో జారీ అయింది. హడావుడిలో ఎవరూ పట్టించుకోలేదు. ఎవరూ పట్టించుకోలేదని నెల తర్వాత గెజిట్ జారీ చేసేశారు. దీంతో ఒక్క సారిగా కలకలం రేగింది. ఉద్యోగ సంఘాలు జీపీఎస్ అక్కర్లేదని ప్రకటనలు ప్రారంభించాయి. అసలు జీపీఎస్ విధానం అమలు చేయడంపై ప్రస్తుత ప్రభుత్వం నిర్ణయం తీసుకోలేదు. ప్రభుత్వం మారినప్పుడు గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలకు సంబంధించిన జీవోలను విడుదల చేయాలంటే ఖచ్చితంగా కొత్త ప్రభుత్వ అనుమతి తీసుకోవాలి. బిజినెస్ రూల్స్ స్పష్టంగా ఈ విషయాన్ని చెబుతున్నాయి. కానీ జీపీఎస్ విషయంలో అధికారులు ఎలాంటి అనుమతి తీసుకోలేదు. ఉద్దేశపూర్వకంగానే జీవో జారీ చేశారని వెల్లడయింది. ఆర్థిక శాఖలో పని చేసే శాంతి కుమారి, లా డిపార్టుమెంట్‌లో హరిప్రసాద్ రెడ్డి అనే ఉద్యోగులు ఇందులో కీలకంగా వ్యవహరించారని గుర్తించారు. వీరిద్దరూ సచివాలయ ఉద్యోగుల సంఘం నేత వెంకట్రామిరెడ్డికి సన్నిహితులు. ప్రభుత్వ ఉద్యోగంలో ఉంటూ ఎన్నికల ప్రచారం చేసినందుకు ఆయనపై సస్పెన్షన్ వేటు వేశారు. ప్రస్తుతం సస్పెన్షన్ లో ఉన్నారు. ఆయన తన కు అనకూలమైన ఉద్యోగుల ద్వారా ప్రభుత్వ నిర్ణయాల కానీ.. గత ప్రభుత్వంలో తీసుకున్న నిర్ణయాల జీవోలను జారీ చేయిస్తున్నారని అనుమానిస్తున్నారు. సీఎం చంద్రబాబునాయుడు పేషీ దీనిపై పూర్తి స్థాయిలో దృష్టి కేంద్రీకరించింది. అలాంటి జీవోలు ఏమి ఉన్నా సరే.. తమ అనుమతి తీసుకోవాలని ఆదేశించింది జీపీఎస్ జీవో, గెజిట్ లను ఆపేసింది. ఇలాంటి కోవర్టు పనులు చేసే ఉద్యోగులను గుర్తించేందుకు సీఎంవో ప్రత్యేకమైన విచారణ చేస్తున్నట్లుగా తెలుస్తోంది. కొంత మందిపై పూర్తి స్థాయిలో చర్యలు తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.

తప్పయిందంటున్న తెలుగు తమ్ముళ్లు

విశాఖపట్టణం, జూలై : అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాజయంతో?. గతంలో ఆ పార్టీలో చేరిన టీడీపీ మాజీ నేతలు మళ్లీ తెలుగుదేశం పార్టీ తలుపుతడుతున్నారట? తెలియక తప్పు చేశాం సరిదిద్దుకునే చాన్స్ ఇవ్వండంటూ అధిష్టానానికి వర్తమానం పంపుతున్నారని సమాచారం. ఇలా టీడీపీలో తిరిగి చేరాలనుకుంటున్న వారిలో కొందరు.. తమకు రూట్ క్లియర్ అయిందని చెప్పుకుంటుండగా, మరికొందరు నేడో రేపో పసుపు కండువాలు కప్పుకోవడమే బ్యాలెన్స్ అని ప్రచారం చేస్తుండటం ఆయా నియోజకవర్గాల్లో హాట్‌టాపిక్‌గా మారింది. గత అసెంబ్లీలో టీడీపీ నుంచి నలుగురు ఎమ్మెల్యేలు వైసీపీలో చేరారు. అదేవిధంగా 2019 ఎన్నికల్లో టీడీపీలో కీలకంగా పనిచేసిన కొందరు నేతలు వైసీపీ కండువా కప్పుకున్నారు. ఇలా టీడీపీని వీడి వైసీపీలోకి వెళ్లిన నేతలు? గత ఐదేళ్లలో పార్టీపైన.. అధినేత చంద్రబాబుపైనే తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించి.. వార్తల్లో నిలిచారు. దీంతో పార్టీని వీడిన మాజీ ఎమ్మెల్యేలు వల్లభనేని వంశీ, కరణం బలరాం, మద్దాల గిరి, వాసుపల్లి గణేశ్‌కుమార్ టీడీపీ శ్రేణులకు టార్గెట్‌గా మారారంటున్నారు. ఇప్పుడు వైసీపీ ఓడిపోవడంతో ఆ నేతలు అంతా మళ్లీ టీడీపీలోకి వచ్చే ప్రయత్నాలు చేస్తున్నారని? వారిని ఎట్టిపరిస్థితుల్లో చేర్చుకోవద్దని పార్టీ కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నట్లు చెబుతున్నారు. టీడీపీని వీడిన నేతలు అందరూ వైసీపీలో నష్టపోయారని? అందుకే తిరిగి వచ్చేస్తామంటున్నారనే అభిప్రాయపడుతున్నారు టీడీపీ కార్యకర్తలు. గుంటూరు పశ్చిమ నుంచి మద్దాల గిరికి వైసీపీ టికెట్ కూడా ఇవ్వకపోగా, కరణం బలరాం తన కుమారుడు వెంకటేశ్‌ను చీరాల బరిలోకి దింపారు. వాసుపల్లి, వల్లభనేని వంశీ పోటీ చేసినా చిత్తుగా ఓడిపోయారు. ఇక వల్లభనేని వంశీ అయితే ఎన్నికల ఓటమి షాక్‌తో ఆచూకీ లేకుండాపోయారు. గత ఐదేళ్లలో ఆయన వ్యవహరించిన తీరుపై పెద్ద ఎత్తున ఆరోపణలు, ఫిర్యాదులు రావడంతో కేసులు కూడా నమోదయ్యాయి. ఈ పరిస్థితుల్లో టీడీపీ అండ లేకపోతే మున్ముందు మరిన్ని సమస్యలు ఎదురయ్యే అవకాశాలు ఉన్నాయనే భయంతో పార్టీ మారిన ఈ మాజీ నేతలతోపాటు టీడీపీతో అనుబంధం ఉన్న మరికొందరు నేతలు కూడా ఇప్పుడు తిరిగి సొంత పార్టీలోకి వచ్చేస్తామని కోరుతున్నారని ప్రచారం జరుగుతోంది. విశాఖ జిల్లాకు చెందిన వాసుపల్లి గణేశ్‌తోపాటు మాజీ మంత్రి అవంతి తిరిగి టీడీపీలో చేరేందుకు ఆ పార్టీ నేతలతో టచ్‌లోకి వెళ్లినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ ఇద్దరిలో ఒకరు మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు ద్వారా తమ ప్రయత్నాలు చేయగా, అధిష్టానం మొదట్లోనే చెక్ పెట్టిందంటున్నారు. ఈ ఇద్దరు నేతలకీ విద్యా వ్యాపారాలు ఉండగా, ప్రభుత్వం మారడంతో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని ముందు జాగ్రత్త పడుతున్నట్లు చెబుతున్నారు. ఇక విశాఖ జిల్లాకే చెందిన మరో వైసీపీ నేత అడారి ఆనంద్‌కుమార్ కూడా టీడీపీలోకి వచ్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఆనంద్‌కుమార్ ఈ ఎన్నికల్లో విశాఖ పశ్చిమ నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. 2019లో టీడీపీ తరఫున అనకాపల్లి ఎంపీ అభ్యర్థిగా పోటీచేసిన ఆనంద్‌కుమార్ కుటుంబానికి విశాఖ డెయిరీ రాజకీయాల్లో మంచి పట్టు ఉంది. దీన్ని దృష్టిలో పెట్టుకుని గతంలో ఆయనను వైసీపీ చేర్చుకుంది. ఆనంద్‌కుమార్ తండ్రి అడారి తులసీరావుకు ఉత్తరాంధ్రలో రైతుల్లో విస్తృత పరిచయాలు ఉన్నాయి. ఆయన జీవించి ఉన్నంతకాలం టీడీపీలోనే కొనసాగారు. కానీ, అప్పటి రాజకీయాల వల్ల ఆనంద్‌కుమార్ వైసీపీలోకి వెళ్లాల్సి వచ్చిందంటున్నారు. తమ కుటుంబానికి పార్టీతో ఉన్న అనుబంధం దృష్టిలో పెట్టుకోవాలని ఆనంద్ టీడీపీ పెద్దలను కోరుతున్నట్లు సమాచారం. ఆనంద్‌తోపాటు ఆయన సోదరి యలమంచిలి మున్సిపల్ చైర్‌పర్సన్ పీలా రమాకుమారి సైతం టీడీపీలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారని చెబుతున్నారు. ఇలా విశాఖ జిల్లా నేతలతోపాటు కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో కూడా కొందరు నేతలు తిరిగి సొంతగూటికి వచ్చేస్తామని మెసేజ్ చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఐతే పార్టీ కష్ట కాలంలో ఉండగా, వెళ్లిన ఏ ఒక్కరినీ తిరిగి చేర్చుకోవద్దని ఆయా నియోజకవర్గాల్లో ప్రస్తుత ఎమ్మెల్యేలు, ద్వితీయ శ్రేణి నేతలు హైకమాండ్‌ను కోరుతున్నారని సమాచారం. కార్యకర్తల అభ్యంతరాలతో అధినేత చంద్రబాబు సైతం ప్రస్తుతానికి చేరికలపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని అంటున్నారు. వాస్తవానికి ప్రస్తుతానికి టీడీపీకి ఏ ఒక్కరినీ చేర్చుకోవాల్సిన అవసరం లేదు. కానీ, వైసీపీలో ఉన్న మాజీ టీడీపీ నేతలు మాత్రం అధిష్టానం మనసు కరగకపోతుందా? అంటూ పట్టు వదలని విక్రమార్కుడిలా తమ ప్రయత్నాలు కొనసాగిస్తున్నారని అంటున్నారు. ఈ పరిస్థితుల్లో టీడీపీ మాజీ నేతల ప్రయత్నాలు ఎంతవరకు ఫలిస్తాయో వేచి చూడాల్సిందే?

ఆరోపణలు ఉన్నవారికే వీసీ పదవులు

విద్యాశాఖలో ఏం జరుగుతోంది

Vishwavidyalaya

గుంటూరు, జూలై : ఆంధ్రప్రదేశ్‌లో కొత్త ప్రభుత్వం ఏర్పాటై నెలరోజులు గడుస్తోంది. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలోని ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో వైస్ ఛాన్సలర్లు పదవుల నుంచి తప్పుకున్నారు. ఏయూ, నాగార్జున వంటి విశ్వవిద్యాలయాల్లో ఉద్రిక్త పరిస్థితులు కూడా నెలకొన్నాయి. కొన్ని చోట్ల ఒత్తిళ్ల నడుమ వీసీలు పదవుల నుంచి తప్పుకున్నారు. ఈ క్రమంలో రాష్ట్రంలోని పలు యూనివర్శిటీలకు ఇంచార్జి వైస్‌ఛాన్సలర్లను నియమిస్తూ గురువారం ఉత్తర్వులు విడుదలయ్యాయి.రాష్ట్ర వ్యాప్తంగా 17 యూనివర్శిటీలకు ఇంచార్జి వీసీలను నియమించారు. ఈ క్రమంలొ కొన్ని నియామకాలపై రగడ మొదలైంది. వీసీలకు బాధ్యతలు అప్పగించే క్రమంలో ఆ శాఖ మంత్రిని కొందరు తప్పుదోవ పట్టించారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రధానంగా ఆంధ్రా విశ్వవిద్యాలయం, గుంటూరులోని ఆచార్య నాగార్జునా విశ్వ విద్యాలయం, రాయలసీమ వర్శిటీల్లో నియామకాలపై అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి. విశాఖపట్నం ఆంధ్రా విశ్వవిద్యాలయ ఇంచార్జి బాధ్యతలను శశి భూషణరావుకు అప్పగించడంపై నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. ఏయూ మాజీ వీసీ ప్రసాద్ రెడ్డి ఆత్మే వర్శిటీని పాలించినట్లుగానే ఉంటుందనే ఆరోపణలు ఉన్నాయి. ఆచార్య జి. శశిభూషణరావు ఏ.యూ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ప్రిన్సిపల్ గా ఉన్నారు. మాజీ వీసీ ఆచార్య పీవీజిడి. ప్రసాద్ రెడ్డికి అత్యంత సన్నిహితుడిగా గుర్తింపు పొందా?రు2014-19 మధ్యకాలంలో ప్రస్తుత స్పీకర్ అయ్యన్నపాత్రుడు అండదండలతో శశిభూషణరావు ఏయూ పాలకమండలి సభ్యుడిగా వ్యవహరించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రసాద్ రెడ్డికి వర్శిటీలో సీనియర్ ప్రొఫెసర్ గా పదోన్నతి కల్పించడంలో పాలకమండలి సమావేశాలలో కీలకంగా వ్యవహరించారనే ఆరోపణలు ఉన్నాయి. అర్హతలు లేకపోయినా సీనియర్ ప్రొఫెసర్ పదోన్నతులు దక్కడంలో కీలకంగా వ్యవహరించారనే ఆరోపణలు ఎదుర్కొన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏయూ వీసీగా ప్రసాదరెడ్డి ఏకపక్షంగా వ్యవహరించినా శశిభూషణరావు ఏనాడు వాటిని ఖండించలేదని అధ్యాపకులు చెబుతున్నారు. ఏయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ గా, ఇంజనీరింగ్ కాలేజీలోప్రసాద్ రెడ్డి చర్యలను సమర్థించారని అధ్యాపకులు ఆరోపిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కూడా వారికే బాధ్యతలు అప్పగించడాన్ని అధ్యాపకులు తప్పు పడుతున్నారు. ఏయూలో చేసిన నియామకాలపై మానవవనరుల శాఖ మంత్రికి ఫిర్యాదు చేసేందుకు సిద్ధమయ్యారు. ఆచార్య నాగార్జునలో మరో వివాదం? ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఇంచార్జి వీసీ నియామకం పై దుమారం రేగుతోంది. నాగార్జున యూనివర్సిటీ ఇంచార్జి వీసీగా ప్రొఫసర్ కంచర్ల గంగాధర్ 1988 నుండి కంప్యూటర్ సైన్స్ విభాగంలో అధ్యాపకుడిగా పనిచేస్తున్నారు. ప్రస్తుతం యూనివర్సిటీ సైన్స్ కాలేజీ ప్రిన్సిపాల్‌గా వ్యవహరిస్తున్నారు. యూనివర్సిటీ వ్యవహారాలపై పెద్దగా పట్టు లేదని, బోధనేతర సిబ్బందితో పాటు సహచర అధ్యాపకులకు సైతం ఆయన గురించి పెద్దగా తెలీదని అధ్యాపకులు చెబుతున్నారు. అకడమిక్ విభాగంలో యూనివర్సిటీలో ఎలాంటి గుర్తింపు లేకపోయినా బాధ్యతలు కట్టబెట్టడాన్ని తప్పు పడుతున్నారుఅధ్యాపక వృత్తిలో ఉండగానే సాఫ్ట్‌వేర్ ఉద్యోగం కోసం 4ఏళ్లు సెలవుపెట్టి వెళ్లారని చెబుతున్నారు. రెండేళ్లుగా మాజీ వీసీకి అనుకూలంగా వ్యవహరించారని , మాజీ వీసీ హయంలో జరిగిన అవినీతి అక్రమాలు వెలుగు చూసే అవకాశం ఉండదని అధ్యాపకులు, విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి. గత ఐదేళ్లలో యూనివర్శిటీకి అవసరం లేకున్నా పెద్ద ఎత్తున వైసీపీ సానుభూతి పరులకు కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలను కట్టబెట్టారనే ఆరోపణలు ఉన్నాయి. రూ. 100కోట్లకు పైగా యూనివర్శిటీ నిధులు దుర్వినియోగం చేశారని, కాంట్రాక్టర్లకు దాదాపు రూ. 3కోట్లు బిల్లులు చెల్లించాల్సి ఉందని, ఈ పనులు చక్కబెట్టడం కోసమే కొందరు చక్రం తిప్పి ఇంచార్జి బాధ్యతలు దక్కేలా చేశారని ఆరోపిస్తున్నారు. మాజీ వీసీ అనుచరులకు గెస్ట్ ఫ్యాకల్టీగా అవకాశం కల్పించారని కొత్త ప్రభుత్వంలో వైసీపీ అనుకూలురికే బాధ్యతలు అప్పగించడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రాయలసీమ యూనివర్సిటీ ఇంచార్జ్ వీసీగా ఎన్‌టికె నాయక్ ఎంపికపై ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నాయక్‌పై విజిలెన్స్ ఎంక్వయిరీ పెండింగ్‌లో ఉంది. రాయలసీమ యూనివర్శిటీలో నిధుల దుర్వినియోగం ఆరోపణలపై ఉన్నత విద్య మండలి జరిపిన విచారణలో రూ. 1.39కోట్ల విలువైన ఓచర్లు, రూ. 7.70లక్షల విలువైన ఫర్నీచర్ మాయమైనట్టు విజిలెన్స్2016లో జరిగిన విచారణలో గుర్తించారు.

తాడిపత్రి మున్సిపాలిటీలో ఆసక్తికర దృశ్యం

అనంతపురం, జూలై : అనంతపురం జిల్లా తాడిపత్రి మున్సిపాలిటీలో ఆసక్తికర దృశ్యం ఆవిష్కృతమైంది. శుక్రవారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ గా జేసీ ప్రభాకర్ రెడ్డి, ఆయన కుమారుడు జేసీ అస్మిత్ రెడ్డి ఎమ్మెల్యే హోదాలో హాజరయ్యారు. గతంలో 2014లో ఎమ్మెల్యేగా జేసీ ప్రభాకర్ రెడ్డి కౌన్సిల్ సమావేశంలో పాల్గొనగా.. జేసీ అస్మిత్ రెడ్డి కౌన్సిలర్ గా సమావేశంలో పాల్గొన్నారు. తాజా సమావేశంలో జేసీ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ అస్మిత్ రెడ్డికి కీలక విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గం ప్రజా సమస్యలపై, తాడిపత్రి మున్సిపాలిటీలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై అసెంబ్లీలో చర్చించాలని, తద్వారా నిధులు తీసుకొచ్చేలా కృషి చేయాలని ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డిని ప్రభాకర్ రెడ్డి కోరారు. అంతకుముందు కౌన్సిల్ సమావేశంలో ఎక్స్ అఫిషియో సభ్యుడిగా ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డితో చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. కౌన్సిల్ సమావేశంలో తండ్రీ, కొడుకులను చూసి జేసీ కుటుంబం అభిమానులు, టీడీపీ శ్రేణులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. జేసీ అస్మిత్ రెడ్డి మాట్లాడుతూ.. కౌన్సిల్ సభ్యులు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. తాడిపత్రి నియోజకవర్గం సమస్యలు, మున్సిపల్ సమస్యలపై ఇప్పటికే సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లాను. ఆయన సానుకూలంగా స్పందించారని అస్మిత్ రెడ్డి అన్నారు. అలాగే త్వరలో జరగబోయే అసెంబ్లీ సమావేశాల్లోనూ తాడిపత్రి నియోజకవర్గం సమస్యలపై ప్రస్తావిస్తానని కౌన్సిల్ సమావేశంలో పేర్కొన్నారు. నా నియోజకవర్గంలో అభివృద్ధి విషయంలో పార్టీలకు అతీతంగా అందరికీ ప్రాధాన్యత ఇస్తాను. వైసీపీ మున్సిపల్ కౌన్సిలర్లు మీ వార్డుల్లో ఏ సమస్య వచ్చినా నా దృష్టికి తీసుకురండి. పార్టీలకు అతీతంగా మున్సిపాలిటీని అభివృద్ధి చేసుకుందాం. మీ అందరి దయతోనే నేను ఎమ్మెల్యే అయ్యాను. నామీద నమ్మకం ఉంచి నన్ను ఎమ్మెల్యేగా గెలిపించినందుకు అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి అన్నారు.

పితానికి కలిసిరాని కాలం



కాకినాడ, జూలై: పితాని సత్యనారాయణ అంటే తెలియని వారుండరు. సీనియర్ నేతగా ఆయన పశ్చిమ గోదావరి జిల్లాలో ఒక సామాజికవర్గానికి బలమైన నేత. ఆయన వెంటే లక్కు ఉంటుందని అందరూ భావిస్తారు. పార్టీ మారినా అధికారంలోకి రావడమే కాకుండా మంత్రి పదవి కూడా ఇంటికి వచ్చి తలుపుతడుతుందని ఆయన అనుచరులు భావిస్తారు. ఆయన ఉన్న పార్టీ అధికారంలోకి వస్తే చాలు తమ నేతకు మంత్రి పదవి గ్యారంటీ అని విశ్వసిస్తారు ఆయన అనుచరులు. బలమైన శెట్టిబలిజ సామాజికవర్గానికి చెందిన పితాని సత్యనారాయణకు నియోజకవర్గంలోనే కాదు జిల్లాలోనూ కీలక నేతగా పరిగణిస్తారు పితాని సత్యనారాయణ కు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మంత్రి పదవి దక్కింది. ఎన్నికలకు ముందు పార్టీలోకి వచ్చినా చంద్రబాబు పితానికి ఆలస్యంగానైనా మంత్రి పదవి ఇచ్చారు. బలమైన శెట్టి బలిజ సామాజిక వర్గం కావడం, ఆయన సామాజిక వర్గం ఐదారు శాసనసభ నియోజకవర్గాల్లో బలంగా ఉండటంతో ప్రతి పార్టీ ఆయన కోసం కళ్లు కాయలు కాచేలా ఎదురు చూస్తుంటుంది. పెనుగొండ, ఆచంట నుంచి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. రెండుసార్లు మంత్రి పదవిని దక్కించుకున్నారు. శెట్టి బలిజ సామాజికవర్గానికి చెందిన పితాని సత్యనారాయణ కాంగ్రెస్, టీడీపీ హయాంలో ఒక వెలుగు వెలిగారు. ఆయన తొలుత వైసీపీలో చేరాలనుకుని 2014లో ఆయన టీడీపీలో చేరి తిరిగి ఎన్నికయ్యారు. 2019 ఎన్నికల్లో జగన్ హవా ముందు ఆయన ఓటమి పాలయ్యారు. అయితే 2019 ఎన్నికల్లో ఆచంట నుంచి పోటీ చేసిన పితాని సత్యనారాయణ ఆ ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. ఐదేళ్ల పాటు పార్టీలోనే ఉంటూ జిల్లా వ్యాప్తంగా పార్టీని బలోపేతం చేయడం కోసం ప్రయత్నించారు. పితాని, ఆయన కుమారుడిపై కేసులు కూడా నమోదయ్యాయి. అయితే ఆయన నాడు పార్టీ మారతారన్న ప్రచారం జరిగినా తాను టీడీపీలోనే కొనసాగుతానని చెప్పి పితాని సత్యనారాయణ సైకిల్ పార్టీకి దన్నుగా నిలిచారు. అధికారంలోకి వస్తే తనకు మంత్రి పదవి గ్యారంటీ అని భావించారు. శెట్టి బలిజ సామాజికవర్గంలో తనను మించిన నేత లేరని ఆయన భావించారు. తనను కాదని మంత్రి పదవి ఎక్కడకు పోతుందన్న ధీమాలో ఉన్నారు. కానీ 2024లో ఆచంట నియోజకవర్గం నుంచి పితాని సత్యనారాయణ గెలిచారు. ఇటు కూటమి కూడా అధికారంలోకి వచ్చింది. కానీ మంత్రి పదవి మాత్రం దక్కలేదు. సీనియర్ నేతలను అందరినీ పక్కన పెట్టిన నేపథ్యంలో పితాని సత్యనారాయణను కూడా టీడీపీ అధినేత తన కేబినెట్ లో చోటు కల్పించలేదు. ఫలితంగా ఆయన తీవ్ర నిరాశకు గురయినట్లు తెలిసింది. గత కొద్ది రోజులుగా నియోజకవర్గానికే పరిమితమైన పితాని సత్యనారాయణ విజయవాడకు ముఖ్యమైన సమావేశాలకు కూడా రాలేదని చెబుతున్నారు. తాను మంత్రి పదవి ఊహించుకుంటే తనను సీనియర్ పేరిట సాకుగా చూపి యువకుడైన అదే సామాజికవర్గానికి చెందిన వాసంశెట్టి సుభాష్ కు ఇవ్వడంతో ఆయన తీవ్ర అసంతృప్తితో ఉన్నారని చెబుతున్నారు. కానీ ఇప్పుడు ఎవరినీ ఏమీ అనలేని పరిస్థితి. వెయిట్ చేయడం తప్ప. అంటూ ఆయన అనుచరులు నిట్టూరుస్తున్నారు.

కేయూ వర్శిటీ భూముల కబ్జా

వరంగల్, జూలై : వేలాదిమంది మేధావులను, సామాజిక వేత్తలను సమాజానికి అందించిన విద్యాలయం వరంగల్ కాకతీయ యూనివర్సిటీ. ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించి ఎంతోమందికి దేవాలయంగా మారింది కేయూ. కానీ, ఇప్పుడు వర్సిటీకి రక్షణ కరువైంది. నాటి పాలకుల నిర్లక్ష్యం, అధికారుల పట్టింపు లేనితనంతో యూనివర్సిటీ కోసం కేటాయించిన రూ.వేలాది కోట్ల విలువ చేసే సుమారు 200 ఎకరాల భూములు కబ్జాకు గురయ్యాయి. ఇంటి దొంగలతోడు, అక్రమార్కులు దర్జాగా భూమి కబ్జా చేస్తున్నా కాపాడే నాథుడే కరువయ్యాడని విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్న పరిస్థితి. యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం విద్యార్థులు, అధ్యాపకులు, మేధావులు అనేక ఉద్యమాలు చేసినా, గత ప్రభుత్వాలు పట్టించుకోకపోవడంతో కబ్జాదారులు రెచ్చిపోయారు. అయితే, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన తరువాత యూనివర్శిటీ భూముల పరిరక్షణ కోసం ప్రత్యేక దృష్టి పెట్టడంతో, కబ్జాకోరులు అందర్నీ తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారనే ఆరోపణలు తెరపైకి వచ్చాయి.కాకతీయ యూనివర్సిటీకి మొత్తం లస్కర్ సింగారం, కుమార్ పల్లి, పలివెల్పుల, శివనగర్ ప్రాంతాలలోని పలు సర్వే నెంబర్లలో మొత్తం 622 ఎకరాల 22 గంటల భూమి ఉండాలి. చాలావరకు కబ్జాలకు గురి కాగా, ప్రస్తుతం 400 ఎకరాల భూమి వరకే మిగిలిందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంకా ఆక్రమణలు కొనసాగుతుండడంపై ఆందోళన పడుతున్నారు. మూడు సంవత్సరాల క్రితం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ 13 మంది యునివర్సిటీ భూమి ఆక్రమించారని నిర్ధారించి వారికి నోటీసులు జారీ చేసింది. ఈ 13 మందిలో ముగ్గురు యూనివర్సిటీలో పని చేసే ఉద్యోగులే ఉన్నారు. కేయూ భూముల ఆక్రమణకు సంబంధించి విద్యార్థుల ఆందోళనతో దిగివచ్చిన అప్పటి వీసీ భూ సర్వే కమిటీ వేశారు. ఆ కమిటీలో కబ్జా ఆరోపణలు ఎదుర్కొంటున్న యునివర్సిటీ ఉద్యోగిని సభ్యునిగా చేయడం ఆశ్చర్యానికి గురి చేసింది. వర్సిటీ భూముల రక్షణపై అప్పటి వీసీకి ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థం చేసుకోవచ్చు. కబ్జా ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిని భూ సంరక్షణ కమిటీలో సభ్యునిగా నియమిచడంపై అనేక విమర్శలు వచ్చాయి. ఆందోళనలు జరిగాయి. చివరకు ఆరోపణలు ఎదుర్కొన్న వర్శిటీ ఉద్యోగిని కమిటీ నుంచి తప్పించారు. ఆ కమిటీ నివేదిక, అక్రమార్కుల చిట్టాను మాత్రం బయట పెట్టకపోవడం, భూమి రక్షణకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంపై విద్యార్థులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.కాకతీయ యూనివర్సిటీ భూమిలో గతంలో సీఆర్పీఎఫ్ బెటాలియన్‌కు స్థలం కేటాయించారు. అధికారుల అలసత్వం ఆసరాగా చేసుకుని బెటాలియన్ వారికి కేటాయియించిన స్థలం కంటే పది రెట్లు ముందుకు జరిగి కంచె వేశారు. ఇప్పుడు రేకులతో కాంపౌండ్ కట్టి భూమి వారి ఆధీనంలోకి తీసుకునేందుకు ప్రయత్నం సాగిస్తున్నారు. సీఆర్పీఎఫ్ బెటాలియన్ అధికారులు కంచె వేసిన రేకులతో కాంపౌండ్ నిర్మాణం చేస్తున్నా అడిగే నాథుడే లేకుండా పోయాడు.యూనివర్సిటీలోని వందలాది ఎకరాల భూమి ఆక్రమించుకున్న కబ్జాదారులు రిజిస్ట్రేషన్, ఇండ్ల నిర్మాణం అనుమతి కోసం నకిలీ సర్వే నెంబర్లు వేసి పర్మిషన్లు తెచ్చుకుంటున్నారు. ఇప్పటికే విచ్చలవిడిగా నిర్మాణాలు జరిగాయి. వర్సిటీ భూములు కాపాడాల్సిన అధికారులు పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేయడం మూలంగానే భూములు ఆక్రమణకు గురి అవుతున్నాయని విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మూడు సంవత్సరాల పాటు కాకతీయ యూనివర్సిటీకి వీసీగా పనిచేశారు తాటికొండ రమేష్. ఈయన హయాంలో సమయంలోనే ఆయన అనుచరులు సహా పలువురు కబ్జాదారులు రెచ్చిపోయి వర్సిటీ భూములు కబ్జా చేశారని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. గతంలో వేసిన హద్దులు, ఏర్పాటు చేసిన బోర్డులు దాటి అక్రమ నిర్మాణాలు చేపట్టారని అంటున్నారు.అనేక సంవత్సరాలుగా విద్యార్థులు చేస్తున్న ఆందోళనలు చూసి రాష్ట్రంలో కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ సర్కార్ యూనివర్సిటీ భూముల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించింది. చుట్టూ 10 కిలోమీటర్ల మేర ప్రహరీ నిర్మాణం కోసం రూ.10 కోట్ల నిధులు మంజూరు చేసింది. అయితే, అసలు చిక్కు ఇక్కడే మొదలైంది. యూనివర్సిటీ భూముల లెక్క తేల్చకుండా, హద్దులు నిర్ణయించకుండా ప్రహరీ నిర్మాణం చేస్తే నష్టం చేసి అక్రమార్కులకు లాభం చేసినట్టే అవుతుందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొందరు పెద్దలు భూముల లెక్క తేల్చకుండానే ప్రహరీ నిర్మాణం చేసి చేతులు దులుపుకుని కబ్జాలకు పాల్పడ్డ వారికి లాభం చేయాలనే ఉద్దేశంతో పని చేస్తున్నారా అనే అనుమానాలను లేవనెత్తుతున్నారు.

తెలంగాణ ప్రజల కన్నీళ్లను అగ్నిధారగా మలిచి నిజాం పాలన మీదికి ఎక్కుపెట్టిన మహాకవి దాశరథి కృష్ణమాచార్య

-నేడు ఆయన జయంతి



తెలంగాణ ప్రజల కన్నీళ్లను అగ్నిధారగా మలిచి నిజాం పాలన మీదికి ఎక్కుపెట్టిన మహాకవి దాశరథి కృష్ణమాచార్య ఆయన దాశరథిగా సుప్రసిద్ధుడు. పద్యాన్ని పదునైన ఆయుధంగా చేసుకొని తెలంగాణ విముక్తి కోసం ఉద్యమించిన దాశరథి ప్రాతఃస్మరణీయుడు. నా తెలంగాణ కోటి రతనాల వీణ అని గర్వంగా ప్రకటించి తెలంగాణ ఉద్యమానికీ ప్రేరణను అందించిన కవి దాశరథి.దాశరథి కృష్ణమాచార్య 1925 జూలై 22న వరంగల్ జిల్లా గూడూరు గ్రామంలో జన్మించాడు. ప్రస్తుతం ఈ గ్రామం ఖమ్మం జిల్లాలో ఉంది. బాల్యం ఖమ్మం జిల్లా మధిరలో గడిచింది. ఉర్దూలో మెట్రిక్యులేషను, భోపాల్ విశ్వవిద్యాలయం నుండి ఇంటర్మీడియెట్, ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ఇంగ్లీషు సాహిత్యంలో బిఏ చదివాడు. సంస్కృతం, ఆంగ్లం, ఉర్దూ భాషల్లో మంచి పండితుడు. చిన్నతనంలోనే పద్యం అల్లటంలో ప్రావీణ్యం సంపాదించాడు. హైదరాబాదు సంస్థానంలో నిజాం అరాచక ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమంలో పాలుపంచుకున్నాడు. ఉపాధ్యాయుడిగా, పంచాయితీ ఇన్స్పెక్టరుగా, ఆకాశవాణి ప్రయోక్తగా ఉద్యోగాలు చేసాడు. సాహిత్యంలో దాశరథి అనేక ప్రక్రియల్లో కృషి చేసాడు. కథలు, నాటికలు, సినిమా పాటలు, కవితలు రాసాడు. నిజాం పాలనలో రకరకాల హింసలనుభవిస్తున్న తెలంగాణాను చూసి చలించిపోయాడు. పీడిత ప్రజల గొంతుగా మారి నినదించాడు. రైతుదే తెలంగాణము రైతుదే.ముసలి నక్కకు రాచరికంబు దక్కునే అని గర్జించాడు. దగాకోరు బటాచోరు రజాకారు పోషకుడవు, దిగిపొమ్మని జగత్తంత నగారాలు కొడుతున్నది, దిగిపోవోయ్, తెగిపోవోయ్ అని నిజామును సూటిగా గద్దిస్తూ రచనలు చేసాడు.నిరంకుశ నిజాము పాలన గురించి.. ఓ నిజాము పిశాచమా, కానరాడు నిన్ను బోలిన రాజు మాకెన్నడేని తీగలను తెంపి అగ్నిలో దింపినావు నా తెలంగాణ కోటి రతనాల వీణ ఎముకల్ మసిచేసి పొలాలు దున్ని భోషాణములన్ నవాబునకు స్వర్ణము నింపిన రైతుదే తెలంగాణము రైతుదే.ఆంధ్రమహాసభలో చైతన్యవంతమైన పాత్ర నిర్వహించి నిజాం ప్రభుత్వం చేత జైలు శిక్ష అనుభవించాడు. నిజామాబాదులోని ఇందూరు కోటలో ఆయన్ని మరో 150 మందితో ఖైదు చేసి ఉంచింది నిజాము ప్రభుత్వం. ఆయనతోపాటు ఖైదులో వట్టికోట ఆళ్వారుస్వామి కూడా ఉన్నాడు. పళ్ళు తోముకోవడానికిచ్చే బొగ్గుతో జైలు గోడల మీద పద్యాలు రాసి దెబ్బలు తిన్నాడు. మంచి ఉపన్యాసకుడు. భావప్రేరిత ప్రసంగాలతో ఊరూరా సాంస్కృతిక చైతన్యం రగిలించాడు. ఆంధ్ర సారస్వత పరిషత్తు నిర్మాతల్లో ఒకడు. 1953లో తెలంగాణ రచయితల సంఘాన్ని స్థాపించి అధ్యక్షుడుగా జిల్లాల్లో సాహితీ చైతన్యాన్ని నిర్మించాడు. ఆంధ్రప్రదేశ్ ఆస్థాన కవిగా 1977 ఆగష్టు 15 నుండి 1983 వరకు పనిచేసాడు. రాష్ట్ర, కేంద్ర సాహిత్య అకాడమీ బహుమతులు గెల్చుకున్నాడు. అనేక సినిమాలకు గీతాలు రచించి అభిమానుల్ని సంపాదించుకున్నాడు. మిర్జాగాలిబ్ ఉర్దూ గజళ్ళను తెలుగులోకి గాలిబ్ గీతాలు పేర అనువదించాడు. తల్లి మీద, తల్లి తెలంగాణ మీద ఆయన రచించిన పద్యాలు ఇప్పటికీ ఎందరికో ఉత్తేజాన్ని కలిగిస్తున్నాయి. 1987 నవంబరు 5 న దాశరథి మరణించాడు. చిత్ర పరిశ్రమకు దాశరథి ఆగమనం'ఇద్దరు మిత్రులు' చిత్రం ద్వారా సుప్రసిద్ధ గేయ రచయిత చిత్రపరిశ్రమకు పరిచయం అయ్యారు. ఆయనే దాశరథి. ఈ పరిచయానికి పూర్వం దాశరథి తాను తెలుగులోకి అనువదించిన గాలీబ్ గేయాలను అక్కినేని నాగేశ్వరరావుకు అంకితం చేశారు. ఆ సభకు బూర్గుల రామకృష్ణారావుగారు అధ్యక్షత వహించారు. ఆ గేయ సంపుటిని మధుసూదనరావు చదివారు. ఆ శైలి ఆయనకు బాగా నచ్చింది. మీరు సినిమాలకు పాటలు వ్రాయకూడదా? అన్నారు మధుసూదనరావు. అందుకు సమాధానంగా "నాకు సంగీత పరిజ్ఞానం లేదు కదా ఎలా?" అన్నారు దాశరథి. "అదంతా మేం చూసుకుంటాం. మీరు వ్రాస్తారా ?" అన్నారు మధుసూదనరావు. ఒ.కె. అన్నారు దాశరథి. ఆ మర్నాడు మద్రాసు ప్రయాణమయ్యారు. తొలిసారిగా సంగీత దర్శకుడు ఎస్.రాజేశ్వరరావుతో మ్యూజిక్ సిట్టింగ్‌లో పాల్గొన్నారు దాశరథి. ట్యూన్‌కు రాస్తారా ? లేక మీరు రాస్తే నేను ట్యూన్ కట్టుకోవాలా? అనడిగారు రాజేశ్వరరావు. ట్యూన్‌కు రాయటమంటే ఏమిటి? ఆశ్చర్యంగా అడిగారు దాశరథి. అంటే 'నేను 'సరిగమలు' వ్రాసి ఇస్తే దాని ప్రకారం మీరు పదాలు వేయటం ఒక పద్ధతి. మీరు వ్రాస్తే దానికి నేను ట్యూన్ కట్టుకోవటం రెండవ పద్ధతి. ఈ రెంటిలో ఏది మీకు ఈజీ చెప్పండి'

బీజేపీ, బీఆర్ఎస్..ఎవరి వ్యూహాలు వారివి

హైదరాబాద్, జూలై: తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు హాట్ టాపిక్ బీఆర్ఎస్ భవిష్యత్ . ఆ పార్టీ బీజేపీతో టై అప్ కోసం చర్చలు జరుపుతోంది. కుదిరితే పొత్తు లేకపోతే విలీనం అన్నట్లుగా ఢిల్లీలో ఒక రౌండ్ చర్చలు ముగిశాయని ప్రచారం జరుగుతోంది. ఈ అంశంపై బీఆర్ఎస్ పార్టీ చీఫ్ కేసీఆర్ ను.. మజ్లిస్ చీఫ్ అసదుద్దీన్ ఓవైసీ కూడా ప్రశ్నంచారు. స్పందించాలని డిమాండ్ చేశారు. కానీ బీఆర్ఎస్ వైపు నుంచి ఎలాంటి స్పందనా రావడం లేదు. ఈ కారణంగా ఇవాళ కాకపోతే రేపైనా బీఆర్ఎస్ , బీజేపీ విలీనం లేదా పొత్తులు ఖాయమని నమ్ముతున్నారు. ఈ పరిణామం వల్ల బీజేపీ ఎంత లాభ పడుతుందన్న సంగతి పక్కన పెడితే.. అస్థిత్వానికే ముప్పు వచ్చే ప్రమాదమున్నా ఎందుకు బీఆర్ఎస్ తొందరపడుతోంది ? . ఎలాంటి ప్రయోజనాలను ఆశిస్తోంది ? అన్నది పెద్ద పజిల్ గా మారింది. ఢిల్లీ లిక్కర్ స్కాంలో కవిత అరెస్ట్ అయి నాలుగు నెలలు దాటింది. ఆమె తీహార్ జైల్లోనే ఉన్నారు. ఆమెను బయటకు తీసుకు రావడానికి కేసీఆర్ రాజకీయ వ్యూహాల పరంగా ప్రయత్నిస్తున్నారని అందుకే బీజేపీతో సంబంధాల దిశగా చర్చలు జరుగుతున్నాయని ఎక్కువ మంది చెప్పుకుంటున్నారు. అయితే ఒక్క బెయిల్ కోసం పార్టీని త్యాగం చేస్తారని ఊహించలేరు. కవితను ఇంకా ఎంతో కాలం జైల్లో పెట్టలేరని..న్యాయవర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇటీవల కేజ్రీవాల్ కు కూడా సుప్రీంకోర్టు ఈడీ కేసులో బెయిల్ మంజూరు చేసింది. అలాగే కవితకూ బెయిల్ వచ్చే అవకాశాలు ఉన్నాయి. కేసులో చార్జిషీట్ల పేరుతో ఇంత కాలం జైల్లో పెట్టలేరని ... అటూ ఇటూగా జైలు నుంచి వచ్చేస్తారని అనుకుంటున్నారు. మరి ఇలాంటి సమయంలో పార్టీని .. కేవలం కవిత కోసమే బీజేపీ తో పొత్తుల కోసం వెళ్తారని అనుకోవడం లేదు. కేసీఆర్ ఫామ్ హౌస్‌లో ఆ మధ్య కొంత మంది పార్టీ నేతల్ని కలిశారు. పార్టీ త్వరలో అధికారంలోకి వస్తుందని వారికి ధైర్యం చెప్పారు. అయితే చాలా మంది ఈ విషయంలో క్యాడర్ కు భరోసా ఇవ్వడనికి చెప్పారని అనుకున్నారు. కానీ కేసీఆర్ మాత్రం అలాంటి ప్లాన్ లో ఉన్నారని బీజేపీతో చర్చల గురించి బయటకు వచ్చిన తర్వాత క్లారిటీ వచ్చింది. బీజేపీతో అయితే పొత్తులు పెట్టుకుని లేకపోతే విలీనం చేసి అయినా సరే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలగొట్టి.. సంకీర్ణ ప్రభుత్వాన్ని అయినా ఏర్పాటు చేయాలన్న ఆలోచనలో కేసీఆర్ ఉన్నారని చెబుతున్నారు. అధికారికంగా బీఆర్ఎస్‌కు 38 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. బీజేపీకి ఎనిమిది మంది ఉన్నారు. ఈ రెండు పార్టీలు కలిసినా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేరు. కానీ కేసీఆర్.. అరవై మంది ఎమ్మెల్యేలను తీసుకుని వచ్చేందుకు సిద్ధంగా ఉన్నానని ఓ సీనియర్ నేత తనకు ఫోన్ చేశారని ఆయన గతంలో చెప్పారు. బీజేపీ తల్చుకుంటే ఆపరేషన్ కమల్ ప్రారంభిస్తే.. కాంగ్రెస్ ఎమ్మెల్యేల్ని ఆకర్షించడం పెద్ద పనేమీ కాదని ఎక్కువ మంది భావన. ఈ ఆలోచనలతోనే కేసీఆర్ బీజేపీతో కలిసిపోయేందుకు సిద్ధమయ్యారని అంటున్నారు. తర్వాత ఎన్నికల వరకూ ఉంటే.. సర్వైవ్ అవుతామా లేదా అన్నది చెప్పలేరు..కానీ ఇప్పుడు అధికారంలోకి పొత్తులు పెట్టుకుని అయినా వస్తే..చాలా సమస్యలు పరిష్కారం అవుతాయన్న ఆలోచనలో కేసీఆర్ ఉన్నారని అనుకోవచ్చు. కాంగ్రెస్ పార్టీ త్వరగానే కేసీఆర్ వ్యూహాన్ని పసిగట్టినట్లుగా ఉంది. చేతులు కాలేదాకా ఊరుకోవడం కన్నా వెంటనే ప్రభుత్వాన్ని కాపాడుకోవడం మంచిదన్న ఉద్దేశంతో రంగంలోకి దిగిపోయారు. ఇప్పటికే పది మంది ఎమ్మెల్యేలను చేర్చేసుకున్నారు. ఆ మేరకు బీఆర్ఎస్ బలం తగ్గిపోయింది. మరో పది మందికిపైగా కాంగ్రెస్ లో చేరుతారన్న ప్రచారమూ ఉంది. అంటే.. మొత్తంగా బీఆర్ఎస్ వైపు తగ్గిపోయే బలం కాంగ్రెస్ వైపు చేరుతోంది. నలభై మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలను ఆకర్షిస్తే తప్ప.. ప్రభు?తవాన్ని ఇబ్బంది పెట్టలేని పరిస్థితి వచ్చింది. అంటే కేసీఆర్ అంచనాలు తలకిందులు అయినట్లే. బీజేపీతో చర్చలను చూపించి.. కొంత మంది ఎమ్మెల్యేలను ఆపగలుగుతున్నారు కానీ.. ఆ విషయంపై స్పష్టత వస్తే మరికొంత మంది ఎమ్మెల్యేలు అదే బాట పడతారని అంచనా వేస్తున్నారు. మొత్తంగా కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలు ఒకప్పుడు ఆయనను అపర చాణక్యుడిగా అందరి ముందు నిలబెట్టేవి. కానీ ఇప్పుడు రివర్స్ అవుతున్న సూచనలు కనిపిస్తున్నాయి

నన్ను చంపుతామని బెదిరిస్తున్నారు

హైదరాబాద్, జూలై : ఫ్పుడూ వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూ తరచుగా వార్తలలో ఉంటారు అసదుద్దీన్ ఒవైసీ. ఈ సారి మరో సంచలన వ్యాఖ్యలు చేశారు ఎంఐఎం అధినేత.ఎవరో అజ్ఞాత వ్యక్తులు తనని చంపుతామని ఫోన్ కాల్స్ చేస్తున్నారని, బెదిరింపుల మెసేజ్ లు పెడుతున్నారని అంటున్నారు. గతంలోనూ ఒవైసీ చాల సందర్భాలతో తనపై హత్యా ప్రయత్నాలు జరగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేయడం గమనార్హం.బీజేపీ దేశవ్యాప్తంగా ముస్లింల మనోభావాలు దెబ్బతీస్తోందని ఆరోపిస్తున్నారు. అసోంలో సీఎం హిమంత బిశ్వ శర్మ బీజేపీకి తొత్తులా వ్యవహరిస్తున్నారని..తరతరాలుగా వస్తున్న ముస్లిం వివాహ చట్టం రద్దు చేయడమేమిటని ప్రశ్నించారు. పైగా అసోంలో ముస్లిం జనాభా పెరిగిందంటూ కీలక వ్యాఖ్యలు చేస్తున్నారని వాస్తవాలు కప్పిపుచ్చి ఎక్కవ చెబుతున్నారన్నారు. కేవలం 34 శాతమే ఉన్న ముస్లిం జనాభాను 40 శాతం కింద చూపిస్తున్నారని అన్నారు. కేంద్రం తెచ్చిన యూనిఫాం సివిల్ కోడ్ కుట్రపూరితమని..మోదీ ప్రభుత్వానికి ముస్లింలపై ఉన్న వ్యతిరేకత చూపిస్తోందని కీలక వ్యాఖ్యలు చేశారు. గతంలో తాను ఎన్నికల ప్రచారానికి యూపీ వెళ్లినప్పుడు తనపై దుండగులు తొపాకులతో కాల్పులు జరిపారని అన్నారు. ఆ కేసులో ఇంతవరకూ ఎలాంటి పురోగతి లేదని..యూపీ ప్రభుత్వం ఆ సంఘటనను చాలా తేలికగా తీసుకుందని ఆరోపించారు. మోదీ ప్రభుత్వం వచ్చాక ముస్లింల మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని అన్నారుకనీసం ముస్లిం పెద్దల సలహాలు, సూచనలు తీసుకోకుండా ఏక పక్షంగా చట్టాలను రద్దు చేయడం భావ్యం కాదని అన్నారు.తాను కేవలం ముస్లింల పక్షానే కాదు దేశ వ్యాప్తంగా బలహీన వర్గాలు, దళితుల పక్షాన మాట్లాటుతున్నానని అంటున్నారు. బీజేపీ ప్రభుత్వం ఉన్న రాష్ట్రాలలో ముస్లింలను బలవంతంగా అణగదొక్కుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు అసదుద్దీన్. దేశంలో మైనారిటీలను చిన్నచూపు చూస్తున్న ఏ ప్రభుత్వం కూడా మనుగడ సాధించలేదని అన్నారు. తాను ముస్లింల గొంతుకై వారి తరపున ప్రశ్నిస్తున్నందుకే బెదిరింపులు వస్తున్నాయని..దీని వెనుక ఎవరు ఉన్నారో, ఏ శక్తులు ఉన్నాయో త్వరలోనే తెలుస్తుందని అన్నారు. దేశవ్యాప్తంగా ప్రతి ఎన్నికలలో ఎంఐఎం పార్టీ ఎదుగుతోందని..పార్లమెంట్ లో స్థానాలు పెంచుకుంటున్నామని అన్నారు. తమ ఎదుగుదల చూసి ఓర్వలేక కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న బీజేపీకి వచ్చే ఎన్నికలలో ఓటమి తప్పదని అన్నారు. కొన్ని హిందూ టెర్రరిస్ట్ సంస్థలే తనను బెదిరిస్తున్నాయని త్వరలోనే వాళ్ల గుట్టు బయటపడుతుందని అసదుద్దీన్ అన్నారు

నిరుద్యోగులకు 6 నుంచి 10 వేలు

ముంబై, జూలై : మహారాష్ట్రలోని ఏక్ నాథ్ శిండే ప్రభుత్వం సంచలన పథకాన్ని ప్రకటించింది. డిగ్రీ పూర్తి చేసిన నిరుద్యోగులకు భారీ నిరుద్యోగ భృతిని ప్రకటించింది. ఈ పథకంలో భాగంగా 12వ తరగతి పాసైన వారికి నెలకు రూ.6 వేల భృతిని ప్రభుత్వం అందించనుంది. డిప్లొమా పూర్తి చేసిన వారికి నెలకు రూ.8 వేలు లభించనుంది. ఏదైనా డిగ్రీ పూర్తి చేసిన వారికి అత్యధికంగా నెలకు రూ.10 వేలు ప్రభుత్వం ఇవ్వనుంది. విద్యార్థులు తమ చదువు పూర్తి చేసుకొని ఉద్యోగం సాధించేవరకూ అండగా ఉండే ఉద్దేశంతో ఈ ఆర్థిక సాయం ప్రకటించినట్లుగా ముఖ్యమంత్రి ఏక్ నాథ్ షించే వెల్లడించారు. తొలి ఏకాదశి సందర్భంగా పండరిపూర్‌లో ముఖ్యమంత్రి ఈ పథకాన్ని ప్రకటించారు.ఈ భారీ పథకాన్ని మహారాష్ట్ర ప్రభుత్వం వ్యూహాత్మకంగానే ఈ సమయంలో ప్రకటించింది. మరికొద్ది నెలల్లో మహారాష్ట్ర శాసనసభకు ఎన్నికలు జరగనున్నాయి. అందులో నిలదొక్కుకోవడం కోసమే ఏక్ నాథ్ షిండే ప్రభుత్వం ఈ పథకాన్ని ఇప్పుడు తెచ్చిందని చెబుతున్నారు. ఈ పథకం అమలు చేస్తే ప్రభుత్వంపై ఏకంగా రూ.5,500 కోట్ల భారం పడనుంది. ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే ఈ పథకాన్ని ప్రకటిస్తూ.. 'లాడ్లీ బెహన్ యోజన' పథకం గురించి కూడా ప్రస్తావించారు. మహిళల కోసం ఈ పథకాన్ని ప్రారంభించామని తెలిపారు. త్వరలోనే నెలకు రూ.1500 మా అక్కాచెల్లెళ్ల ఖాతాలో జమ చేస్తామని అన్నారు. ఈ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం జూలై 1, 2024 నుండి అమలు చేస్తామని చెప్పారు. అందుకే, అన్నదమ్ముల కోసం కూడా కొత్త పథకాన్ని మొదలుపెట్టినట్లు చెప్పారు.లబ్ధిదారుల ఎంపిక కూడా ఇలా ఉంటుందని సీఎం చెప్పారు. చదువు పూర్తయిన యువకుడు ఏడాదిపాటు పరిశ్రమ లేదా పరిశ్రమయేతర కంపెనీలో అప్రెంటిస్ చేయాల్సి ఉంటుంది. ఆ తర్వాత అక్కడ వర్క్ ఎక్స్ పీరియన్స్ సంపాదించి, ఆ అనుభవంతో ఉద్యోగం కూడా సంపాదించుకోవచ్చు. ఒక విధంగా ఈ పథకం ద్వారా స్కిల్ కలిగిన మానవవనరులను సృష్టిస్తున్నట్లు ఏక్ నాథ్ షిండే చెప్పారు. రాష్ట్రంతో పాటు దేశంలోని పరిశ్రమలకు నైపుణ్యం కలిగిన యువతను అందించబోతున్నామని అన్నారు.

క్రాస్ రోడ్ లో గంగుల

కరీంనగర్, జూలై : ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మాజీ మంత్రి గంగుల కమలాకర్ రాజకీయ భవిష్యత్‌పై ఆసక్తికర చర్చ జరుగుతోంది. జిల్లాలో బలమైన బీసీ నేత గంగుల. బీసీ వర్గాలలో మంచి పట్టున్న లీడర్‌గా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, కేటీఆర్ దగ్గర గుర్తింపు తెచ్చుకున్నారు గంగుల. ఆ ఇద్దరికి నమ్మిన బంటుగా బీఆర్ఎస్ ప్రభుత్వంలో చక్రం తిప్పారు. గంగులకు ఏ పని అప్పగించినా, దాన్ని విజయవంతం చేయడానికి కష్టపడి పనిచేస్తారని కూడా చెబుతుంటారు. అలా అధినేత నమ్మకాన్ని చూరగొన్న గంగుల.. ప్రస్తుతం పార్టీ అధినాయకత్వానికి అంటీ ముట్టనట్లు వ్యవహరిస్తున్నారు. జిల్లాలోనూ పార్టీతో పెద్దగా సంబంధం లేదన్నట్లే వ్యవహరిస్తున్నారు.మాజీ సీఎం కేసీఆర్‌కు కరీంనగర్ జిల్లా అంటే ప్రత్యేక సెంటిమెంట్‌గా చెబుతారు. అలాంటి జిల్లాలో గంగులకు పెద్దరికం అప్పగిస్తే.. ఇప్పుడు పార్టీ కష్టకాలంలో ఆయన ఉలుకూ పలుకూ లేకుండా గడపడమే చర్చనీయాంశమవుతోంది. ఉమ్మడి జిల్లాకు చెందిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీని వీడుతున్నా? స్పందించకుండా సైలెంట్‌గానే ఉంటున్న గంగుల తీరు పలు సందేహాలకు తావిస్తోందిఎప్పుడూ హాట్‌హాట్ కామెంట్లు చేసే గంగుల ఇప్పుడు మౌనాన్ని ఆశ్రయించడం? ఆయన అనుచరులు కూడా అర్థం చేసుకోలేకపోతున్నారు. వాస్తవానికి గంగుల పార్టీ మారతారని చాలా రోజుల క్రితమే ఊహాగానాలు మొదలయ్యాయి. నెక్ట్స్ గంగులే అంటూ దాదాపు నెల రోజులుగా ఆయన పేరు ప్రచారంలో ఉంది. కానీ, తాను పార్టీని వీడుతానని గానీ, వీడనని గాని ఆయన స్పందించలేదు. తొలినాళ్లలో అధినేత కేసీఆర్‌ను కలిసిన గంగుల.. ఆ తర్వాత సైలెంట్ అయిపోయారు. ఆయన పేరు అలా ప్రచారంలో ఉండగానే.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వరుసగా రోజుకొకరు చొప్పున కాంగ్రెస్‌లో చేరుతున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి ఎవరూ ఊహించని విధంగా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కాంగ్రెస్‌లో చేరారు. సంజయ్ పార్టీని వీడటంపై జిల్లాలోని కీలక నేతలంతా తప్పుపట్టారు. ఎమ్మెల్యేపై తీవ్ర విమర్శలు చేశారు. అప్పుడు కూడా పెదవి విప్పలేదు గంగులు.బీఆర్ఎస్ సీనియర్ నేతల్లో ఒకరైన గంగుల? అధికారం కోల్పోయాక? పార్టీతో అంటీ ముట్టనట్లే వ్యవహరిస్తుండటం చర్చకు దారితీస్తోంది. బీఆర్ఎస్ ముఖ్యనేతలు అంతా ప్రభుత్వంపై ఏదో రూపంలో పోరాడుతుంటే.. గంగుల మాత్రం గప్‌చుప్‌గానే ఉంటున్నారు. దీనికి కారణం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో గంగులకు ఉన్న పరిచయాలేనా? అనే అనుమానాలూ వ్యక్తమవుతున్నాయి. సీఎం రేవంత్‌రెడ్డి, మాజీ మంత్రి గంగుల టీడీపీలో కలిసి పనిచేశారు. అప్పటి నుంచి వీరిద్దరి మధ్య మంచి సంబంధాలే ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ కారణంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై విమర్శలు చేయడానికి గంగుల వెనకడుగు వేస్తున్నారనే ప్రచారం కూడా ఉంది.ఈ పరిస్థితుల్లో గంగుల అంతరంగం ఏంటో అర్థం చేసుకోలేక బీఆర్ఎస్ క్యాడర్ తర్జనభర్జన పడుతోంది. ఇటు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తోనూ? అటు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితోనూ సత్సంబంధాలు కోరుకుంటున్న గంగుల? సైలెంట్‌గా ఉండటమే మేలనుకుంటున్నారా?

త్యాగానికి వైరాగ్యమే సాధనం

ముముక్షువులకు వారి యోగ్యతకు దగినట్లుగా భగవంతుని పరోక్ష జ్ఞానం కలుగుటకు ప్రధాన సాధనం భక్తియేయని భాగవతమే సాక్షీభూతంగా నిలిచింది.భాగవతంలో విదురుని పాత్ర త్యాగానికి ప్రతీక. విదురుడు కృష్ణభక్తుడు. వాసుదేవ నామాన్ని నిరంతరం స్మరించి, జపించి తరించినవాడు. కురువంశంలో జనించి సోద రుడైన ధృతరాష్ట్రునకు నీతిబోధగావిస్తూ, ధర్మమార్గాన్ని ప్రవచిస్తూ సన్మార్గం, సత్య సంధతల విశిష్టతను పలురకాలుగా తెలిపినాడు. సకల సంపదలతో తులతూగే అర్హత లున్ననూ, అన్నిటినీ తూలనాడి షడ్గుణైశ్వర్య పరిపూర్ణుడైన కృష్ణపరమాత్మను నమ్మి కొలిచి దైవానుగ్రహపాత్రుడైనాడు. తనను విపరీతంగా నిందించి తూలనాడిన రారాజు దుర్యోధనుని పలుకులకు వ్యధ నొందిననూ వాసుదేవ్ణని స్మరణలో వాటిని పరిగణనలోనికి తీసికొనలేదు భక్తుడైన విదురుడు. దాసీపుత్రుడని నిందించినా చిరునవ్వుతో స్వీకరించాడు. ఐశ్వర్యంలో ఓలలాడవలసిన వాడైననూ విదురుడు కృష్ణపక్షం వహించాడు. దోష స్వరూపుల పలుకులను పెడచెవిన బెట్టినాడు. అన్నిటినీ త్యజించి ధృతరాష్ట్రుడు వారించినా వినక తీర్థయాత్రలకు పయనమైనాడు. తనకు వాసుదేవ్ణని కృపచాల న్నాడు. ఎవరి దయాదాక్షిణ్యాలతో తనకు పనిలేదన్నాడు. అమంగళకరమైన వానిని వదలినాడు. అన్నిటినీ త్యజించినాడు. శ్లోఎఎ త్యజేదేకం కులస్యార్థే-గ్రామస్యార్థే కులం త్యజేత్ గ్రామం జనపదం స్యార్థే-ఆత్మార్థం పృథివీం త్యజేత్ఎఎ అని ధర్మశాస్త్రం. న్యాయం. విదురుడు సత్పురుషులు గోరదగిన శీలము గలవాడు. త్యాగానికి ప్రతిరూపం. కురువైభవాన్ని, కురుసభను వదలి వచ్చునపుడు మాయయెంతటిదని మాయనే జరిగిన సన్నివేశమునకు హేతువ్ణగా దలచినవాడై వెడలగొట్ట బడుటకు ముందు విదురుడు తానే వచ్చినాడు. అన్నిటినీ వదలు వేళ ధనుస్సును వాకిటనే బెట్టిపోయినాడు. కౌరవ్ణలు ఎలాగైననూ మరణింతురు. ఇక ఈ ధనువ్ణతో నాకేమి పనియని భవిష్యద్దర్శనము చేసినాడు. సర్వమునూ, సర్వులనూ త్యజించి తీర్థయాత్రకు పయనమైనాడు. ఏకాకిగా పయనమై హరికి సంతోషము కలిగించు వ్రతమునాచరిస్తూ, వల్కలాజినములు ధరించి యాత్మజనులచే గుర్తింపరానివాడై అవధూతగా మారినాడు. సరస్వతీ దేవి తీరం చేరినాడు. విష్ణు సంబంధమైన క్షేత్రములను జూచినాడు. చక్రాంకితములైన మందిరములను గాంచి కృష్ణుని స్మరణలోనికి తెచ్చుకొనినాడు. నిజమైన భక్తుడు భగవంతునే తోడుగా ఎదలో నిలుపుకొనును. భగవంతునకు సంబంధించిన బంధువ్ణలనే కలిసికొనుటకు ఉవ్విళ్లూరుచుండును. కృష్ణ ద్వేషులను గడ్డిపోచతో సమంగా భావించాడు. దోష స్వరూపులను వదలి, వారిచే తిరస్కరింపబడినపుడు ఆత్మపరిశీలనం చేసుకుని దైవాన్నే తనవానిగా చేసుకుని మసలే వానికి ఏ కష్టములు రావ్ణ. దరిజేరగా చేసుకుని మసలే వానికి ఏ కష్టములు రావ్ణ. దరిజేరలేవని భావించిన విదురుడు ధనాదుల న్నిటిని వదలి వైరాగ్య భావనతో గృహము నుండి బయటకు వచ్చుట వాసుదేవ్ణని లీలా విశేషంగా భావించినాడు. రాగభావన వదలి వైరాగ్యాన్నే పొందినాడు. త్యాగ బుద్ధితో మనసును వాసుదేవ ముఖంగా మళ్లించినాడు. తిరస్కారమును వాసుదేవ పురస్కారంగా భావించినాడు. కౌరవ్ణలొనర్చిన పుణ్యముతోనే విదురుడు వారికి లభించినాడు. ఈ విషయాన్ని రారాజు అయిన దుర్యోధనుడు గ్రహింపలేకపోయిన దాసీసుతునిగా నిందించినాడు విదురుని. పుణ్యమును సంపాదించుకోవాలనే కోరికతో సర్వమునూ త్యజించి వాసుదేవ స్మరణతో త్యాగమునకు వైరాగ్యమే పరమమైన ప్రథమ సాధనంగా భావించిన పుణ్యాత్ముడు, మహాభక్తుడు విదురుడు. నీతిశాస్త్ర నిపుణుడు, ఆశయాచరణాత్మక శీలి, వినయశీలి, భక్తికి చిహ్నం. శోచనీయమైన ధృతరాష్ట్రుని జీవన సామ్రాజ్యంలో ఇమడలేక శ్రీహరియనుగ్రహంతో సంతుష్టుడై ధర్మపరుడై మహాత్యాగిగా వైరాగ్యపథంలో పయనించి తన జన్మను వాసుదేవ భక్తిలోలయింప చేసుకొన్న ధన్యజీవి, త్యాగశీలి విదుర మహాశయుడు. భాగవతుడు. "త్యాగే నేకైవ అమృత త్వమానసుః

మృగాళ్ల ఆగడాలు ఇంకెన్నాళ్లు?

సిగ్గు..సిగ్గు..మనదేశం గురించి చెప్పుకోవాలంటే సిగ్గుతో తలదించుకునే పరిస్థితి. పసిమొగ్గల నుంచి కాటికి కాలుచాపుకున్న వృద్ధమహిళలపై లైంగిక వేధింపులు. సుప్రీంకోర్టు దీనిపై తీవ్రమైన విచారాన్ని వ్యక్తం చేసింది. మానవహక్కుల కమిషన్లు సుమోటాగా కేసులను స్వీకరించి, విచారిస్తున్నాయి అంటే వారెంత కలత చెందుతున్నారో అర్థం చేసుకోవచ్చు. మహిళల్ని గౌరవించడం భారతీయ సాంప్రదా యం. మరిప్పుడు? మహిళల్ని, బాలికల్ని వేధించ డమే మా సంస్కృతి, సంప్రదాయం అనే భావన ప్రపంచదేశాలకు పాకుతున్నది. భారతీయ నాగరికత, సంప్రదాయం, కుటుంబ విధానం ఇతర దేశాలకు ఆదర్శం. కానీ బీహార్‌లోని ముజఫర్ పూర్‌లో జరిగిన దారుణం ఎంత చెప్పుకున్నా తక్కువే. పేదరి కం, ఉన్నత చదువులు చదవాలనే ఆశతో ఆశ్రమంలో నివసి స్తున్న బాలికలపై జరిగిన దారుణం మనసున్నవారిని కలచివేస్తున్న సంఘటన. ఇది మరువకముందే ఉత్తరప్రదేశ్‌లో డియోరియాలోని ఆశ్రమంలో బాలికల అదృశ్యం, వెట్టిచాకిరీపనులతో అక్కడి బాలికల పరిస్థితి అగమ్యగోచరం. ఆశ్రమంలో బాలికలను కాపాడాల్సిన బాధ్యతగల సిబ్బందే వారిపై అఘాయిత్యాలకు పాల్పడితే, ఇక వారు ఎవరికి చెప్పుకోవాలి? మన వ్యవస్థ అసలు ఎటు పయనిస్తున్నది? విద్యాశాతం పెరుగుతున్నకొద్ది సభ్యత, సంస్కారం పెంచుకోవాల్సిన మనం నాగరికత ముసుగులో ఆకృత్యాలకు పాల్పడం ఎంతవరకు సమంజసం? అంతేకాదు భారత ప్రజా సమాజంలో మార్పు ఒక సవాల్‌గా మారింది. ఇది నిరంతరం కొనసాగుతూనే ఉంది. సామాజిక జీవనంపై ప్రభావం చూపె శాస్త్ర సాంకేతిక రంగాలలోని మార్పులను కూడా మానవ విలువలు తీవ్రమైన వేగంతో ఉండే సామాజిక సాంస్కృతి మార్పు చాలా మందకొడిగా సాగుతున్నవి. మానవ విలువలు తీవ్రమైన వేగంతో ఉంటే మానవ విలువలు ధ్వంసం అయి వినియోగ సంస్కృతి విర్ర వీగిసస్తూ ప్రజల వైఖరిలో దుష్ప్రభావం అవాంఛనీయమైన మార్పులు, టీవీలలో వస్తున్న నేరప్రభావం చూపే సీరియల్స్ కుటుంబ విలువలను ధ్వంసం చేసి స్త్రీలను లైంగిక వస్తువుగా చూపే పరిస్థితి పెచ్చుమీరడం వలన మహిళల పరిస్థితి మరింత హాని కరంగా మారింది. స్మార్ట్ ఫోన్‌లకు అనుసంధానంగా వస్తున్న వాట్సాప్, ఫేస్‌బుక్, ట్విట్టర్స్, ఇన్‌స్ట్రాగాం, బ్లూటూత్ లాంటి సోషల్ మీడియాల ద్వారా నూటికి 70 శాతం ఆశ్లీలత దృశ్యాలు దర్శనమిస్తున్నాయి. శృంగారపర మైన దృశ్యాలు (మిక్సింగ్) చేసి సంబంధించిన బాలికలకు చూపించి లొంగ దీసుకొని బ్లాక్‌మెయిల్ చేస్తూ సైబర్ నేరాలకు పాల్పడుతున్నారు. పరువు పోతుందని బయట పడకుండా ధన నష్టాన్ని కోల్పోయి దిగులుతో కుంగిపోతు న్నారు. మరికొందరైతే ఆత్మహత్యలు కూడా చేసుకుంటు న్నారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాదిమంది బాలికలు, స్త్రీలు పేద మధ్య తరగతికి చెందిన అనేకమంది పెద్ద, చిన్న పరిశ్రమలులో, ఫ్యాక్టరీలలో షాపింగ్‌మాల్స్‌లలో వివిధ రకాల వాణిజ్య వ్యాపార సంస్థలలో, మార్కెటింగ్ ఏజెన్సీ లలో, వ్యవసాయ కూలీలుగా పనిచేస్తున్నారు. పని ప్రదేశా లలో స్త్రీలపై ఎక్కువగా దాడులు జరుగుతున్నాయి. లైంగిక వేదింపులు వారు జీవించే హక్కు, స్వేచ్ఛతో పాటు సమానత్వపు హక్కులు కూడా కాలరాస్తున్నాయి. మహిళలపై దాడుల వలన రక్షణ లేక స్త్రీలు పనిచేయుడానికి నిరుత్సా హపడుతున్నారు. ప్రభుత్వ కార్యాలయాలలో సాంఘిక రం గాలలో స్త్రీలు శ్రామిక శక్తులుగా చేరుతూ ఉండటం వలన వీరిపై లైంగిక వేదింపులు ఎక్కువైనాయి. మరోపక్క కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలలో పనిచేసే మహిళా ఉద్యోగులపై కూడా లైంగిక దాడులు జరుగుతున్నాయి. వీరు కుటుంబ సభ్యులు కారు తాత్కాలికంగా గాని, శాశ్వతంగా గాని, నియమిత కాలానికి గాని, రోజువారిగాని, పూర్తి కాలంగాని ఏజెన్సీ ద్వారా గాని, కాంట్రాక్ట్ పద్దతిలో గాని, డబ్బురూపేగా గాని మరో విధంగా ప్రతిఫలం పొంది జీవనం సాగించేవారె! వీరిపై జరుగుతున్న లైంగిక దాడులు వెలుగులోకి రాని సంఘటనలు ఎన్నో ఉన్నాయి. భారత రాజ్యాంగంలోని 14 : 15 ప్రకారం ఉన్న ప్రాథమికహక్కు ప్రకారం స్త్రీలకు గల సమాన హక్కులు. లైంగిక వేదింపులు అతిక్రమిస్తున్నాయి. రాజ్యాంగపు 21 వ ప్రకారం ప్రసాదించిన జీవించేహక్కును, గౌరవపదంగా బతికేహక్కును, లైంగిక వేదింపులు లేని రక్షణ వాతావరణంలో ప్రవృత్తినైనా చేబట్టడానికి, ఏ ఉద్యోగమైనా చేయడానికి ఉన్న హక్కులను కూడా ఈ లైంగిక వేధింపులు కాలరాస్తున్నాయి. స్త్రీలపై అన్ని రకాల వివక్ష నిర్మూలన సమ్మేళనా సమావేసంతో సహ స్త్రీలపై లైంగిక వేదింపుల నుండి రక్షణ కల్పించడం, పని ప్రదేశాలలో గౌరవ పదంగా పనిచేసుకొనే వీలుండె హక్కు విశ్వవ్యాప్తి మానవహక్కుగా గుర్తించబడింది. దీనిని భారతప్రభుత్వం 1993 సంవత్సరం జులై 25 న ఆమోదించింది. పని ప్రదేశాలలో స్త్రీలకు లైంగిక వేదింపుల నుండి రక్షణ కల్పించుటకు పని ప్రదేశాలలో స్త్రీలపై లైంగిక వేదింపుల నిషేద చట్టం 2013 ను ప్రవేశపెట్టి నిబంధనలు తయారుచేసి అమలు చేసి సంకల్పించడమైంది. ఇది భారతదేశ మొత్తం వర్తిస్తుంది. లైంగిక వేదింపులపై ఫిర్యాదు : ఏ బాధిత స్త్రీ అయిన లైంగిక వేదింపులపై ఫిర్యాదును లిఖిత పూర్వకంగా రాసి పని ప్రదేశాలలో అంతర్గత ఫిర్యాదుల కమిటీ ఏర్పడి ఉన్నట్లయితే వారికి అంతర్గత ఫిర్యాదుల కమిటీ ఏర్పడగపోతే స్థానిక కమిటీకి గాని ఇవ్వవచ్చు. సంఘటన జరిగిన 3 నెలల లోపు గాని, ఒకవేళ వేదింపుల సంఘటన వరసగా జరుగుతున్నట్లయితే చివరి సంఘటన జరిగిన తేదీ నుండి మూడు నెలలలోపు గాని లిఖిత పూర్వకంగా అందజేయవచ్చు. ఫిర్యాదు లిఖిత పూర్వకంగా ఇవ్వలేని పరిస్థితిలో అంతర్గత కమిటీలోని ప్రిసైండింగ్ అధికారిగాని, ఏ ఒక్క సభ్యుడుగాని ఆ మహిళ లిఖిత పూర్వకంగా ఫిర్యాదు అందజేయడానికి హేతుబద్దమైన అన్ని రకముల సహాయాన్ని అందించాలి. అంతే కాకుండా సందర్భాన్ని బట్టి అంతర్గత కమిటీకి గాని లేదా స్థానిక కమిటీకి గాని సదరు మహిళ నిర్ధేశిత సమయంలో ఫిర్యాదును దాఖలు చేసేందుకు వీలుకాని పరిస్థితులు ఉన్నట్లు నమ్మకం కుదిరితే అందుకు గల కారణాలు లిఖిత పూర్వకంగా నమోదు చేసి, ఫిర్యాదు చేయడానికి ఉన్న కాలపరిమితిని మూడు నెలలకు మించకుండా పొడిగించవచ్చు. బాధిత స్త్రీ తనకు గల మానసిక శారీరక అసహాయత వల్ల గాని, లేదా మరణించడం వంటి ఇతర కారణాలవలన గాని స్వయంగా ఫిర్యాదును దాఖలు చెయ్యడానికి వీలులేని పరిస్థితి ఉన్నప్పుడు ఆమెకు గల చట్ట బద్దత వారసులు లేదా నిర్దేసించిన అటువంటి ఇతర వ్యక్తి ఈ సెక్షన్ కింద ఫిర్యాదు దాఖలు చేయవచ్చు.

షేక్‌హ్యాండ్ అంటే?

ఆంగ్లభాషలో షేక్‌హ్యాండ్‌గా పిలిచే కరచాలనం వెనుక ఇంతటి ప్రాముఖ్యం ఉందా అంటే?ఉందనే అంటున్నారు అమెరికాకు చెందిన ఒక శాస్త్రవేత్త. అమెరికా దేశానికి చెందిన బర్డ్‌విష్టల్ అనే పరిశోధకుడు బాడీ లాంగ్వేజ్ అనే అంశంపై చేసిన పరిశోధనల్లో అనేక విషయాలు వెలికితీశాడు. ఎట్టకేలకు 1940లో ఈ బాడీ లాంగ్వేజ్‌కు అర్థాన్ని తీసుకొచ్చాడు. ప్రస్తుత స్పీడ్‌యుగంలో ప్రతి ఒక్కరూ బాడీ లాంగ్వేజ్‌ను అనుకరిస్తున్నారంటే అతిశయోక్తి లేదు. ఆత్మీయత ప్రదర్శన బీ చేతితో భుజాన్ని తడితే అది ఆప్యాయతను సూచిస్తోంది. బీ షేక్‌హ్యాండ్ చేస్తూ ఎదుటి వ్యక్తి మోచేతిని పట్టుకుంటే ఆప్యాయతను ఎక్కువ పంచినట్టవ్ణతుంది. బీ మన రెండు చేతులతో అవతలి వ్యక్తి చేతిని పట్టుకుంటే బాడీ లాంగ్వేజ్ ప్రకారం అతనిపై మనకున్న ఆప్యాయత ప్రేమాభిమానాలను తెలియజేస్తుంది. బీ ఎదుటి వ్యక్తి భుజం చుట్టూ చేయి చేస్తే సంతోష పూర్వక ఆప్యాయతలను ప్రదర్శించినవారమవ్ణతాం. నిర్లిప్తత: అరచేతిని అంటీ అంటనట్టుగా కరచాలనం చేయడమంటే అవతలి వ్యక్తిపై నిర్లిప్తతను కనబరిచే అర్థం వస్తుంది. మానసిక స్థితి: తడిచేతులతో అవతలి వ్యక్తితో కరచాలనం చేయడమంటే మన మానసిక స్థితి సరిగా లేని అర్థాన్ని సూచిస్తుంది. అహం: తన అరచేతిని నేలవైపునకు ఉంచి ఒక వ్యక్తి కరచాలనం చేస్తున్నాడంటే? అతడిలో అహం ఉందన్న అర్థాన్ని సూచిస్తోంది. తక్కువస్థాయి: తన అరచేతిని పై వైపునకు తిప్పి కరచాలనం చేశాడంటే ఎదుటి వ్యక్తి కంటే తక్కువ స్థాయిలో ఉన్నట్టుగా లోలోన కుమిలిపోతున్నాడనే అర్థాన్ని సూచిస్తుంది. ఒకేస్థాయి: 'నువ్వా నేనా అనే అర్థం వచ్చేలా ఒకేస్థాయి గల ఇరువ్ణరి వ్యక్తులు చేసుకునే కరచాలనం ప్రత్యేకంగా ఉంటుంది. కరచాలన ప్రారంభంలోనే ఇరువ్ణరూ తమ ఆధిక్యతలను ప్రదర్శించటానికి ఆరాటపడతారు.

మాటల్లో కమ్మదనం

కొందరి పలకరింపులో మనసు పులకాంకితవవుతుంది. అంతటి మాధుర్యం ఉంటుంది వారి పలకరింప్ణలో కొందరికి అసలు పలకరించటవే రాదు. మరికొందరి విషయానికొస్తే వారసలు పలకరించనే పలకరించరు. మీ పలంకరింపులో పెద్ద చిన్న, పేద గొప్ప తారతమ్యం ఉండకూడదు. మీ పలకరింప్ణకు అందాన్ని, ఎదుటి మనిషి మనసుకు ఆనందాన్ని తెచ్చేది.. పలకరించే తరుణంలో మీ పెదవ్ణలపై మిలమిల మెరిసే మీ చిరునవ్వు. పరిచితులు ఎదురయినా సరే వారిని పలకరిస్తే మనకేమి ఒరుగుతుంది, మనకేంటి లాభం అన్న ఆలోచనతో చూసి చూడనట్లు తలవంచుకు పోతారు కొందరు. గుడ్ మార్నింగ్ సార్ అనో.. బాగున్నారా అనో.. నమస్కారం అనో ఎదుటివ్యక్తిని నవ్వుతూ పలకరిస్తే ఆ పలకరింప్ణలో ఆప్యాయత నిండి ఉంటే.. ఆ పలకరింప్ణ ఎదుటివారి హృదయాలపై సుమసౌరభాల విరిజల్లు కురిపిస్తుంది. అంతో ఇంతో పరిచయం ఉన్న వ్యక్తి కన్పిస్తే .. వారు మిమ్మల్ని పలకరించాలనుకోకుండా మీరే చిరునవ్వుతో వారిని పలకరించండి. కుశల ప్రశ్నలు వేయండి అవసరం అనిపిస్తే యోగక్షేమాలు కూడా విచారించండి. మనుషుల నడుమ మానవసంబంధాలకు అతి ప్రధానమైన వారధి మాటలు. ఎంతగా నేర్చుకున్న ఇంకా నేర్చుకోవలసిన కళ.. మాట్లాడటం కొందరు మాట్లాడుతుంటే ఎంతసేప్ణ మాట్లాడినా ఇంకా ఇంకా వినాలనిపిస్తుంది. మరికొందరు మాట్లాడుతుంటే అబ్బా..! సొద భరించలేకపోతున్నాం అంటారు. ఎప్పుడూ మంచినే మాట్లాడండి. మంచిగా మాట్లాడండి. మీ మాటల్లో కరుకుతనం ఉండకూడదు. మీ మాటల్లో పరుషతనం ఉండకూడదు. సభ్యతా సంస్కారాలతో కూడిన థాంక్స్, సారీ. ఎక్స్‌క్యూజ్‌మీ లాంటి పదజాలాన్ని తరచు మీ మాటల్లో ఉపయోగిస్తూ మాట్లాడండి. మీ మాటలు ఎదుటివార్ని నొప్పించకూడదు, మీ మాటల్లో విమర్శలు విసుర్లు ఉండకూడదు. ఎప్పుడూ మీ మాటలు అప్యాయత, అనురాగం, అభినందనలతో కూడి ఉండాలి. బంధువ్ణల ఇంటికెళ్ళి.. అబ్బా! ఇంత ఇరుగ్గా ఉందేమిటి ఇల్లు.. ఎలా ఉండగల్గుతున్నారండి .. అంటే వారెంత బాధపడతారో ఆలోచించండి. పార్టీకి అతిథులుగా వెళ్ళి .. కడుప్ణనిండా ఓ ప్రక్క మెక్కుతూనే .. మొన్నా మధ్య ఓ పార్టీకి వెళ్ళానండి..అబ్బా! ఎన్ని ఐటమ్సో.. అందులో సగం జీడిపప్పు ఐటమ్సే అంటాడో పెద్ద మనిషి. ఆ పార్టీ ఇచ్చినవారి చెవికి ఆ మాటలు చేరితే వారెంత నొచ్చుకుంటారో ఆలోచించండి. ఏం సీతమ్మొదినా బాగున్నావా! మీ అమ్మాయి ఎవరితోనో లేచిపోయిందటగా.. జాడేమైనా తెలిసింది మాయదారి కాలం వదినా. మరీ ఆడపిల్లలు బరితెగించేస్తున్నారు. అంటుంది ఓ ఇల్లాలు ఆవిడ పలంకరించరపోతే ఏవడేర్చారు. పలకరించటం ఎందుకు పలకరించి ఎదుటివారి మనసు నొప్పించేలా మాట్లాడటం ఎందుకు అలోచించండి. ఫోన్ చేసి .. సార్ నేను సుబ్బారావ్ణ ఫ్రెండ్‌నండి. మీ ప్రక్క పోర్షన్‌లోని ఉంటాడు. దయచేసి కొంచెం పిలుస్తారా? సారీ సర్ మిమ్మల్ని ఇబ్బంది పెడుతున్నట్లున్నాను. పోనీ మీ ఫ్రెండ్ జగన్నాథం ఫోన్ చేశాడని ఓ మాట చెబితే చాలా చాలా థాంక్స్ సార్ ఇలా మంచిగా మాట్లాడితే ప్రక్కింటివారిని ఎవరయినా పిలవకుండా ఉండగలరా? ఎల్లవేళలా ఇలా మీ మాటలు మధురవ్ణ మూటల్లా ఉండాలి. తేనె చినుకుల్లా ఉండాలి. మీ నడకలో హుందాతనం నాలో హుందాతనం లేదు. నా పర్సనాలిటిలో ఏ మాత్రం హుందాలేదు.. బక్కగా, చెక్కలా ఉంటాను. ఇక నా నడకలో ఏమి హుందాతనం ఉంటుంది. అంటూ మిమ్మల్ని మీరే కించపరచుకోకండి. మీరు బక్కవారయినా, బ్రహ్మాండంగా గుండురాయలా ఉన్నా బండవారాయినా.. మీకంటూ ఓ నడక ఉంటుంది. ఆ నడకకంటూ ఓ హుందా ఉంటుంది. మీ నడకను ఒకసారి మీరే పరిశీలించుకోండి.? నడకలో హుందాతనం లేదా? ఆడతనమో, పేడితనమో, ఉందా? .. ఈ వైకల్యాన్ని వదిలించుకొని .. మీ నడకను హుందాగా మార్చుకోవాలంటే.. జస్ట్! ప్రాక్టీస్ చేయండి చాలు. మీకు నచ్చిన ఫిల్మ్ యాక్టర్, లేదంటే రాజకీయ నాయకుడు, ఎవరో ఒకరి నడకను ఎంచుకోండి. అలా నడిచేందుకు ప్రాక్టీస్ చేయండి. నిల్చున్నా, కూర్చున్నా హుందాగా ఉండటం అలవరచుకోండి. మీ నడకలో హుందా రావాలంటే.. చెప్పులకు, స్లిప్పర్స్‌కు బదులుగా షూస్ వాడండి. ఆడవారయితే సాధారణ చెప్పులకి బదులు హైహీల్స్ వాడితే సరిపోతుంది. మీ నడకతో పాటు మీ వయసుకు తగినట్లు డ్రస్ చేసుకోవటం డ్రస్ కూడ హుందాగా ఉండేలా జాగ్రత్త పడటం అవసరం. ఆహార వ్యవహారాల్లో, మాటతీరులో, నీతి నిజాయితీలో, టైమ్ సెన్స్‌లో క్రమశిక్షణ ఎంతయినా అవసరం. జీవితంలో ప్రతి విషయానికి ప్లానింగ్ ఉండాలి. ఓ టైమ్ టేబుల్ ఉండాలి. అలానే మీ నోటిగుండా ఓ మాట వచ్చిందంటే ఆ మాటకు కట్టుబడి ఉండటం కూడా క్రమశిక్షణలో ఓ భాగమే. ఆయన మాటంటే .. ఆరు నూరయినా, నూరు ఆరయినా మాట చెల్లించుకుంటే మనస్తత్వం అని అందరూ మిమ్మల్ని అభినందించేంత నిజాయితీ ఉండాలి. టైమ్‌ను పాటించే విషయంలో కూడా ఎదుటివార్ని ఏ మాత్రం ఇబ్బంది పెట్టకుండా టైమ్ సెన్స్‌ను డిసిప్లిన్డ్‌గా పాటించాలి. మీ నడవడిలో మీ ఆహార వ్యవహారాల్లో .. ఎదుటివారు డిసిప్లిన్‌ను గుర్తించగలగాలి. జీవితం ఓ క్రమ పద్ధతిలో సాగిపోవాలి. పెద్దలతో ఎలా మసలు కోవాలి. ఇరుగు పొరుగుతో ఎలా ప్రవర్తించాలి. స్నేహితులతో ఎలా ఉండాలి. పిల్లలతో, బంధువ్ణలతో.. ఇలా మన జీవితంలో పరిచయం అయ్యే వారందరితో ఎలా ప్రవర్తించాలి. పెళ్ళికి, శ్రాద్ధానికి ఒకే మంత్రం అన్నట్లుండకూడదు మన ప్రవర్తన.

శస్త్రచికిత్స లేకుండానే గుండెపోటుకు చికిత్స!

రక్తనాళాల్లో అడ్డంకులు ఏర్పడి గుండెపోటు వస్తే శస్త్ర చికిత్స మినహా మరో మార్గం లేదు. ఇదీ ఇప్పటివరకూ ఉన్న పరిస్థితి. నార్త్ కారొలీనా స్టేట్ యూనివర్శిటీ శాస్త్రవేత్తల పరిశోధనల పుణ్యమా అని ఇకపై శాస్త్రచికిత్సకు గుడ్‌బై చెప్పేయవచ్చు. ఎలాగంటారా? చాలా సింపుల్. రక్తనాళాల్లోని అడ్డంకులను ఇట్టే కరిగించేందుకు వీరు ఓ వినూత్నమైన పద్ధతిని అభివృద్ధి చేశారు. దాదాపు 250 నానోమీటర్లు (ఒక నానోమీటర్ అంటే.. వెంట్రుక మందంలో లక్షవ వంతు) సైజుండే గుళికల్లో పొరలు పొరలుగా మందులు జొప్పించడం.. ఇంజెక్షన్ల ద్వారా ఈ గుళికలను రక్తనాళాల్లోకి ప్రవేశపెట్టడం ఈ పద్ధతిలోని ముఖ్యాంశాలు. గుళిక మధ్యభాగంలో వై?27632 అనే మందు/ప్రొటీన్ ఉంటుంది. దీనిచుట్టూ టిష్యూ ప్లాస్మినోజిన్ ఆక్టివేటర్ అనే ఇంకో మందును ఒక పొరలా ఏర్పాటు చేస్తారు. గుళిక బయటివైపు రక్తనాళాల్లో అడ్డంకులకు ప్రధాన కారణమైన ఫైబ్రిన్‌కు అతుక్కుపోగల ప్రొటీన్ పూత ఉంటుంది. రక్తనాళాల వెంబడి సులువుగా ప్రవహించే ఈ గుళికలు అడ్డంకులు ఉన్న చోట మాత్రం ఫైబ్రిన్‌కు అతుక్కుపోతాయి. ఆ వెంటనే లోపల ఉండే ప్లాస్మినోజిన్ ఆక్టివేటర్ బయటపడి ఫైబ్రిన్‌ను కరిగిస్తుంది. ఆ తరువాత లోపని మందు ఆ ప్రాంతంలోని కణజాలానికి బ్యాండేజీలా ఉపయోగపడుతుంది. ఈ నానోగుళికలు కొన్ని నిమిషాల వ్యవధిలోనే రక్తనాళాల్లోని అడ్డంకులను కరిగించగలవని ఇప్పటికే రుజువైంది. అంతేకాకుండా గుండెపోటు కారణంగా జరిగే గుండె కండర నష్టాన్ని గణనీయంగా తగ్గించడంతోపాటు గుండె పనితీరును కూడా సంరక్షించిందని ఎలుకలపై జరిగిన పరిశోధనలు చెబుతున్నాయి. ఏసీఎస్ నానో జర్నల్ తాజా సంచికలో ఈ పరిశోధన వివరాలు ప్రచురితమయ్యాయి. సా...గిపోయే కారు ఇది! అవసరానికి తగ్గట్టుగా ఎక్కువమందిని మోసుకెళ్లేలా మన కారు సాగిపోతే ఎలా ఉంటుంది? భలే ఉంటుందన్న ఆలోచనల ఆధారంగా తయారైన కారే 'ఐఈవీ ఎక్స్ +' ఒక్కరు మాత్రమే ప్రయాణించేటప్పుడు ఈ విద్యుత్తు వాహనం కేవలం మూడు అడుగుల వెడల్పు, ఐదు అడుగుల పొడవు ఉంటుంది. ఇంకొకరు కూడా అదే కారులో వెళ్లాలని అనుకుంటే మాత్రం ఒక్క మీట నొక్కితే చాలు.. కారు పొడవు ఆరు అడుగుల మూడు అంగుళాల వరకూ సాగుతుంది. అబ్బే.. చేతిలో ఉండే లగేజీని ఏం చేయాలి? అనుకుంటూ ఉంటే.. ఇంకో మీట నొక్కేసి కారు పొడవును ఇంకో అడుగు వరకూ పెంచేసుకోవచ్చు. ఐడియా భలే ఉంది కదూ! కారు వివరాలు అంతే బాగున్నాయి. మూడు మోడళ్లు ఉన్నాయి ఈ కారుకు ఒకటేమో 115 కిలోల బరువు ఉంటుంది. 48 వోల్టుల లిథియం అయాన్ బ్యాటరీ ప్యాక్ సాయంతో గంటకు 45 కిలోమీటర్ల వేగంతో 60 కిలోమీటర్ల దూరం వరకూ వెళ్లగలదు. పార్కింగ్ చేసినప్పుడు బ్యాటరీలను ఛార్జ్ చేసేందుకు 40 వాట్ల సోలార్ ప్యానెళ్లను పైకప్పుపై ఏర్పాటు చేశారు. రెండో మోడల్ బరువు 145 కిలోలు కాగా.. బ్యాటరీ 72 వోల్టులది. సోలార్ ప్యానెల్స్ కూడా 60 వాట్ల వరకూ ఉంటాయి. ఒకసారి ఛార్జ్ చేసుకుంటే 120 కిలోమీటర్ల దూరం ప్రయాణించవచ్చు. బేసిక్ మోడల్ ఖరీదు రూ.1.5 లక్షలు కాగా.. రెండో మోడల్ మాత్రం రూ.6.5 లక్షల వరకూ ఉంటుంది.

ఉద్యోగాలకు 'స్థానికం' పరిష్కారం కాదు

కర్ణాటక ప్రభుత్వం స్థానికులకు ప్రైవేట్ సంస్థల్లో ఉద్యోగాల కల్పనలో రిజర్వేషన్ పరిమితి విధించే బిల్లును అమలులోకి తేడానికి ప్రయత్నించి యూటర్న్ కావలసి వచ్చింది. భవిష్యత్ పరిణామాలను అంచనా వేయకుండా ముందుచూపు లేకుండా ప్రయత్నించడమే ఉద్యోగాల విషయంలో కల్లోలం రేపింది. స్థానికులకు ప్రైవేట్ సంస్థలు మానేజ్‌మెంట్ కేటగిరిలో 50%, మానేజ్‌మెంట్ కాని కేటగిరిలో 75% ఉద్యోగాలు కల్పించాలని ప్రభుత్వం నిర్దేశిస్తూ బిల్లు ను రూపొందించింది. అంతేకాదు ప్రైవేట్ సంస్థలన్నీ ఉద్యోగులను కాంట్రాక్ట్ కింద తీసుకున్నప్పుడు గ్రూప్ సి, డి ఉద్యోగాలన్నీ కన్నడిగులనే తీసుకోవాలని ప్రభుత్వం నిబంధన విధించింది.

వాస్తవానికి ప్రైవేట్ కంపెనీలు ఉద్యోగులను ఈ విధంగా హైర్‌కు తీసుకోడానికి నిర్ణయించే విషయంలో ప్రభుత్వం జోక్యం చేసుకోడానికి వీలు లేదు. అయితే ఈ బిల్లులోని రెండు క్లాజ్‌లు బ్యూరోక్రాట్లు ప్రైవేట్ సంస్థలపై పెత్తనం చేయడానికి వీలు కల్పిస్తున్నాయి. ఒక క్లాజ్ ప్రకారం ఉద్యోగుల నియామకాల్లో దర్యాప్తు చేసిన తరువాతనే ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం. రెండోది సంస్థలు ఉద్యోగులను నియమించేటప్పుడు ఆయా ఉద్యోగుల రిపోర్టులను తనిఖీ చేయడానికి నోడల్ ఏజెన్సీని ఏర్పాటు చేయడం. ఇలాంటి ప్రతిపాదన ఏ రాష్ట్ర ప్రభుత్వమైనా అమలులోకి తెస్తే ప్రైవేట్ రంగం రిక్రూట్‌మెంట్ కమిటీలపై ప్రభుత్వ అధికారులు అజమాయిషీ తప్పనిసరి అవుతుంది. ఇదొక విధంగా ఇన్‌స్పెక్టర్ రాజ్ విధానాన్ని తిరిగి అమలులోకి తీసుకొచ్చినట్టు అవుతుంది.

ఈ చర్య అసంబద్ధం. దూరదృష్టి లోపించే గుడ్డితనం. ఇది ఎవరైనా, ఎక్కడికైనా నచ్చిన చోట ఉద్యోగాలు వెతుక్కుంటూ స్వేచ్ఛగా ప్రయాణించే ప్రాథమిక హక్కుకు వ్యతిరేకం. ఆర్థికంగా, సామాజికంగా, వెనుకబడినవారికి ఉద్యోగాల్లో రిజర్వేషన్ తప్పనిసరి. కానీ భాషాపరంగా మెజారిటీ వర్గానికి రిజర్వేషన్ కల్పించడానికి ప్రయత్నించడం అసంబద్ధం. తమకు కావలసిన అర్హులైన ఉద్యోగులను నియమించు కునే స్వేచ్ఛ ఆయా సంస్థలకు లేనప్పుడు కర్ణాటకనే ప్రైవేట్ సంస్థలు ఎందుకు ఎంచుకోవాలన్న ప్రశ్న తలెత్తక మానదు. ఈ విధంగానే హర్యానా ప్రభుత్వం చట్టం తీసుకువస్తే కోర్టు రద్దు చేసిన గుణపాఠం కర్ణాటక ఇంకా నేర్చుకున్నట్టు లేదు. హర్యానా ప్రభుత్వం స్థానికులకే ఉద్యోగాలు కల్పించడం కోసం 2020లో ఒక చట్టాన్ని తీసుకు వచ్చింది. ప్రైవేట్ సెక్టార్‌లోని ఉద్యోగాల్లో 75% రిజర్వేషన్ స్థానికులకే కల్పించింది. వారికి నెలవారీ రూ. 30, 000 వరకు జీతం చెల్లించాలన్న నిబంధన విధించింది.

ఈ చట్టంపై పంజాబ్ హర్యానా హైకోర్టు తీవ్ర అభ్యంతరం తెలియజేసింది. ప్రైవేట్ సంస్థలు ఓపెన్ మార్కెట్ ద్వారా తమకు అర్హులైన ఉద్యోగులను రిక్రూట్ చేసుకునే విషయంలో జోక్యం చేసుకోవడం రాష్ట్ర ప్రభుత్వ పరిధికి మించినదని మందలించింది. అంతేకాకుండా ఈ చర్య రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 ప్రకారం సమానత్వాన్ని పరిరక్షించడం, ఆర్టికల్ 19 ప్రకారం స్వేచ్ఛకు భంగం కల్పించడమేనని వ్యాఖ్యానించింది. దేశంలోని మిగతా రాష్ట్రాల పౌరుల హక్కులకు హర్యానా చట్టం వ్యతిరేకం కావడమేనని విమర్శించింది. అంతేకాకుండా ఇతర రాష్ట్రాలుకూడా ఇలాంటి చట్టాన్నే అమలు చేయడానికి వీలు కల్పిస్తుందని, ఫలితంగా దేశమంతటా ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం పౌరులకు ఉద్యోగాల కోసం ఎక్కడికీ వెళ్లనీయకుండా, స్వేచ్ఛ నీయకుండా కృత్రిమంగా గోడలుకట్టినట్టు అవుతుందని హెచ్చరించింది. కర్ణాటకలో ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటి), ఐటి ఎనేబుల్డ్ సర్వీసెస్ (ఐటిఇఎస్) కంపెనీలు దాదాపు 5500 వరకు ఉన్నాయి.

ఇవి కాక మల్టీనేషనల్ కంపెనీలు 750 వరకు ఉన్నాయి. ఈ సంస్థల ద్వారా ప్రత్యక్షంగా 1.2 మిలియన్ మందికి ఉద్యోగాలు లభిస్తున్నాయి. అప్రత్యక్షంగా వీటి వల్ల 3.1 మిలియన్ ఉద్యోగాలు లభిస్తున్నాయి. దేశం మొత్తం మీద సాఫ్ట్‌వేర్ ఎగుమతుల్లో కర్ణాటక నుంచే 40% ఎగుమతులు ఉంటున్నాయి. ప్రపంచ స్థాయిలో ఐటి పవర్ హౌస్‌గా కర్ణాటక గుర్తింపు తెచ్చుకుంది. ప్రపంచ స్థాయి కంపెనీల్లో 40% కర్ణాటకలోనే ఉంటున్నాయి. కార్మికులు తమ నైపుణ్యం, సామర్థ్యం, అర్హతల బట్టి ఉద్యోగాలను పొందడానికి ఇతర రాష్ట్రాలకు వెళ్తుండడం పరిపాటి. ఈ నేపథ్యంలో 'స్థానికులు' అన్న కారణంతో రాష్ట్రాలు అడ్డుగోడలు కట్టడం, ఆంక్షలు విధించడంచేస్తే ఉద్యోగాలకోసం ఎక్కడి నుంచో వచ్చే అభ్యర్థులకు అన్యాయం చేసినవారవుతారు. వారి అవకాశాలకు అనుసంధానం కల్పించలేని వారవుతారు. కర్ణాటక వంటి రాష్ట్రాలు నిజంగా కార్మికుల హక్కులను రక్షించాలనుకుంటే ఇలాం టి ప్రతిబంధకాలు కల్పించే చట్టాలు తీసుకు రాకూడదు. స్థానికులకు విద్య కల్పించడంలోను, వ్యాపారాలు నెలకొల్పడం లోను తగిన పెట్టుబడులు అందించడం చేయాలి. యువకులకు ఆయా రంగాల్లో నైపుణ్యం అభివృద్ధిపరిచే కార్యక్రమాలు చేపట్టాలి.

రిజర్వేషన్లు కల్పించాలె

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ఏడు నెలలైంది. సర్పంచ్‌ల పదవీకాలం ముగిసి ఆరు నెలలు కావస్తున్నది. రేపోమాపో స్థానిక సంస్థల ఎన్నికలు కూడా జరుగుతాయి. ప్రభుత్వానికి బీసీల పట్ల చిత్తశుద్ధి ఉండి ఉంటే ఈపాటికే కులగణన చేపట్టి, ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించేది. ప్రభుత్వం తాత్సారం చేస్తుండటంతో గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడుతున్నది.

ఇక బీసీ డిక్లరేషన్ విషయానికి వస్తే.. ప్రతి మండలానికి బీసీ గురుకుల పాఠశాల ఏర్పాటు చేస్తామని, ర్యాంకుతో సంబంధం లేకుండా బీసీ విద్యార్థులందరికీ ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని అమలు చేస్తామని కాంగ్రెస్ చెప్పింది. కానీ, ఆ హామీ నేటికీ అమలు కాలేదు. ప్రతి జిల్లా కేంద్రంలో రూ.50 కోట్లతో బీసీ భవన్ నిర్మిస్తామని, అన్ని కులాల వారికి కార్పొరేషన్లు ఏర్పాటు చేసి, అర్హులైన వారికి రూ.10 లక్షల రుణాలు అందిస్తామని చెప్పి మాట తప్పారు.

అంతేకాదు, అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే అద్భుతమైన పాలన అందిస్తున్నామని గొప్పలకు పోతున్నారు ముఖ్యమంత్రి రేవంత్. కానీ, వాస్తవ పరిస్థితులు అందుకు విరుద్ధంగా ఉన్నాయి. వంద రోజుల్లోనే ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని రేవంత్ చెప్పారు. కానీ, ఆరు నెలలు దాటినా రైతు భరోసా, యువ వికాసం, చేయూత, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ.12 వేల పెట్టుబడి సాయంతో పాటు ఇతర అనేక హామీలను ఇప్పటికీ అమలు చేయకపోవడంపై రాష్ట్ర ప్రజలు గుర్రుగా ఉన్నారు.

'మాది రైతు ప్రభుత్వం' అని గొప్పలు చెప్పుకొనే ముఖ్యమంత్రి.. నిజంగా రైతులపై ప్రేమ ఉంటే ఎకరాకు రూ.7500 చొప్పున వెంటనే రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయాలని అన్నదాతలు డిమాండ్ చేస్తున్నారు.

అన్ని వర్గాల మద్దతుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అనతికాలంలోనే అన్ని వర్గాల్లోనూ వ్యతిరేకతను మూటకట్టుకున్నది. ఈ నేపథ్యంలో ఇప్పటికైనా రేవంత్ సర్కార్ తన తీరును మార్చుకోవాలి. బీసీలకు ఇచ్చిన హామీ మేరకు కులగణన చేసి, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించాకే ఎన్నికలు నిర్వహించాలి.

అటకెక్కుతున్న కాంగ్రెస్ హామీలు

బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను యథావిధిగా అమలుచేసేందుకే నానా తంటాలు పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను సైతం సరిగా అమలు చేయలేక చతికిలపడుతున్నది. హైదరాబాద్‌లోని అశోక్‌నగర్, చిక్కడపల్లి ప్రాంతాల్లో పోటీ పరీక్షలకు శిక్షణ ఇచ్చే సంస్థలు కొన్ని వందలున్నాయి. వేలమంది నిరుద్యోగులు కోటి ఆశలతో అక్కడ పోటీ పరీక్షలకు సిద్ధమవుతుంటారు. నగర కేంద్ర గ్రంథాలయంలోకి వెళ్లి స్వయంగా చూస్తే తప్ప నమ్మలేనంత మంది చదువుకుంటుంటారు. వరండాలో, ఓపెన్‌ప్లేస్‌లో, చెట్ల కింద, వాహనాల స్టాండ్ వద్ద ఎక్కడ చూసినా విద్యార్థి గుంపులే. గతంలో ఎన్నడూ లేనివిధంగా నగర కేంద్ర గ్రంథాలయం తలుపులు మూసి నిరుద్యోగులను బయటకు రాకుండా పోలీసులు కాపలా ఉన్నారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు, ఎన్నికల ప్రచారంలో భాగంగా రాహుల్‌గాంధీ అక్కడికి వచ్చి నిరుద్యోగులతో చాలాసేపు మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఉద్యోగ నియామకాలు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు ఎలా జారీ చేయనున్నామో తేదీలతో సహా పత్రికల మొదటిపేజీల్లో ప్రకటనల ద్వారా హామీ ఇచ్చారు. ఎన్నికలు ముగిశాయి, కాంగ్రెస్ పార్టీకి అధికార పీఠం దక్కింది. నాడు వార్తాపత్రిక జీవితం ఒకరోజే కదా అనుకున్నారేమో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ ప్రకటనలను గాలికివదిలేశారు.

ఇదిలా ఉంటే ఇప్పుడు డీఎస్సీ పరీక్ష తేదీ మార్చడంతో పాటు గ్రూప్ 2, 3 పరీక్షల నోటిఫికేషన్ ఇవ్వాలని నిరుద్యోగులు ఆందోళన చేస్తుంటే వారిని కాంగ్రెస్ ప్రభుత్వం అరెస్టు చేసింది. గ్రంథాలయంలో నిర్బంధించింది. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో ఇచ్చిన నోటిఫికేషన్లకు సంబంధించి ప్రక్రియ అంతా పూర్తయ్యాక కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 30 వేల ఉద్యోగాల నియామక పత్రాలు ఇవ్వడం తప్ప కొత్త ఉద్యోగాలు ఇవ్వడం లేదు. లక్షలాది ఖాళీలున్నాయి, ఎప్పుడు భర్తీ చేస్తారని నిరుద్యోగులు ప్రశ్నిస్తుంటే, తిన్నదరగక దీక్షలు చేస్తున్నారని కాంగ్రెస్ నేతలు నిరుద్యోగులను తిట్టిన తిట్టు తిట్టకుండా తిడుతుండటం శోచనీయం.

రాష్ట్రంలో బీఆర్‌ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కర్నె శిరీష (బర్రెలక్క) అనే ఓ యువతి 'నాకు ఉద్యోగం లేక నేను బర్రెలు కాసుకుంటున్న ఫ్రెండ్స్' అంటూ ఓ వీడియో చేసి బాగా పాపులరైంది. ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వడం లేదంటూ యూట్యూబ్ ఛానల్ ద్వారా సంచలనం సృష్టించింది. ఏకంగా కొల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలిచింది. ఆ ఎన్నికల్లో ఆమె ఓడిపోయింది, అది వేరే విషయం. కానీ, రేవంత్ ప్రభుత్వం ఉద్యోగ నియామకాలు చేయడం లేదంటూ ఆమె ఆందోళన చేస్తే కాంగ్రెస్ సర్కార్ ఆమెను అరెస్టు చేసింది. కేసీఆర్ హయామే బాగుండేదని ఇప్పుడు బర్రెలక్క కూడా అంటున్నది. ఒక్క ఆమెనే కాదు, మహబూబ్‌నగర్ జిల్లాలో అప్పుడు చెరువులు, కుంటలు నిండి పచ్చని పొలాలు కనిపించేవని, ఇప్పుడు అంతా ఎండిపోయిందని, ఇటు ఉద్యోగాలు లేవు, అటు వ్యవసాయం లేదని ఆ జిల్లా వాసులు వాపోతుండటం గమనార్హం.

ఒక్క ఉద్యోగాల విషయంలోనే కాదు, అన్ని హామీల విషయంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వ పరిస్థితి ఇలానే ఉన్నది. గత ప్రభుత్వం అమలుచేసిన పథకాలు యథావిధిగా అమలు చేయాలంటేనే ప్రభుత్వ ఖజానాలో నిధులు లేవు, ఇంకా ఎన్నికల్లో హామీ ఇచ్చిన ఇతర పథకాలకు నిధులెక్కడివి? సాధారణంగా ఏ పార్టీ అయినా అధికారంలోకి వస్తే గత ప్రభుత్వం కన్నా ఎక్కువ పథకాలు అమలుచేయాలని, గత ప్రభుత్వం కన్నా తమ ప్రభుత్వమే ఉత్తమం అని నిరూపించుకోవాలని చూస్తుంది. అదనం మాట దేవుడెరుగు, గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలుచేసిన పథకాలు సైతం అమలుచేసే స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం లేదు. సచివాలయంలో లంకె బిందెలుంటాయనుకున్నాను, అలా ఏమీ లేవని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటన ప్రజలను ఆలోచింపజేస్తున్నది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఆదాయాన్ని పెంచుకునే మార్గాలపై ఇప్పటికే ముఖ్యమంత్రి నాలుగైదు సార్లు అధికారులతో సమావేశాలు నిర్వహించారు. భూముల రిజిస్ట్రేషన్ విలువ పెంచాలనేది అందులో వచ్చిన ఒక ఆలోచన. కానీ, రాష్ట్రంలో ప్రభుత్వం మారగానే రియల్ ఎస్టేట్ బాగా పడిపోయింది. హైదరాబాద్ ప్రధాన నగరంపై ప్రభావం తక్కువే కానీ ఇతర ప్రాంతాల్లో కోట్ల రూపాయలు పలికిన వ్యవసాయ భూముల ధరలు పడిపోయాయి. అమ్మకాలు, కొనుగోళ్లు లేవు. క్రయవిక్రయాలు తగ్గిపోయినప్పుడు ఆదాయం ఎలా పెరుగుతుంది.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆసరా పింఛన్‌ను నాలుగు వేలకు పెంచుతామని నాడు హామీ ఇచ్చారు, ఏడు నెలలు గడిచిపోయినా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ ఆ హామీని అమలుచేయలేదు. వ్యవసాయ రుణమాఫీకి రేషన్‌కార్డు లంకె పెట్టి రైతుబంధు కొందరికే పరిమితం చేసి ఈ భారాన్ని సగం తగ్గించుకోవాలనే ప్రయత్నాలు జరుపుతున్నారు.

కేసీఆర్ కట్టిన రైతు వేదికల్లోనే!

'తిన్నా తినకపోయినా నెలకు ఏడు వేల కోట్ల రూపాయలు మిత్తి కడుతున్నడు భట్టి విక్రమార్క' అని గొప్పలకు పోయిండు రేవంత్ రెడ్డి. కానీ, వాస్తవమేమంటే.. భట్టి గారి సంపాదన ఇబ్బడి ముబ్బడిగా పెరగడం! సచివాలయం, ప్రజాభవన్ వేదికగా భట్టి ద్వారా మాత్రమే కాంట్రాక్టర్ల బిల్లులు చెల్లిస్తున్నరు. ఎవరికెంత ఇస్తే బిల్లు పాస్ అవుతున్నదో కాంట్రాక్టర్లు బహిరంగంగా చెప్తున్నరు. పొంగులేటి సారు లీలలు వేరే రేంజ్! మిగిలిన మంత్రులదీ ఇదే దారి. నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల సాండ్, ల్యాండ్ మాఫియాకు హద్దుల్లేవు. కింది నుంచి పైదాకా.. 'నీకింత, నాకంత' వ్యవహారం నడుస్తున్నది. ఇక ఈ కలెక్షన్ల కోసం ముత్యాలముగ్గు సినిమాలో రావుగోపాలరావు లాగా ప్రత్యేకంగా ఐదారు డిపార్ట్‌మెంట్లే ఏర్పాటైనట్టు చెప్తున్నరు.

ఈ వ్యవహారం ఇట్లా ఉంటే.. హాస్టళ్ల మెస్‌లలో ఎలుకలు, పిల్లులు, బల్లులు రాజ్యమేలుతున్నయి. కుక్కల స్వైరవిహారానికి చిన్నారులు చితికిపోతున్నరు. హైదరాబాద్, ఢిల్లీలో ఉద్యోగార్థులు కదం తొక్కుతున్నరు. పోలీస్ స్టేషన్లు కాంగ్రెస్ నాయకుల పంచాయితీకి అడ్డాలుగా మారినయి. హక్కుల గురించి అడిగితే చెప్పుతో కొడతామంటున్నరు. శాంతిభద్రతలు విఫలమై నడిరోడ్లపై నరుక్కు చస్తున్నరు. కరెంట్ లేక రిజిస్ట్రేషన్లు నిలిచిపోతున్నయి. ఆస్పత్రుల్లో సౌకర్యాల లేమి తారస్థాయికి చేరింది.

ఇవేవీ మీడియాకు, మేధావులకు పట్టడం లేదు. తాము జాకీలు లేపి ఎత్తి పట్టిన మరుగుజ్జులను ఇంకా ఇంకా మోస్తున్నరు. నిజాలు దాస్తున్నరు. బీఆర్‌ఎస్ ఆరోపణలను పక్కన పెట్టండి, జనాల ఆక్రందనలు కూడా వీళ్ల మీడియాలో చోటుకు నోచుకోలేకపోతున్నయి.

అయితే అబద్ధాల పునాదుల మీద కట్టిన మేడ నిలవదు. నాలుగున్నరేండ్లు కాదు, స్థానిక సంస్థల ఎన్నికల్లోనే మీ అంతు చూస్తామని కాంగ్రెస్‌కు లిఖిత పూర్వక హెచ్చరికలు అందుతున్నయి వివిధ వర్గాల ప్రజా బాహుళ్యం నుంచి.

ఇపుడు ఈ రాష్ట్రాన్ని బాగుచేసే బాధ్యత నికార్సైన తెలంగాణ బిడ్డలపై ఉన్నది. గెలిచినా, ఓడినా.. ఎవరున్నా, ఎవరు పోయినా గులాబీ జెండా రెపరెపలాడుతది. తెలంగాణ మళ్లీ తల ఎత్తుకుని నిలుస్తది!

క్లౌడ్ సర్వీసుల భద్రత ప్రశ్నార్థకమేనా?



క్లౌడ్ సర్వీసెస్.. అంటే, ఒక సంస్థకు అవసరమైన సర్వర్లు, సాఫ్ట్‌వేర్లు, ఇంజినీర్లను సొంతంగా పెట్టుకుని ఆ డాటా సెంటర్‌ను మెయింటేన్ చేయడం కష్టంతో కూడుకున్న పనిగా నిర్ధారిస్తూ, మైక్రోసాఫ్ట్ లాంటి కంపెనీలు తాము సొంతంగా భారీ స్థాయిలో డాటా సెంటర్లు నెలకొల్పి, ఆయా సంస్థలకు అద్దె ప్రాతిపదికన సేవలందించడమే క్లౌడ్ కంప్యూటింగ్. సంస్థల సమాచారానికి అత్యంత భద్రత, గోప్యత కల్పిస్తామని హామీ ఇస్తూ మైక్రోసాఫ్ట్ అజూర్ పేరిట ఈ సేవలు ప్రపంచవ్యాప్తంగా ప్రారంభించింది. ఈ సేవలు అందుబాటులోకి వచ్చిన క్షణం నుంచీ వెంటనే అన్ని సంస్థలూ, దీనికే మొగ్గుచూపాయి. కారణం, సొంత డాటా సెంటర్‌కు భారీ స్థాయి ప్రాథమిక పెట్టుబడులు, మానవ వనరులు, నిరంతర మెయింటేనెన్స్ అవసరం లేకపోవడమే. క్లౌడ్ కంపెనీల కు నెలనెలా అద్దె చెల్లించి, వారి సర్వర్లను వాడుకోవడం అందరికీ సులభంగా కనిపించింది.

నిజానికి వాస్తవం కూడా. కానీ, ఇక్కడ సమస్యల్లా సమాచార భద్రత, సర్వర్ల పనితీరు. ఇవాళ జరిగిన ప్రమాదం అన్నివేళలా జరిగే అవకాశం ఎప్పుడూ ఉంది. ఎందుకంటే, వ్యవస్థలన్నీ మైక్రోసాఫ్ట్ సాఫ్ట్‌వేర్ల మీద పనిచేయడమే. ప్రపంచంలోని 73 శాతం కంప్యూటర్ వ్యవస్థలు మైక్రోసాఫ్ట్ విండోస్ మీదే నడుస్తాయి. మిగిలిన 27 శాతం మ్యాక్‌లు, లైనక్స్‌ల మీద ఉంటాయి. అసలు సమస్య మొదలైంది ఇక్కడే. విండోస్ ఏకఛత్రాధిపత్యం వల్ల ప్రపంచ సమాచార వ్యవస్థ పూర్తిగా మైక్రోసాఫ్ట్ గుప్పిట్లోకి వెళ్లిపోయింది. దాంతో సహజంగానే పొరపాట్లు, దాడులు కూడా దానిమీదే ఎక్కువవుతాయి. సరే.. దాడుల సంగతి వేరే అనుకున్నా, మరి పొరపాట్ల సంగతేంటి? నిజానికి అసలు ఈ రోజు జరిగిందేమిటో ఒకసారి చూద్దాం.

మైక్రోసాఫ్ట్ తన ఆపరేటింగ్ సిస్టమ్ విండోస్‌ను సైబర్ దాడులు, వైరస్‌ల నుంచి పూర్తిస్థాయి భద్రత కల్పించేందుకు ఓ మూడు కంపెనీలకు బాధ్యతలను అప్పజెప్పింది. అందులో ఒకటి క్రౌడ్‌స్ట్రైక్. ఇది ఎప్పటికప్పుడు మైక్రోసాఫ్ట్ వ్యవస్థలపై జరుగుతున్న దాడులను ముందే గుర్తించి, వాటికి అనుగుణంగా చిన్న చిన్న సాఫ్ట్‌వేర్లను తయారుచేసి విండోస్‌కు అప్‌డేట్ రూపంలో పంపిస్తుంది. ఆ అప్‌డేట్ వెంటనే ప్రపంచవ్యాప్తంగా ఉన్న విండోస్ కంప్యూటర్లలో చేరిపోయి, దాడిని సమర్థవంతంగా నిరోధిస్తుంది. అన్నట్లు ఈ క్రౌడ్‌స్ట్రైక్ మైక్రోసాఫ్ట్‌కే కాకుండా ఇతర సంస్థలకు కూడా తన రక్షణ ఉత్పత్తులను అమ్ముతుంది. అయితే ఇవాళ ఉదయం రోజువారీ అప్‌డేట్‌ల పంపిణీలో భాగంగా పంపిన ఒకానొక అప్‌డేట్, అకస్మాత్తుగా అన్ని కంప్యూటర్ వ్యవస్థలను కోమాలోకి పంపింది. ఏం జరిగిందో ఎవరికీ అర్థం కాలేదు. చూస్తుండగానే ఒక్కో సంస్థా కుప్పకూలడం మొదలైంది. మధ్యాహ్నానికల్లా ప్రపంచవ్యాప్తంగా చాలా పెద్ద సంస్థల్లో పనులు ఆగిపోయాయి. బ్యాంకు లావాదేవీలు, విమానాల రాకపోకలు, ఆసుపత్రుల నివేదికలూ.. ఇలా ప్రజలకు నిత్యావసరాలు ఉన్న చాలా సంస్థల్లో సేవలు స్తంభించాయి. ఇవన్నీ మైక్రోసాఫ్ట్ క్లౌడ్ సేవ అయిన అజూర్‌ను వాడుతున్నవే. మధ్యాహ్నం తర్వాత క్రౌడ్‌స్ట్రైక్ సంస్థ తాము దీనికి పరిష్కారం కనుగొన్నట్లు, వెంటనే కొత్త అప్‌డేట్ పంపిణీ మొదలైనట్లు ప్రకటించింది. మైక్రోసాఫ్ట్ మాత్రం దీనిపై ఆచితూచి వ్యవహరిస్తున్నది. విషయం తమ దృష్టికి వచ్చినట్లూ, పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నట్లు, చాలా చోట్ల వ్యవస్థల పనితీరు మెరుగుపడినట్లు చెప్పింది. అంతకుమించి ఎటువంటి బాధ్యతను మైక్రోసాఫ్ట్ తీసుకున్నట్లు కనిపించలేదు.

భారత్‌కు చెందిన ప్రభుత్వ సంస్థ సెర్ట్ (కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్) వెంటనే భారత్‌లో ఈ వైఫల్యానికి గురైన సంస్థలకు అత్యవసర పరిష్కారాన్ని సూచించింది. వినియోగదారులందరూ చెప్పినదాని ప్రకారం తమ కంప్యూటర్లలోని కొత్త అప్‌డేట్‌ను డిలీట్ చేస్తే సమస్య వెంటనే పరిష్కారమవుతుందని చెప్పింది. కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ తాము అనుక్షణం మైక్రోసాఫ్ట్‌తో సంప్రదింపుల్లో ఉన్నామని, మన జాతీయ సమాచార కేంద్రాని(ఎన్‌ఐసీ)కి ఎలాంటి ముప్పు వాటిల్లలేదని తెలిపారు.

ప్రస్తుతానికి సమస్య పరిష్కారమవుతుంది. కానీ, ఇలాంటి సమస్య మళ్లీ రాదని మైక్రోసాఫ్ట్, దాని అనుబంధ సంస్థలు గ్యారంటీ ఇవ్వగలవా? లేదు. ఎప్పటికీ ఇవ్వలేరు. ఎందుకంటే మైక్రోసాఫ్ట్ సాఫ్ట్‌వేర్ వలయం నుంచి ప్రపంచంలోని ఏ కంప్యూటరూ తప్పుకోలేదు. ఒకటి కాకపోయినా, ఇంకోచోటైనా మైక్రోసాఫ్ట్ ఉత్పత్తులు వాడాల్సిన పరిస్థితి. జరిగింది ఒక పొరపాటు. పొరపాట్లు మళ్లీ జరగవని చెప్పలేం. ఈ పొరపాట్లే మళ్లీ మళ్లీ సంస్థల పాలిట గ్రహపాట్లుగా మారుతూనే ఉంటాయి. కాకూడదంటే మైక్రోసాఫ్ట్‌కు ప్రత్యామ్నాయంగా ఒక దీటైన ఆపరేటింగ్ సిస్టమ్ రావాలి. దానికి అన్ని అప్లికేషన్లు తయారుచేసే సంస్థల మద్దతు కావాలి.

అది దాదాపుగా అసాధ్యం. ఇప్పటికీ 15 శాతం మార్కెట్ షేర్‌తో యాపిల్ మ్యాక్ ఓఎస్ రెండోస్థానంలో ఉంది. ఇంకో ఓఎస్ అయిన లైనక్స్ వాటా 4 శాతమే. అప్లికేషన్లు ఆయా ఓఎస్‌లపై తయారు కాకపోతే ఆ ఓఎస్‌కు మార్కెట్ ఉండదు. ప్రస్తుతం దాదాపుగా అన్ని అప్లికేషన్లు విండోస్ ప్లాట్‌ఫారంపైనే ఉన్నాయి. పెద్దపెద్ద సర్వర్ల విండోస్ ఎంటర్‌ప్రైజ్ సాఫ్ట్‌వేర్ ఎడిషన్లు తయారుచేసే సామర్థ్యం ఇతర కంపెనీలకు లేదు. దాంతో మైక్రోసాఫ్ట్ ప్రపంచానికి మెడకు పడ్డ పాములా తయారైంది. అందుకే సైబర్ దాడులూ, వైరస్ దాడులు, రామ్సన్‌వేర్ దాడులు అన్నీ విండోస్‌ను లక్ష్యంగా చేసుకునే జరుగుతున్నాయి. ఇవాళ జరిగిన భద్రతా అప్‌డేట్ లోపం యాపిల్ మ్యాక్, లైనక్స్‌లను ఏం చేయలేదు. అది విండోస్ సొంత పొరపాటు మాత్రమే.

ఇలా సంస్థలు తమ సొంత సమాచారాన్ని, ఎక్కడో బయట ఉండే సర్వర్లలో నిక్షిప్తం చేసి వాటి ద్వారా వాడుకోవడం ఎంతవరకు సబబు అనేది ప్రశ్నార్థకం. సమాచార భద్రత, గోప్యత అంశాలపై ఆయా క్లౌడ్ సర్వీస్‌లు ఇచ్చే హామీని ఎలా నమ్మాలి? మన సమాచారం బయటికి పొక్కదనే గ్యారంటీ ఏమైనా ఉందా? ఉంటే ఎలా? కావచ్చు.. వారి వద్ద అత్యున్నత స్థాయి సమాచార రక్షణ సామర్థ్యం ఉండొచ్చు గాక. కానీ, నిత్యం హ్యాకర్లు కోట్ల మంది సమాచారాన్ని మార్కెట్లో అమ్ముతున్నారు. మైక్రోసాఫ్ట్, గూగుల్, యాపిల్‌లో పనిచేసే సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ల కంటే గొప్ప సామర్థ్యం కలిగిన హ్యాకర్లు ప్రపంచంలో ఎంతోమంది ఉన్నారు. ఇజ్రాయెల్ కంపెనీ తయారుచేసిన పెగాసస్ సాఫ్ట్‌వేర్ ప్రపంచంలోని ఏ మొబైల్‌నైనా హ్యాక్ చేయగలదు. కాల్స్ వినగలదు. మెసేజ్‌లు చదవగలదు. వీడియోలు, ఫొటోలు చూడగలదు. ఇంతకంటే నాశనం ఇంకేం కావాలి? అటువంటప్పుడు ఇటువంటి ఒక్క పొరపాటు అరక్షణం పాటు జరిగినా, హ్యాకర్లకు ఆ మాత్రం సమయం చాలు. ఒక్కసారి లోపలికి చొరబడ్డారంటే, తర్వాత చూడటానికి, వాడటానికి ఏం మిగలదు.



ప్రియదర్శి, నభ నటేష్ నటించిన 'డార్లింగ్' మెప్పించిందా

Raahi Re
LYRICAL VIDEO
Darling

ప్రభాస్ నటించిన 'కల్కి 2898ఏడి' సినిమా తరువాత వరసగా సినిమాలు విడుదలవుతున్నాయి. గత వారం కమల్ హాసన్, శంకర్ కాంబినేషన్ లో వచ్చిన 'భారతీయుడు 2' విడుదలైతే, ఈ వారం బడ్జెట్ సినిమా 'డార్లింగ్' విడుదలైంది. ఇందులో ప్రియదర్శి పులికొండ, నభ నటేష్ జంటగా నటిస్తే అశ్విన్ రామ్ దర్శకత్వం వహించాడు. మూడేళ్ళ తరువాత నభ నటేష్ ఈ సినిమాతో మళ్ళీ రి-ఎంట్రీ ఇస్తున్నారు. 'హనుమాన్' లాంటి విజవంతంగా సినిమా తీసిన కె నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డిలు ఈ సినిమాకి నిర్మాతలు. ఈ సినిమా ప్రచారాలు బాగానే చేశారు, ఈ సినిమా ఎలా వుందో చూద్దాం. రాఘవ (ప్రియదర్శి పులికొండ) ఒక ట్రావెల్ ఏజెన్సీలో పని చేస్తూ ఉంటాడు. పెళ్లి చేసుకొని, వెంటనే హనీమూన్ కి పారిస్ వెళ్లాలని కలలు కంటూ ఉంటాడు. ఆ ప్రయత్నంలోనే తల్లిదండ్రులు నందిని (అనన్య నాగెళ్ల) అనే ఆమెని చూసి, పెళ్లి ఏర్పాట్లు ఘనంగా చేస్తారు. తీరా ముహూర్తం సమయానికి ఆ అమ్మాయికి వేరే అబ్బాయి అంటే ఇష్టమని వెళ్ళిపోతుంది, రాఘవ పెళ్లి ఆగిపోతుంది. హనీమూన్ కి పారిస్ వెళ్ళాలి అనుకున్న రాఘవకి జీవితంపై విరక్తి వచ్చి ఆత్మహత్య చేసుకోవాలని అనుకుంటాడు. అదే సమయంలో ఆనంది (నభ నటేష్) పరిచయం అవుతుంది, తన కథ చెపుతాడు ఆమెకి. పరిచయం అయిన కొన్ని గంటలకే ఆమెకి ప్రపోజ్ చేస్తాడు, ఇంకొన్ని గంటల్లోనే పెళ్లి కూడా చేసుకుంటాడు. అయితే అసలు కదా ఇక్కడే మొదలవుతుంది. ఆనంది మామూలు మనిషి కాదని ఆమె ఒక మల్టిపుల్ పర్సనాలిటీ డిజార్డర్ అనే వ్యాధితో బాధపడుతుంది అని తెలుస్తుంది. అంటే ఆమె ఇంకో ఆరుగురిలా అప్పుడప్పుడూ మారుతూ ప్రవర్తిస్తుంది అన్నమాట. మరి రాఘవ ఆమెని ఏమి చేశాడు? ఇద్దరూ విడిపోయారా? అసలు ఆనంది ఎవరు, ఆమె నేపథ్యం ఏంటి? ఆమె గతం గురించి తెలిసిన రాఘవ చివరికి ఏమి చేశాడు? ఇవన్నీ తెలియాలంటే సినిమా చూడాల్సిందే. నిర్మాతలు కె నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ఇంతకు ముందు 'హనుమాన్' అనే సినిమా తీసి అఖండ విజయం సాధించారు. అదే నిర్మాతలు ఈ 'డార్లింగ్' సినిమా అనగానే ప్రేక్షకుల్లో కొంచెం ఆసక్తి ఏర్పడుతుంది. అయితే ఈ 'డార్లింగ్' సినిమా చూసాక నిర్మాతలకి కథపైన ఎటువంటి అవగాహన లేదనిపిస్తోంది. ఆ 'హనుమాన్' అప్పుడున్న పరిస్థితులు, శ్రీరామ సెంటిమెంట్, ప్రశాంత్ వర్మ దర్శకత్వం ఇలాంటివి కొన్నిటివల్ల ఆడింది అని అర్థం అవుతోంది. అంత పెద్ద విజయం సాధించిన తరువాత అదే నిర్మాతల నుండి ఇంకో సినిమా వస్తోంది అంటే ప్రేక్షకులు కొంచెం అంచనాలు పెట్టుకుంటారు. కానీ ఈ 'డార్లింగ్' సినిమా చూసాక, నిర్మాతలు కేవలం డబ్బులు పెట్టడానికి మాత్రమే అని, కథపై వాళ్ళకి ఎటువంటి పట్టు లేదన్న విషయం అర్థం అవుతుంది. దర్శకుడు అశ్విన్ రామ్ అసలు ఈ 'డార్లింగ్' సినిమాలో ఏమి చెప్పాలని అనుకున్నాడో అతనికైనా అర్థం అవుతుందో లేదో మరి. సినిమా అనేది ప్రేక్షకుడికి తను కొన్న టికెట్ కి వినోదం కోసం థియేటర్ కి వస్తాడు. దర్శకుడు ఏ కథ చెప్పినా అది ప్రేక్షకుడికి ఎంటర్ టైనమెంట్ ఇవ్వాలి, వాళ్ళు నమ్మేట్టు తీయ్యగలగాలి. కానీ అశ్విన్ రామ్ కేవలం నిర్మాతలని కాదు ప్రేక్షకులని కూడా బాగా కష్టపెట్టాలి అనుకున్నాడేమో, అందుకే ఇలాంటి 'డార్లింగ్' లాంటి కథని ఎంచుకున్నాడు. మామూలుగా ఒక మనిషి ఇద్దరుగా ప్రవర్తించడం వింటూ ఉంటాం, చూస్తూ ఉంటాం, అది కూడా పరిస్థితులను బట్టి. కానీ ఈ కథలో ఆమెలో ఏకంగా ఆరుగురు వుంటారు. పోనీ అదైనా సరిగ్గా చెప్పగలిగాడా, అదీ చెప్పలేకపోయాడు. సినిమా మొదలవటమే ప్రేక్షకుడికి బోరింగ్ గా ఉంటుంది. కథానాయకుడు ట్రావెల్ ఏజెన్సీ లో పని చేస్తాడని చెప్పడానికి, అతనిచేత ట్రావెల్ గురించి పెద్ద ప్రవచనమే ఇప్పిస్తాడు. కథలో వినోదం ఉండదు, భావోద్వేగాలు ఉండేవు, అసలు కథే లేనప్పుడు ఇవన్నీ ఎక్కడ ఉంటాయి. ప్రేక్షకుడు సినిమా మొదలైన దగ్గర నుంచి ఎప్పుడు సినిమా అయిపోతుందా అని తను కూర్చున్న కుర్చీలో అటు ఇటు తిరగడం, ఆవలింతలు, నిట్టూర్పులు ఇలా ఎంతో అసహనంగా కూర్చుంటాడు. దర్శకుడు ఈ సినిమాని అంతలా ప్రేక్షకుడిపై రుద్దడానికి ప్రయత్నం చేశాడు. కనీసం తను కథ ఏమి తీస్తున్నాడు, ఎటు పోతోంది, అసలు ఏమి చెప్పాలని అనుకున్నాడు, కథలో కోర్ పాయింట్ ఏంటి, ఒక మనిషిలో అసలు అంతమంది వుంటారా, ఇవన్నీ నమ్మగలిగేట్టు తీయగలమా? ఈ పాయింట్స్ ఏవీ దర్శకుడు ఆలోచించలేదు అనిపిస్తోంది. డబ్బులు పెట్టే నిర్మాత దొరికాడు, సినిమా తీశాడు, టికెట్ కొని వచ్చే ప్రేక్షకులు కథా పోయేది అనే చందాన ఈ సినిమా తీశాడు అనిపిస్తోంది. ఎందరో యువకులు అవకాశం కోసం ఎదురుచూస్తూ వుంటారు, చాలామందికి రాని అవకాశం ఈ యువ దర్శకుడికి వచ్చింది. మరి ఆ అవకాశాన్ని అతను ఎలా సద్వినియోగం చేసుకోవాలి, ఎలాంటి కథని తెరపై చూపించాలి, ప్రేక్షకులని ఎలా మెప్పించాలి అని అలోచించి సినిమా చెయ్యాలి. అసలు అటువంటిది ఏమీ లేకుండా కేవలం ఎదో ఒక పేలవమైన కథని పట్టుకొని రెండున్నర గంటలు ప్రేక్షకుడి సహనానికి పరీక్ష పెట్టే విధంగా తీశాడు. అక్కడక్కడా ఏవో ఒకటి రెండు హాస్య సన్నివేశాలు తప్పితే, సినిమాలో ఒక్క సన్నివేశం కూడా ప్రేక్షకుడిని రంజింప చెయ్యదు. మరీ సినిమాటిక్ గా కొన్ని అనిపిస్తాయి సన్నివేశాలు. ఇక ఆమె బుర్రలోకి ఆ ఆరుగురు వస్తున్నప్పుడు అసలు చూడలము ఆ సన్నివేశాలు. ఈ సినిమా గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది. ఇక నటీనటుల విషయానికి వస్తే ప్రియదర్శి పులికొండ కథ సరిగ్గా లేని ఇలాంటి సినిమా ఎలా వొప్పుకున్నాడో అర్థం కాదు. అతని పాత్ర ఏమీ బలంగా ఉండేది, అలాగే ఈ సినిమా అతనికి ఏ విధంగానూ ఉపయోగపడదు. అతనికి ఈ సినిమా వేస్టు అని చెప్పాలి. ఇక నభ నటేష్ పాత్ర సరిగ్గా డిజైన్ చెయ్యలేదు, అందుకని ఆమె పాత్ర మరీ బోర్ కొడుతుంది. దానికితోడు ఆమె ఆరుగురిలా అప్పుడప్పుడూ కనిపిస్తూ ఉంటుంది, ఒక్కరినే భరించటం కష్టం అనుకున్న సమయంలో ఆరుగురు అంటే ప్రేక్షకుడి భాధ అర్థం చేసుకోండి. బ్రహ్మానందం అవుట్ డేటెడ్ అయిపోయిన నటుడు, అతన్ని చూస్తే నవ్వు రాదు, జాలి వేస్తుంది. అతను ఒక లెజండరీ నటుడు, కానీ కేవలం ఒకటి రెండు సన్నివేశాలకి అతన్ని వాడుకోవటం హాస్యాస్పదం. మురళి గౌడ్ ఈమధ్య అన్ని సినిమాలలోనూ ఒకే పాత్రలో కనపడుతున్నారు. ఇందులో కూడా కథానాయకుడి తండ్రి, ఇలాంటివి ఇప్పటికి చాలానే చేశాడు అతను. అదే పాత్రలో చూడటం కొంచెం బోర్ గా ఉంటుంది. అనన్య డాక్టరుగా పరవాలేదు. ప్రియదర్శి స్నేహితులుగా విష్ణు, కృష్ణ తేజ బాగున్నారు. చివర్లో నిహారిక కొణిదెల అతిథి పాత్రలో మెరుస్తుంది. ఛాయాగ్రహణం పరవాలేదు, సంగీతం మామూలే. సినిమాలో కథ, భావోద్వేగాలు, వినోదం ఏమీ లేనప్పుడు మిగతావి ఎవునున్న అన్నీ మైనస్ అయిపోతాయి. చివరగా, 'డార్లింగ్' సినిమా ప్రచారాలు ఎక్కువ, విషయం తక్కువ అన్నట్టుగా వుంది. 'హనుమాన్' లాంటి ఒక పెద్ద విజయం సాధించిన నిర్మాతల దగ్గర నుండి ఒక కథ కమామీషు లేని, భావోద్వేగాలు లేని, వినోదం లేని ఒక చప్పటి 'డార్లింగ్' సినిమా వచ్చిందంటే కొంచెం ఆశ్చర్యం వేస్తుంది. నిర్మాతలు కథ విని సినిమా అవకాశాం ఇచ్చారో, లేదా ముందు సినిమా పెద్ద విజయం సాధించింది కాబట్టి, ఆ వచ్చిన డబ్బులో తరువాత ఒక చిన్న సినిమా చేసేస్తే సరిపోతుంది కథా అని చేశారో, ఈ 'డార్లింగ్' చూస్తే తెలుస్తుంది. ప్రేక్షకుడి సహనానికి పరీక్ష ఈ సినిమా అని చెప్పొచ్చు!

'క' సినిమాలో సెకండ్ హైయెస్ట్ పెయిడ్ ఎవరో తెలిస్తే షాకవుతారు

కిరణ్ అబ్బవరం నటించిన 'క' సినిమా నుండి కొన్ని రోజుల క్రితం టీజర్ విడుదలైంది. ఆసక్తికరంగా వున్న ఈ టీజర్ చూశాక, సినిమా వైవిధ్యంగా ఉంటుందని తెలుస్తోంది. సుజిత్, సందీప్ లు ఇద్దరూ ఈ సినిమాకి దర్శకత్వం వహించారు. సాయంత్రం మూడు గంటలు అవగానే ఆ గ్రామంలో చీకట్లు ముసురుకోవటం టీజర్ లో చూసాం. అలాగే కిరణ్ అబ్బవరం ఇందులో పోస్ట్ మేన్ గా కనిపిస్తాడు. ఒక వైవిధ్యమైన లుక్స్ తో ఈ సినిమా అతను వుండబోతున్నట్టుగా అర్థం అవుతోంది. అయితే ఈ టీజర్ లోనే ఒక డాగ్ ని కూడా చూస్తాము. ఆ డాగ్ సినిమాలో ఒక భాగం అని చెపుతున్నాడు కిరణ్ అబ్బవరం. మామూలుగా అయితే సినిమాలో కుక్కలు కావాలంటే ట్రైనింగ్ పొందిన డాగ్స్ ని తీసుకువస్తూ వుంటారు. కానీ ఈ సినిమాలో నటించిన డాగ్ మాత్రం ఆలా వచ్చింది కాదు. "అది ఒక స్ట్రీట్ డాగ్, దాన్ని తెచ్చి సుమారు 8 నెలలు నేనే ట్రైనింగ్ ఇచ్చాను. నా దగ్గర ఉండేట్టు చేసుకున్నాను, ఆ తరువాత కొన్ని నెలలు దానికి సరైన ఆహారం అది ఇచ్చి నా దగ్గర అది పూర్తిగా మచ్చిక అయ్యాక, పూర్తి ట్రైనింగ్ ఇచ్చి అప్పుడు సినిమా చిత్రీకరణ కోసం దానితో పని చేశాం," అని చెప్పారు కిరణ్ అబ్బవరం. ప్రస్తుతం ఈ డాగ్ కిరణ్ అబ్బవరం ఇంట్లో వుంది. ఈ సినిమాలో సెకండ్ హైయెస్ట్ పైడ్ యాక్టర్ ఎవరైనా వున్నారు అంటే అది ఈ డాగ్ మాత్రమే అని సరదాగా చిత్ర యూనిట్ సభ్యులు అనుకుంటూ వుంటారు. ఎందుకంటే స్ట్రీట్ డాగ్ అయినా, దానికి మంచి ఆహారం, దాని బాగోగులు చూసేందుకు గాను చాలా ఖర్చు పెట్టినట్టుగా తెలుస్తోంది. ఆ డాగ్ రోజూ మాంసాహారం లేకపోతే ముద్ద ముట్టదు అని తెలిసింది. అందుకని ఈ డాగ్ సెకండ్ హైయెస్ట్ పెయిడ్ యాక్టర్ ఈ సినిమాలో అని అంటూ వుంటారు చిత్ర యూనిట్. సినిమాలో ఈ డాగ్ ఒక ప్రముఖ పాత్ర పోషిస్తుంది అని కూడా తెలిసింది.

సుధా కొంగర ప్రాజెక్టు నుంచి తప్పుకున్న సూర్య?

దర్శకురాలు సుధా కొంగర – హీరో సూర్య కాంబినేషన్లో వచ్చిన 'సూరరైపోట్రు' చిత్రం ఘన విజయం సాధించింది. ఈ చిత్రం తర్వాత వీరిద్దరు 'పురనానూరు' అనే ప్రాజెక్టుకు కలిసి పనిచేయనున్నట్టు గతంలో ప్రకటించారు. ఇప్పుడు ఈ మూవీ నుంచి హీరో సూర్య తప్పుకున్నట్టు కోలీవుడ్ వర్గాల సమాచారం. సూర్య ప్లేస్‌లో శివకార్తికేయన్‌ను పెట్టి సుధా కొంగర ఈ ప్రాజెక్ట్ చేయబోతున్నట్లుగా కోలీవుడ్‌లో టాక్ వినబడుతోంది. దర్శకురాలు సుధా కొంగర – హీరో సూర్య కాంబినేషన్‌లో వచ్చిన 'సూరరైపోట్రు' చిత్రం ఘన విజయం సాధించింది. ఈ చిత్రం తర్వాత వీరిద్దరు 'పురనానూరు' అనే ప్రాజెక్టుకు కలిసి పనిచేయనున్నట్టు గతంలో ప్రకటించారు. ఇప్పుడు ఈ మూవీ నుంచి హీరో సూర్య తప్పుకున్నట్టు కోలీవుడ్ వర్గాల సమాచారం. మొదట ఈ చిత్రాన్ని సూర్య, జ్యోతిక కలిసి తమ సొంత నిర్మాణ సంస్థ 2డి ఎంటర్‌టైన్మెంట్ పతాకంపై నిర్మించనున్నట్లుగా ప్రకటన వచ్చిన విషయం తెలిసిందే. సుధా కొంగర ప్రాజెక్ట్ నుంచి సూర్య తప్పుకోవడానికి కారణం.. హీరో సూర్య ఇప్పటికే పలు చిత్రాల్లో నటిస్తున్నారు. ఇవన్నీ షూటింగ్ దశలో ఉన్నాయి. ఈ నేపథ్యంలో సుధా కొంగర ప్రాజెక్టుకు తన డేట్స్ సర్దుబాటు చేయలేకపోవడంతో సూర్య, అలాగే చిత్ర నిర్మాణం నుంచి 2డీ ఎంటర్‌టైన్మెంట్ తప్పుకున్నట్టు సమాచారం. అయితే ఇదే ప్రాజెక్ట్‌ను సూర్య స్థానంలో శివకార్తికేయన్ తో మరో నిర్మాణ సంస్థలో సుధా కొంగర దర్శకత్వం చేయనుందనేలా టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే ఓ నిర్మాణ సంస్థ ఈ కథను తెరకెక్కించేందుకు ముందుకు వచ్చినట్టు తెలుస్తోంది. అయితే దీనికి సంబంధించి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. సూర్య సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం ఆయన శివ దర్శకత్వంలో చేసిన 'కంగువ' చిత్రం విడుదలకు సిద్ధమవుతోంది. అక్టోబర్ 10న ఈ చిత్రాన్ని విడుదల చేయబోతున్నట్లుగా మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ సినిమా కాకుండా కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో మరో సినిమాను సూర్య ఓకే చేసి ఉన్నారు. అలాగే వెట్రిమారన్ దర్శకత్వంలో కూడా సూర్య ఓ ప్రాజెక్ట్ అనౌన్స్ చేశారు. ఆ సినిమాల గురించి వివరాలు తెలియాల్సి ఉన్నాయి.

నన్ను నేను నిర్వచించుకోవల్సి వస్తే..

"సినిమా ఇండస్ట్రీలో ఇన్నేళ్లగా ఉన్నా ప్రతి రోజు, ప్రతి పాత్ర కొత్తగానే ఉంటుంది. అయితే ఈ రంగంలో చేయాల్సింది, తెలుసుకోవల్సింది చాలా ఉందని నా భావన. సినిమాల్లో ఉన్న మ్యాజిక్కే అది" అని అంటోంది సమంత. మయోసైటీస్ వ్యాధితో కొంతకాలంగా సినిమాలకు విరామం ఇచ్చిన ఆమె మళ్లీ సినిమాలతో బిజీ కానుంది. ప్రస్తుతం తన సొంత బ్యానర్ ట్రాలాలా సంస్థలో 'మా ఇంటి బంగారం' చిత్రాన్ని ప్రకటించింది. అందులో ఆమె కథానాయిక. అలాగే బాలీవుడ్‌లో 'సిటాడెల్' సిరీస్ విడుదలకు సిద్ధమైంది. అలాగే సినిమా సిరీస్ చేయడానికి సిద్ధమైంది. తాజాగా ఆమె మాట్లాడుతూ "నేనెప్పుడూ కొత్త విషయాల్ని తెలుసుకోవాలనుకుంటా. ప్రతీదీ నేర్చుకోవాలనే కోరుకుంటా. నేనెప్పటికీ ఒక విద్యార్థినే. వచ్చే నెల నుంచి నా కొత్త సినిమా చిత్రీకరణను మొదలుపెట్టబోతున్నా. దాని కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నా. అందులోని పాత్ర కోసం ప్రత్యేకంగా సిద్ధమవుతున్నా. నా తదుపరి ప్రాజెక్టులో నాలోని నటనా నైపుణ్యాల్ని మెరుగుపరుచుకునేందుకు సహాయపడతాయని అనుకుంటున్నా. కొత్తగా మార్షల్ ఆర్ట్స్, ఆర్చరీ, గుర్రపు స్వారీ, కత్తిసాము లాంటి విలువిద్యల్లో శిక్షణ తీసుకుంటున్నా. ప్రతి విషయాన్ని నేర్చుకుంటున్నా. తెలియని విషయాల్ని తెలుసుకుంటున్నా. నన్ను నేను నిర్వచించుకోవల్సి వస్తే .మొదట నేను ఒక విద్యార్థిని అనే అంటాను. ఎన్ని సినిమాలు చేసినా, చేయబోయే పాత్రలు మనకెంతో నేర్పిస్తాయి. ప్రతి స్క్రిప్ట్‌తో విభిన్న పాత్రలోకి, వింత ప్రపంచంలోకి అడుగుపెట్టేలా చేస్తాయి" అని సామ్ చెప్పారు.

సత్తా చాటారు ఛాన్స్ అందుకున్నారు..!

టాలెంట్ ఉన్న వారికి ఇప్పుడు అవకాశాలు అందిపుచ్చుకోవడం పెద్ద కష్టమేమి కాదనిపిస్తుంది. ఇదివరకు చేస్తే సినిమాలే చేయాలి అప్పుడే తమకు గుర్తింపు వస్తుందని అనుకునే వారు. కానీ ఈమధ్య వెబ్ సీరీస్ లతో కూడా అదరగొడుతున్న వారు ఉన్నారు. ప్రేక్షకులకు తమ స్టోరీ టెల్లింగ్ చెప్పేందుకు డిజిటల్ రంగాన్ని కూడా సరైన వేదికగా చేసుకుంటున్నారు. ఈ క్రమంలో ముందు ఇక్కడ సత్తా చాటి ఆ క్రేజ్ తో సినిమా ఛాన్సులు అందుకుంటున్నారు. ఈమధ్య ఇలా వెబ్ సీరీస్ లతో మెప్పించి స్టార్ ఛాన్సులు అందుకున్న వారు చాలామంది ఉన్నారు. %ూశ్రీఖుఎఖఅఎబ్వ / రాఖీునవను: 3.75% ఖీబశ్రీశ్రీంఎతీవవఅ ాూశ్రీంశీ =ఋుం% – క్యాన్సర్ తో చిన్నారి పోరాటం.. అడివి శేష్ స్పెషల్ సర్ ప్రైజ్ అందులో మొదటిగా చెప్పుకుంటే ఆల్ఫా డైరెక్టర్ శివ్ రావేల్ గురించి చెప్పుకోవాలి. ది రైల్వే మ్యాన్ అనే వెబ్ సీరీస్ తో డైరెక్టర్ గా తన టాలెంట్ చూపించాడు శివ్ రావేల్. అంతకుముందు ధూమ్ 3 కి అసిస్టెంట్ డైరెక్టర్ గా కూడా పనిచేశాడు. రైల్వే మ్యాన్ చూసి యష్ రాజ్ ఫిలింస్ వారు ఆల్ఫా ఛాన్స్ ఇచ్చారు. ఇక ఆల్ఫా కథ విషయానికి వస్తే లేడీ స్పై కాన్సెప్ట్ తో అలియా భట్, శార్వరీ వాఘ్ లతో ఈ సినిమా తెరకెక్కించారు. సినిమాలో యాక్షన్ సీన్స్ అదిరిపోతాయని తెలుస్తుంది. సినిమాపై స్టార్స్ కూడా చాలా నమ్మకంగా ఉన్నారు. %ూశ్రీంశీ =ఋుం% – మిస్టర్ బచ్చన్.. మరో బిగ్ టాస్క్ కంప్లీట్! ఇలానే మరో వెబ్ సీరీస్ డైరెక్టర్ ఈసారి వెండితెర మీద తన ప్రతిభ చాటాలని చూస్తున్నాడు. కీర్తి సురేష్ లీడ్ రోల్ లో తెరకెక్కుతున్న రఘు తాత సినిమాను డైరెక్ట్ చేశారు సుమన్ కుమార్. తన విలేజ్ కోసం మహిళ చేసే ఫైట్ బ్యాక్ డ్రాప్ తో ఈ సినిమా వస్తుంది. సుమన్ కుమార్ కూడా ఫర్జి, ఫ్యామిలీ మ్యాన్, గన్స్ అండ్ గులాబ్స్ సినిమాకు రైటర్ గా పనిచేశారు. రఘు తాత ప్రచార చిత్రాలు ఇప్పటికే ప్రేక్షకుల్లో అంచనాలు పెరిగేలా చేశాయి. ఇదే క్రమంలో యూట్యూబర్ గా కెరీర్ మొదలు పెట్టి కల్లూరి సలాయ్, తిరువల్లూవర్ సర్వీసెస్ వెబ్ సీరీస్ లను డైరెక్ట్ చేసిన డ్యూడ్ విక్కీ కి కూడా సినిమాను డైరెక్ట్ చేసే ఛాన్స్ వచ్చింది. నయనతార లీడ్ రోల్ లో డ్యూడ్ విక్కీ డైరెక్షన్ లో మన్నన్ గట్టి 1960 సినిమా వస్తుంది. ఈ సినిమా దాదాపు షూటింగ్ పూర్తయినట్టు తెలుస్తుంది. సౌత్ లో అదరగొడుతూ జవాన్ తో బాలీవుడ్ లో కూడా సూపర్ హిట్ అందుకున్న నయనతార ఈ సినిమాతో మరో హిట్ కొట్టాలని చూస్తుంది. %ూశ్రీంశీ =ఋుం% – ఫోటో స్టోరి: రియా క్యూట్‌నెస్ ఓవర్ లోడెడ్ ఇక సీనియర్ భామ కాజోల్, కృతి సనన్ ఇంపార్టెంట్ రోల్స్ లో వస్తున్న సినిమా దో పత్తి.. ఈ సినిమాను శశాంక్ చతుర్వేది డైరెక్ట్ చేస్తున్నారు. ఆయనకు ఇదే తొలి సినిమా. ఐతే ఈ సినిమా ఓటీటీలో రిలీజ్ అవుతుందని తెలుస్తుంది. దిల్ వాలే తర్వాత కాజోల్, కృతి సనన్ కలిసి నటిస్తున్న ఈ సినిమాపై కూడా ఆడియన్స్ లో మంచి అంచనాలు ఉన్నాయి. ఇలా కొత్త దర్శకులు అయినా కూడా ఇదివరకు వారు చేసిన వర్క్ నచ్చి భామలంతా కూడా ఛాన్సులు ఇస్తున్నారు. అయితే ఇలా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగ పరచుకుంటే డైరెక్టర్ గా వెండితెర మీద కూడా వారు కెరీర్ సక్సెస్ ఫుల్ గా కొనసాగించే ఛాన్స్ ఉంటుంది.

అందమైన భామలే కాదు...ఆస్తుల్లోనూ అంతకు మించే!

సక్సెస్ అయితే హీరోయిన్లకు డిమాండ్ పీక్స్ లో ఉంటుంది. ఫేం లో ఉన్నంత కాలమే సంపాదిం చుకోవాలి అన్న రూల్ ప్రకారమే దాదాపు హీరోయిన్లు అంతా పనిచేస్తారు. ఆరంభంలో హీరోయిన్ల కెరీర్ వేల నుంచి మొదలై అటు పై లక్షలకు, కోట్లకు పడగెత్తుతుంది. అలా కెరీర్ ప్రారంభించి కోట్ల రూపాయల ఆస్తులు కూడబెట్టిన భామలెంతో మంది. అందాల త్రిష రెండు దశాబ్దాల చిత్ర పరిశ్రమలో కొనసాగుతోంది. కొంత కాలంగా అమ్మడు ఒక్కో సినిమాకి 6 నుంచి 10 కోట్ల మధ్యలో ఛార్జ్ చేస్తోంది. మొత్తం ఆస్తుల విలువ 100కోట్లు. ప్రస్తుతం త్రిష చిరంజీవి, కమల్ హాసన్ సినిమాల్లో నటిస్తోంది. ఇంకా కొత్త సినిమాలు కమిట్ అయింది. వాటి వివరాలు ప్రకటించాల్సి ఉంది. అలాగే పూజాహెగ్డే కెరీర్ పీక్స్ లో ఉండగా టాలీవుడ్ నుంచి బాలీవుడ్ కి వెళ్లి రేసులో వెనుకబడింది. ప్రస్తుతం అమ్మడి డిమాండ్ ఒక్కో సినిమాకి నాలుగు కోట్ల వరకూ డిమాండ్ చేస్తోంది. తెలుగు, తమిళ్ లో ఒక్కో సినిమా చొప్పున పని చేస్తోంది. అడివి శేష్ స్పెషల్ సర్ ప్రైజ్ పూజాహెగ్డే ఆస్తుల విలువ రూ.55 నుంచి రూ.60 కోట్ల వరకూ ఉన్నట్లు అంచనా. అలాగే చందమామ కాజల్ అగర్వాల్ సుదీర్ఘ కాలంగా నటిగా కొనసాగుతోంది. ఈ భామ మూడు నుంచి 4 కోట్ల మధ్యలో తీసుకుం టుంది. ఈ అమ్మడి ఆస్తుల విలువ రూ.60 నుంచి రూ.65 కోట్ల వరకు ఉంటాయట. ఇక నేషనల్ క్రష్ రష్మిక మందన్న కెరీర్ కొన్నాళ్లగా జెట్ స్పీడ్ తో దూసుకుపోతుంది. పట్టిందల్లా బంగారమే అవుతోంది. ఈ అమ్మడు సినిమాకు రూ.5 నుంచి రూ.6 కోట్లు తీసుకుంటోందిట. ఆమె ఆస్తుల విలువ రూ.70 నుంచి రూ.80 కోట్ల మధ్యలో ఉన్నట్లు సమాచారం. అలాగే రకుల్ ప్రీత్ సింగ్ సినిమాకు రూ.3.5 కోట్ల వరకు తీసుకుంటుందిట. ఆమె ఆస్తుల విలువ రూ.50 నుంచి రూ.55 కోట్ల మధ్యలో ఉంటుందని అంచనా. అలాగే కీర్తి సురేష్ అలియాస్ మహానటి కెరీర్ ఆ మధ్య స్లో అయినా మళ్లీ స్పీడందుకుంది. బాలీవుడ్ అవకాశాలు కూడా అందుకుంటుంది. ఒక్కో సినిమాకు రూ.4 కోట్ల వరకూ తీసుకుంటుందని సమాచారం.

ఓరుగల్లును ముంచెత్తుతున్న వానలు

hmtv
వరంగల్ జిల్లాలో
విస్తారంగా వర్షాలు

వరంగల్, జూలై : ఉమ్మడి వరంగల్ జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. మరోవైపు ములుగు జిల్లాలోని బొగతా జలపాతానికి వరద నీరు పోటెత్తింది. దీంతో పర్యాటకులను అనుమతించటం లేదు.ఉమ్మడి వరంగల్ జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో తెలంగాణ నయాగార పిలుచుకునే ములుగు జిల్లాలోని బొగత జలపాతానికి వరద నీరు పోటెత్తింది. ములుగు జిల్లాతో పాటు ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తుండటంతో పైనుంచి వచ్చే వరదతో జలపాతం ఉప్పొంగుతోంది. చూపరులకు కనుల విందు చేస్తోంది.దీంతో వివిధ ప్రాంతాల నుంచి పర్యాటకులు బొగత సందర్శనకు వస్తుండగా, ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టారు. బోగత జలపాతం వద్ద నో ఎంట్రీ బోర్డు పెట్టేశారు. దీంతో దూర ప్రాంతాల నుంచి వస్తున్న సందర్శకులు నిరాశతో వెనుదిరుగుతుండగా, ప్రమాదాల నివారణకు అందరూ సహకరించాలని అక్కడి అధికారులు కోరుతున్నారు.బోగత వాటర్ ఫాల్స్ కు ఎగువన ఛత్తీస్ గడ్ రాష్ట్రంలో వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి. దీంతో ములుగు జిల్లాలోని వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ఆ వరద నీరు కాస్త బోగతకు పోటెత్తుతుండటంతో జలపాతం వద్ద ఉధృతి పెరుగుతోంది. ప్రమాదకర స్థితిలో ప్రవహిస్తుండటంతో అధికారులు బోగత సందర్శనను నిలిపి వేశారు. శుక్రవారం భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటం, దాంతో జలపాతానికి మరింత వరద చేరే ఛాన్స్ ఉండంతో అటవీ, పోలీస్ శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. వరద పోటెత్తడం వల్ల ప్రమాదాలు పొంచి ఉన్నాయని అటవీశాఖ సిబ్బంది, పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఈ మేరకు వరద, లోతట్టు ప్రాంతాలకు ప్రజలు ఎవరూ వెళ్లకూడదని ములుగు జిల్లా వాజేడు పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లెక్సీ బోర్డు ఏర్పాటు చేశారు. ప్రమాదాలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పర్యాటకులకు వర్షాలు తగ్గేంత వరకు బోగత వద్దకు ఎంట్రీ ఉండదని స్పష్టం చేశారు. ఇందుకు ప్రజలు కూడా సహకరించాలని కోరారు.భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో ఓపెన్ కాస్ట్ లో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. భూపాలపల్లి కేటికే-2, కేటీకే -3 ఓపెన్ కాస్ట్ లో గనులోకి వరద నీరు చేరి 6 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి అంతరాయం కలిగింది. దీంతో సింగరేణికి సుమారు రెండు కోట్ల వరకు నష్టం వాటిల్లిందని అధికారులు అంచనా వేస్తున్నారు. కాగా తాడిచెర్ల ఓపెన్ కాస్ట్ లో వరద నీరు చేరడంతో 4 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి అంతరాయం కలిగిగింది.భారీ వర్షాల వల్ల కాటారం?మేడారం రహదారిపై రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కేశవాపూర్?-పెగడపల్లి మధ్య ఉన్న పెద్దవాగు, బొర్రవాగులు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో ఆ మార్గంలో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఇదిలాఉంటే మహదేవపూర్ మండలం చంద్రుపల్లి వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో అన్నారం చంద్రుపల్లి మధ్య రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కాగా కాటారం మండలంలో వాగులో ఓ బొలెరో వాహనం కొట్టుకుపోయింది. గంగాపురి?మల్లారం గ్రామాల మధ్య కాజ్ వే పై నుంచి వరద నీరు ప్రవహిస్తుండగా, బొలెరో వాహనం కొట్టుకుపోగా, అందులో ఉన్న డ్రైవర్ మాత్రం ప్రాణాలతో బయటపడ్డాడు.ఉమ్మడి వరంగల్ జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఉమ్మడి వరంగల్ లోని ములుగు, మహబూబాబాద్ జిల్లాల్లో శుక్రవారం అతి నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఈ రెండు జిల్లాలకు రెడ్ అలర్ట్ ప్రకటించింది. ఇక జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హనుమకొండ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. ఇక శనివారం కూడా భారీ వర్షాల ప్రభావం కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఈ మేరకు శనివారం జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది

షాడో కేబినెట్ తోనవీన్ పట్నాయక్

భువనేశ్వర్,జూలై : ఇటీవల జరిగిన ఒడిశా అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించి.. కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అంతకుముందు వరుసగా 5 సార్లు బిజు జనతా దళ్.. గెలిచి ఆ పార్టీ అధినేత నవీన్ పట్నాయక్ ఏకంగా 25 ఏళ్ల పాటు ఏకచత్రాధిపత్యంగా ఒడిశా రాష్ట్రాన్ని పాలించారు. అయితే ఇటీవల జరిగిన ఎన్నికల్లో బీజేడీ ఘోర పరాభవాన్ని మూటగట్టుకోవడంతో.. నవీన్ పట్నాయక్.. సీఎం సీటు నుంచి దిగిపోయారు. ఈ క్రమంలోనే కొత్తగా ఏర్పడిన బీజేపీ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు నవీన్ పట్నాయక్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. ప్రజలకు ప్రభుత్వాన్ని జవాబుదారీగా ఉంచేందుకు షాడో కేబినెట్ ఏర్పాటు చేశారు. 50 మంది బీజేడీ ఎమ్మెల్యేలకు పలు శాఖలను కేటాయించారు. దీంతో మన దేశ చరిత్రలోనే ఓడిపోయిన పార్టీ తమ ఎమ్మెల్యేలకు శాఖలు కేటాయించి.. బీజేడీ రికార్డుల్లోకి ఎక్కింది.ఒడిశాలో బీజేపీ ప్రభుత్వం కొలువుదీరగా.. మోహన్ మాంఝీ ముఖ్యమంత్రిగా ఎన్నికయ్యారు. ఈ క్రమంలోనే బీజేపీ ప్రభుత్వానికి చెక్ పెట్టడంతోపాటు.. ప్రజలకు జవాబుదారీని చేసేందుకు నవీన్ పట్నాయక్ షాడో క్యాబినెట్‌ను ఏర్పాటు చేశారు. బీజేడీకి చెందిన 50 మంది ఎమ్మెల్యేలకు శాఖలు కేటాయించారు. మాజీ ఆర్థిక మంత్రి ప్రసన్న ఆచార్యకు.. ఆర్థిక శాఖ పర్యవేక్షణ బాధ్యతలను అప్పగించారు. పరిపాలన, ప్రజా ఫిర్యాదులను ఎమ్మెల్యే ప్రతాప్ దేబ్ పర్యవేక్షించనున్నారు. మాజీ మంత్రి నిరంజన్ పూజారి.. గృహ, ఆహారం, వినియోగదారుల సంక్షేమ శాఖలు చూసుకోనున్నారు. ఈ నేపథ్యంలోనే షాడో కేబినెట్‌కు సంబంధించిన ఉత్తర్వులను బీజేడీ జారీ చేసింది.అయితే బీజేడీ నేతృత్వంలో.. మాజీ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ ఏర్పాటు చేసిన ఈ షాడో కేబినెట్‌కు ఎలాంటి అధికారాలు ఉండవు. పైగా ఇది ప్రభుత్వ అధికారిక సంస్థ కూడా కాదు. ఇక జూలై 22 వ తేదీ నుంచి ఒడిశా అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరుగనున్నాయి. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వంలోని ఆయా శాఖల నిర్ణయాలు, విధానాలను పరిశీలించేందుకు గాను షాడో కేబినెట్‌ను నియమించారు. ఇక బడ్జెట్ సమావేశాల బాధ్యతను ఈ షాడో కేబినేట్‌కు అప్పగించారు. దీంతో అసెంబ్లీలో చర్చ సమయంలో ఆయా శాఖలను పర్యవేక్షించే బీజేడీ ఎమ్మెల్యేలు.. సంబంధిత మంత్రులను ప్రశ్నలతో ఉక్కిరిబిక్కిరి చేయనున్నారు. ఇలా చేయడం వల్ల సీఎం మోహన్ మాఝీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వానికి చెక్ పెట్టనున్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఒక రాష్ట్రంలో షాడో కేబినెట్ ఏర్పాటు చేయడం మన దేశంలో ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఇలాంటి షాడో కేబినెట్‌లు విదేశాల్లో ఉంటాయి. ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, కెనడా, బ్రిటన్‌లో ప్రతిపక్ష పార్టీలు షాడో కేబినెట్‌లు ఏర్పాటు చేస్తూ ఉంటాయి. కెనడాలో షాడో కేబినెట్ సభ్యులను ప్రతిపక్ష విమర్శకుడుగా వ్యవహరిస్తారు. ఇక బ్రిటన్‌లోని షాడో కేబినెట్‌లో ఎక్కువ మంది సీనియర్ ప్రతిపక్ష సభ్యులు ఉంటారు. అధికార పార్టీకి చెందిన ప్రతీ మంత్రికి ఒక షాడో నేతను నియమిస్తారు. ఆ మంత్రి పనితీరు, అభివృద్ధి విధానాలను వారు క్షుణ్ణంగా అధ్యయనం చేసి ఆ మంత్రులు తీసుకునే నిర్ణయాలు, చర్యలకు వారిని బాధ్యులుగా చేస్తారు. దీంతో ఆ ప్రభుత్వాన్ని ఇరుకునపెట్టేందుకు ప్రతిపక్ష పార్టీ ఇలాంటి షాడో కేబినెట్‌ను ఏర్పాటు చేస్తూ ఉంటుంది.

ఆందోళనకు బీజేపీ వ్యూహం

హైదరాబాద్, జూలై : తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుపై పోరుకు భారతీయ జనతా పార్టీ సన్నద్ధమవుతోంది. వందరోజుల హామీలు 8 నెలలైన అమలు చేయకపోగా.. డిక్లరేషన్ల పేరుతో ఆయా వర్గాలను వంచించారంటూ టీబీజేపీ నిరసన సభలకు సన్నాహకాలు చేస్తోంది. ఓ వైపు అధికార కాంగ్రెస్ ఆరు గ్యారంటీల్లో మెజారిటీ అమలు చేస్తున్నామని.. ఒక్కో హామీ నెరవేరుతోందంటూ సంబరాలు చేసేందుకు రెడీ అవుతోంది. దానికి పోటాపోటీగా విపక్ష బీజేపీ అటకెక్కిన మరిన్ని హామీలంటూ ఆందోళనలకు శ్రీకారం చుడుతోంది. రాష్ట్రంలో మరికొద్ది రోజుల్లో రానున్న లోకల్ బాడీ ఎన్నికలే లక్ష్యంగా అన్ని పార్టీలు పావులు కదుపుతున్నాయి. అందుకు అధికార హస్తం పార్టీ సైతం హామీలు అమలు చేస్తున్నామంటూ ప్రజల్లోకి వెళ్లేందుకు ఉత్సావాల పేరిట కార్యక్రమాలకు రూపకల్పన చేస్తోంది. అయితే ప్రతిపక్ష పాత్రలోకి పరకాయ ప్రవేశం చేసిన కమలం పార్టీ ప్రభుత్వ వైఫల్యాలను జనంలోకి తీసుకెళ్లాలని గట్టిగా నిర్ణయించుకుంది. ఇప్పటికే నిరుద్యోగుల సమస్యలపై బీజేవైఎం రోడ్లెక్కి ధర్నాలు, పార్టీ కార్యలయాల ముట్టడిలు చేపట్టగా.. మహిళలకు రక్షణ లేదంటూ మహిళా మోర్చా ఆధ్వర్యంలో ఇటీవల ధర్నాచౌక్?లో భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాడానికి ఆయా జిల్లా కేంద్రాల్లో డిక్లరేషన్ల పేరుతో భారీ సభలు పెట్టి హామీలు ఇచ్చి అరకొరగా అమలుతో ప్రజలను మోసం చేస్తోందని బీజేపీ ఆరోపిస్తోంది. కాంగ్రెస్ ఎక్కడైతే డిక్లరేషన్లు పెట్టిందో అక్కడే అదే వర్గాల ప్రజలతో నిరసన సభలకు కాషాయ దండు స్కెచ్ వేసింది. కాంగ్రెస్ చేస్తోన్న మోసాలను తాము అక్కడే డిక్లేర్ చేస్తామంటూ కమలం నేతలు చెబుతున్నారు. నిరుద్యోగులకు రాహుల్ గాంధీ, రేవంత్ ఎక్కడైతే సీటీ సెంట్రల్ లైబ్రరీ దగ్గర జాబ్ క్యాలెండర్ హామీ ఇచ్చారో అక్కడి నుంచే పోరాటానికి బీజేపీ రెడీ అయింది.. వరంగల్?లో కాంగ్రెస్ రైతు డిక్లరేషన్ ఇచ్చిన చోటే రైతులతో అతిపెద్ద నిరసన సభ పెట్టి హస్తం పార్టీ మోసాన్ని డిక్లేర్ చేస్తామని బీజేపీ నేతలు చెప్పారు. చేవెళ్లలో ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్, సరూర్ నగర్?లో యూత్ డిక్లరేషన్, కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్, హైదరాబాద్?లో మైనార్టీ డిక్లరేషన్లు కాంగ్రెస్ ప్రకటించింది. ఆయా ప్రాంతాల్లోనే హామీలు అమలు వైఫల్యాలను ఎండగట్టాలని.. భారీ నిరసన సభలతో రేవంత్ సర్కారు మోసాలను ప్రజలకు వివరిస్తామని బీజేపీ అంటోంది కమలం పార్టీ. మొత్తంగా రాష్ట్రంలో అధికార విపక్షాల మధ్య మరో ఆసక్తికర పోరు నెలకొంది.

శ్రావణ మాసం నుంచి టీఆర్ఎస్సే

BRS
భారత రాష్ట్ర సమితి

హైదరాబాద్, జూలై : : కొన్ని సెంటిమెంట్లు బలంగా పాతుకుని పోతాయి. ప్రజల గుండెల్లో శాశ్వత ముద్రను వేస్తాయి. సాధారణంగా ఒక ఇంటిని మారి మరో ఇంటికి వెళ్లగానే మనసులో ఏదో తెలియని వెలితి కనిపిస్తుంది. ఖాళీ చేసి వచ్చిన చుట్టుపక్కల ఉన్నవారితో సాంగత్యం, ఆ ఇంటిపై పెంచుకున్న మమకారం, అనుబంధాలు, ఆప్యాయతలు కొత్తగా చేరిన ఇంటి చుట్టుపక్కల వాతావరణంతో కలవడానికి కొంత సమయం పడుతుంది. దశాబ్దం క్రితం ఉద్యమంలో కీలక పాత్ర వహించిన పార్టీగా టీఆర్ఎస్ కు మంచి పేరు ఉంది. ఆ పేరు బలంతోనే కేసీఆర్ అధికారంలోకి వచ్చారు. అదే సెంటిమెంట్ తో రెండోసారి కూడా అధికారంలోకి వచ్చారు. అయితే రెండో సారి అధికారంలోకి వచ్చాక కేసీఆర్ కు జాతీయ రాజకీయాలపై మోజు పెరిగింది. మరి ఏ జ్యోతిష్కుడు చెప్పాడో..ఎవరు సూచించారో బిష్త్రగానీ పార్టీ పేరును టీఆర్ఎస్ నుంచి బీఆర్ఎస్ కు మార్చేశారు. కనీసం తన సన్నిహితులైన మంత్రులు, అధికారులకు కూడా చెప్పకుండా పార్టీ పేరును బీఆర్ఎస్ గా మార్చే నిర్ణయం తీసుకున్నారు.ఎప్పుడైతే పార్టీ పేరు మారుస్తూ నిర్ణయం తీసుకున్నారో అప్పటినుంచి కేసీఆర్ కు కష్టాలు దాపురించాయి. గతేడాది కవిత అరెస్టుతో మొదలైన కష్టాలు..తదనంతరం అసెంబ్లీ ఎన్నికలలో అధికారం కోల్పోవడం, పార్లమెంట్ ఎన్నికలలో సున్నా ఫలితాలు, మరో పక్క వెంటాడుతున్న కేసులు, పార్టీ నుంచి వలసలు..ఈ పరిణామాల మధ్య పార్టీ భవితవ్యమే ప్రశ్నార్థకంగా మారింది. దీనితో బీఆర్ఎస్ శ్రేణులు, పార్టీ ప్రముఖుల నుంచి అధినేత కేసీఆర్ ను పార్టీ పేరు మార్చాల్సిందిగా డిమాండ్లు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. టీఆర్ఎస్ పేరులో తెలంగాణ అస్తిత్వం ఉందని..అదే బీఆర్ఎస్ అనగానే అస్తిత్వాన్ని కోల్పాయామని కార్యకర్తలు చెబుతున్నారు. గతంలో కూడా ఇదే ప్రతిపాదన కేసీఆర్ ముందుకు రాగా పార్టీ పేరు మార్చే ప్రసక్తే లేదని ప్రకటించారు. ఈ విషయంలో పునరాలోచించాలని పార్టీ సీనియర్లు ఎన్నిసార్లు కేసీఆర్ కు తమ విన్నపాలు వినిపించినా గులాబీ బాస్ కేర్ చేయలేదు. పైగా పార్టీ మార్చడం అవమానకరంగా భావిస్తూ వచ్చారు.రాజకీయాలను పట్టుకువేళ్లాడితే ఇక్కడ పార్టీ ఖాళీ అయ్యే పరిస్థితి కనిపిస్తోంది. కేసీఆర్ మేనల్లుడు హరీష్ రావుకు కూడా బీఆర్ఎస్ పేరు మార్పు ఇష్టం లేనప్పటికీ మామ నిర్ణయం కాదనలేక ఇన్నాళ్లు సైలెంట్ గా ఉన్నారు. రీసెంట్ గా జరిగిన ఓ సమావేశంలో పాత టీఆర్ఎస్ కండువాతో దర్శనమిచ్చారు. అయితే ఇది యాధృచ్ఛికమా లేక కావాలనే తన వ్యతిరేకత తెలపడానికా అని పార్టీ వర్గాలు చర్చించుకుంటున్నాయి. రీసెంట్ గా బండి సంజయ్ హరీష్ రావు బీజేపీలోకి రావాలనుకుంటే తమకేమీ అభ్యంతరం లేదని అన్నారు. దీనితో హరీష్ రావు పార్టీ మారతున్నారనే ప్రచారం ఊపందుకుంది. ఇప్పుడు హఠాత్తుగా టీఆర్ఎస్ కండువా ఎందుకు మార్చుకోవాల్సి వచ్చిందో అని పార్టీ వర్గాలు చర్చించుకుంటున్నాయి.ఇవన్నీ పక్కన పెడితే మొదటినుంచి సెంటిమెంట్ కే విలువనిచ్చే కేసీఆర్ మదిలో కూడా జరుగుతున్న పరిణామాలపై మనసులో ఆందోళన మొదలయింది. తాము తప్పు ఎక్కడ చేశామనే అంతర్మధనానికి లోనవుతున్నారు. అంతగా ప్రజావ్యతిరేకత ఎందుకు పెరిగిపోయిందో అర్థంకాని పరిస్థితిలో ఉన్నారు. అందుకే రాబోయే శ్రావణ మాసంలో మంచి ముహూర్తం చూసుకుని మళ్లీ బీఆర్ఎస్ ను టీఆర్ఎస్ గా మార్చే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. కనీసం పేరు మార్పుతోనైనా పార్టీకి కలిసి వస్తుందేమో..తిరిగి పూర్వ వైభవం రావచ్చేమో అని భావిస్తున్నట్లు సమాచారం.

పొత్తులు... కత్తులు

BHARAT RASHTRA SAMITHI
భారత రాష్ట్ర సమితి

హైదరాబాద్, జూలై : భారత రాష్ట్ర సమితి పార్టీ బీజేపీలో విలీనం లేదా పొత్తు కోసం చర్చలు పూర్తయ్యాయని కొద్ది రోజులుగా చర్చ జరుగుతోంది. కేటీఆర్, హరీష్ రావు ప్రత్యేకంగా వారం రోజుల పాటు ఢిల్లీలో మకాం వేసి వచ్చిన తర్వాత ఈ ప్రచారం ఊపందుకుంది. అయినా బీఆర్ఎస్ వైపు నుంచి ఖండన ప్రకటనలు రావడం లేదు. ఢిల్లీలో చర్చలు జరిపారని భావిస్తున్న హరీష్ రావు, కేటీఆర్ సైలెంట్ గా ఉండటంతో ఆ చర్చలు నిజమని అందరూ నమ్ముతున్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర బీజేపీ నేతల్లో ఏకాభిప్రాయం కోసం హైకమాండ్ సంప్రదింపులు జరుపుతున్నట్లుగా చెబుతున్నారు. బీఆర్ఎస్ పార్టీతో పొత్తా లేకపోతే విలీనమా అన్న అంశాలపై అభిప్రాయసేకరణ జరుపుతున్నారు. ముగ్గురు ఎంపీలు బీఆర్ఎస్‌తో అసలు ఎలాంటి సంబంధాలు పెట్టుకోవద్దని గట్టిగా పట్టుబడుతున్నారని అంటున్నారు. ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీతో విలీనం చేసుకున్నా.. పొత్తులు పెట్టుకున్నా అది బీజేపీకి నష్టం చేస్తుందని వారు వాదిస్తున్నారు. బీఆర్ఎస్ బలహీనపడుతోందని ఆ పార్టీ ఓటు బ్యాంక్ క్రమంగా బీజేపీకి దగ్గరవుతోందని చెబుతున్నారు. ఇలాంటి సమయంలో వారితో పొత్తులు లేదా విలీనం అనే రాజకీయ పరిణామాలు సంభవిస్తే.. అది బీజేపీకి మైనస్ అవుతుందని వారు గట్టిగా చెబుతున్నారు. మరో ఇద్దరు ఎంపీలతో పాటు కొంత మంది సీనియర్ నేతలు బీఆర్ఎస్ పార్టీని విలీనం చేసుకోవడం మంచిదనేని హైకమాండ్ కు చెబుతున్నారు. ఉద్యమ పార్టీగా ఆ పార్టీకి గ్రౌండ్ లెవల్‌లో క్యాడర్ ఉందని ఆ పార్టీ క్యాడర్ వల్ల బీజేపీ ఆటోమేటిక్ గా బలపడుతుందని చెబుతున్నారు. మిగిలిన ముగ్గురు ఎంపీలు హైకమాండ్ పార్టీకి ఏది మంచిదో అదే నిర్ణయం తీసుకోవాలని సూచిస్తున్నట్లుగా తెలుస్తోంది. పార్టీ నేతలంతా ఏకాభిప్రాయానికి రాలేకపోతూండటంతో ఈ అంశంపై పార్టీ హైకమాండ్ ఇంకా సంప్రదింపులు జరుపాలని అనుకుంటోంది. ఈ కారణంగానే ప్రకటన ఆలస్యమవుతోందని బీజేపీ వర్గాలు అంటున్నాయి. బీఆర్ఎస్ రాజ్యసభ పక్షం బీజేపీలో విలీనం ఖాయమని ఇప్పటికే చెబుతున్నారు. పరిస్థితుల్ని బట్టి పార్టీ విలీనంపై మాట్లాతారని అనుకున్నారు. బీజేపీ పార్టీలో వచ్చే వ్యతిరేకతను బట్టే కాస్త తగ్గుతున్నారని అంటున్నారు. రెండు పార్టీలు విలీనం అయితే ..త తర్వాత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సంగతి చూడవచ్చన్న ఆలోచనతో పార్టీ మారాలనుకుంటున్న కొంత మంది నేతల్ని బీఆర్ఎస్ నేతలు ఆపుతున్నట్లుగా తెలుస్తోంది.

డేంజర్ బెల్ మ్రోగిస్తున్న డెంగీ



కరీంనగర్, జూలై : ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో విష జ్వరాలు విజృంభించాయి. డెంగీ ఫీవర్ డేంజర్ బెల్ మోగిస్తుంది. సీజనల్ వ్యాధులు ప్రజల్ని భయాందోళనకు గురిచేస్తున్నాయి. వైరల్ ఫీవర్స్ తో పాటు డెంగ్యూ కేసులు రోజురోజుకు పెరుగుతున్నాయి. జ్వర పీడితులతో ఆసుపత్రులన్ని కిటకిటలాడుతున్నాయి. ఇప్పటికే డెంగ్యూ జ్వరంతో వేములవాడ మండలంలో ఒకరు, సుల్తానాబాద్ లో మరొకరు ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు.రోజుకు రెండు డెంగీ కేసులు నమోదు అవుతున్నాయి. కరీంనగర్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో గురువారం ఒక్కరోజే మూడు కేసులు నమోదయ్యాయి. విషజ్వరాలు, డెంగీ కేసుల పట్ల వైద్యాధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. కావలసిన మందులు, బెడ్స్ సిద్దం చేశారు.వానకాలం నేపథ్యంలో వాతావరణ మార్పులు వచ్చి వ్యాదులు ప్రజల్ని వణికిస్తున్నాయి. జ్వరం, దగ్గు, జలుబుతో ఇబ్బందిపడుతున్న వారి సంఖ్య రోజు రోజుకు పెరుగుతుంది. దీంతో జిల్లాలోని ఆసుపత్రులు పేషెంట్లతో కిటకిటలాడుతున్నాయి. కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఓపి పెరిగింది. గత వారం రోజులుగా రోజుకు వెయ్యి మందికి పైగా ఔట్ పేషెంట్ లు హాస్పిటల్ లో వైద్యం పొందుతున్నారుఇందులో ఎక్కువగా సీజనల్ వ్యాధుల వారే ఉన్నట్లు డాక్టర్లు తెలిపారు. డాక్టర్లకు చూపించుకునేందుకు వందలాది మంది క్యూలైన్లలో వేచి చూడాల్సి వచ్చింది. వీళ్లలో చాలా మంది అడ్మిట్ అయ్యారు. జ్వర పీడితుల కోసం ఇప్పటికే రెండు వార్డులు ఉన్న ప్పటికీ పేషెంట్ల సంఖ్య పెరుగుతుండడంతో అదనపు వార్డును ఏర్పాటు చేసినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వీరారెడ్డి వెల్లడించారు.ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రులు డాక్టర్లు అందుబాటులో ఉన్నారని, మందుల కొరత లేదని స్పష్టం చేశారు. జ్వరం వస్తే వెంటనే డాక్టర్ ను సంప్రదించాలని కోరారు. ఉమ్మడి జిల్లాలోని సీహెచ్ సీలు, పీహెచ్ సీల లో జ్వరం పీడితులు, సీజనల్ వ్యాధిగ్రస్తులు రోజు రోజుకు పెరుగుతున్నారు.ఉమ్మడి జిల్లా పరిధిలో డెంగ్యూ కేసులు అధిక సంఖ్యలో నమోదవుతున్నాయి. గత నెలలో 135 డెంగ్యూ పాజిటివ్ కేసులు నమోదు కాగా ఈనెలలో ఇప్పటి వరకు కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో 18 కేసులు నమోదయ్యాయి. డెంగ్యూ లక్షణాలతో హాస్పిటల్ కు వస్తున్నవారి సంఖ్య పెరుగుతున్నట్లు డాక్టర్లు వెల్లడించారు.జ్వరం వచ్చినంత మాత్రాన భయపడాల్సిన అవసరం లేదని వైద్యులు అంటున్నారు. జ్వరాల బారిన పడకుండా ఉండేందుకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచిస్తున్నారు.

Edited, Printed, Published and Owned by B. Narsingh, Printed at Vijetha Graphics & Offset Printers, H.No. 19-6-109, Godavarkhani,Karimnagar, Telangana State.
Published at H.No. 15-4-76/4, Jawaharnagar, Godavarikhani, Karimnagar, Telangana State,. Editor B. Narsingh, Email : kranthi995@gmail.com, tnfocus5@gmail.com
Website : telangananundifocus.com Cell : 7995282199, 9959954795.